మంగళవారం
15•1•2019
హైదరాబాద్
• వెల. రూ.6.50
• సంపుటి 8 • సంచిక 221
• పేజీలు : 16+ 16

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

నేడు సంక్రాంతి



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ, నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

సెలవు

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం 15-1-2019న మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం (16-1-2019) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.
– ఎడిటర్



అలహాబాద్‌లో త్రివేణి సంగమానికి తరలివచ్చిన భక్తులు

నేటినుంచి కుంభమేళా

యూపీలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

అడుగడుగునా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు 5

మకరజ్యోతి దర్శనం

శరణుఘోషతో మార్మోగిన శబరిగిరులు

ఈ ఏడాది 40% తగ్గిన భక్తుల సంఖ్య 4



ఐనవోలులో కన్నుల పండువగా జాతర 3

సోమవారం వరంగల్ అర్బన్ జిల్లాలోని ఐనవోలు జాతరలో మల్లికార్జునస్వామి ఆలయంలో వరాలు పడుతున్న భక్తులు. సంక్రాంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఒగ్గుపూజారులతో బోనాలు, పట్నాలు వేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు మల్లన్న ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.

• టీవీ వీక్షకులకు బంపర్ ఆఫర్

నెలకు రూ.153 100 చానళ్లు

- ఒక చానల్ గరిష్ఠ ధర నెలకు రూ.19గా నిర్ణయం
- బొనాంజా ప్రకటించిన ట్రాయ్
- ఫిబ్రవరి 1 నుంచి కొత్తవిధానం అమల్లోకి

న్యూఢిల్లీ, జనవరి 14:

బుల్లితెర వీక్షకులకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) భారీ బొనాంజా ప్రకటించింది. ప్రేక్షకులు నెలకు రూ.153 చెల్లించి 100 పెయిడ్ లేదా ఫ్రీ చానల్స్‌ను పొందే అవకాశాన్ని కల్పించింది. నిర్ణీత ధర రూ.130 కాగా, జీఎస్టీతో కలిసి రూ.153.40 చెల్లించాలని సూచించింది. కేబుల్, డైరెక్ట్ టు హోమ్ (డీటీహెచ్)లలో 100 చానళ్లను



మిగతా 5వ పేజీలో

కేసీఆరే సీనియర్

ఏడు టర్మ్‌లు ఎమ్మెల్యేగా రికార్డు



- 23 మంది కొత్తవారు.. 76 మంది పాతవారు
- ఇతరసభల నుంచి వచ్చినవారు నలుగురు
- కొలువుదీరనున్న తెలంగాణ రెండో అసెంబ్లీ
- రేపు ప్రొటెం స్పీకర్ ప్రమాణం
- గురువారం ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం
- స్పీకర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ



హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ రాష్ట్ర రెండో శాసనసభ గురువారం కొలువుదీరనుంది. గత నెలలో జరిగిన ఎన్నికల్లో గెలిచిన 119 మంది శాసనసభ్యుల ప్రమాణ స్వీకారానికి అంతా సిద్ధమైంది. ప్రొటెంస్పీకర్‌గా ఎంఐఎం సభ్యుడు ముంతాజ్ అహ్మద్‌ఖాన్‌తో బుధవారం గవర్నర్ నరసింహన్ ప్రమాణం చేయిస్తారు. గురువారం ఎమ్మెల్యేలందరిచేత ప్రొటెంస్పీకర్ ప్రమాణం చేయిస్తారు. తాజా శాసనసభలో అనేక విశేషాలున్నాయి. తాజాగా ఎన్నికైన 119 మంది శాసనసభ్యుల్లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అందరికంటే సీనియర్ సభ్యుడిగా ఉన్నారు. అత్యధికసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అరుదైన రికార్డు సీఎం కేసీఆర్ సొంతమైంది. ఆయన తర్వాత ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్ ఖాన్, రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉన్నారు. వీరు ముగ్గురు ఆరుసార్లు (టర్మ్) ఎమ్మెల్యేలుగా ఎన్నికైన రికార్డు సొంతంచేసుకొన్నారు. ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల్లో 23 మంది శాసనసభావ్యవహారాలకు పూర్తిగా కొత్తవారే. మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో కాలుమోపుతున్నారు. వీరితోపాటు మరో ఐదుగురు కూడా అసెంబ్లీలో అడుగుపెడుతున్నప్పటికీ, చట్టసభలకు కొత్తవారు కాదు. వీరిలో బాల్క సుమన్, చామకూర మల్లారెడ్డి ఎంపీలుగా, పట్నం నరేందర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీలుగా

మిగతా 2వ పేజీలో



చిరుతల్ని చంపుతున్నారు

బైక్ క్లచ్‌వైర్లు, విద్యుత్ తీగలు అమర్చి హతమారుస్తున్న వేటగాళ్లు

తాజాగా మంచిర్యాల, మాక్లూర్‌లో చిరుతల కళేబరాలు లభ్యం 7


కర్ణాటకలో ఆపరేషన్ కమల్!

ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర!

జాడలేని ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. ముంబైలో బసచేసినట్లు వార్తలు

ఆపరేషన్ లోటస్ నిజమేనని ధ్రువీకరించిన మంత్రి శివకుమార్

ప్రభుత్వ మనుగడపై సీఎం కుమారస్వామి ధీమా 5



పల్లెల్లో కొత్త చరిత్ర

సర్కారు సంస్కరణలతో పంచాయతీల్లో ఏకగ్రీవాల జోరు

- గ్రామస్థులను ఏకంచేస్తున్న కొత్త చట్టం
- తొలి ఏడాది పంచాయతీలకు భారీగా నిధులు
- ఏకగ్రీవ గ్రామాలకు రెండింతలు

రెండో విడుతలో	మొదటి విడుతలో
1,16,877 నామినేషన్లు	769 ఏకగ్రీవం
9	నిర్మల్‌లో అత్యధికం: 57

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని పల్లెలు కొత్త చరిత్ర సృష్టిస్తున్నాయి. పంచాయతీ వ్యవస్థలో ఇప్పటివరకు లేనివిధంగా నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్నాయి. పల్లెవాసులు సర్కారు సంస్కరణలకు ఫిదా అవుతున్నారు. పంచాయతీలకు నేరుగా నిధులు వస్తుండటంతో పల్లె బాగుకు పాటుపడుతూ ఏకగ్రీవాల్లో రికార్డు సృష్టిస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత ఎన్నికల్లో ఏకగ్రీవాల జోరు సాగుతున్నది. టీఆర్‌ఎస్ మద్దతుదారులకు పల్లె జనం పట్టం కడుతుండటంతో ఏకగ్రీవాల్లో గులాబీ గుబాళిస్తున్నది.

గతంలో ఏకగ్రీవాలు చాలా తక్కువ

1994లో పంచాయతీరాజ్ చట్టాన్ని ప్రవేశపెట్టగా అప్పటినుంచి నాలుగుసార్లు పంచాయతీ ఎన్నికలు జరిగాయి. నాటి నుంచి ఏకగ్రీవాల లెక్కలు పరిశీలిస్తే చాలా తక్కువగా నమోదయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో 23,680 గ్రామ పంచాయతీలుండేవి. 1995లో ఏకగ్రీవమైన పంచాయతీలు కేవలం 128 మాత్రమే. వీటిలో ఏపీలోనే ఎక్కువ. 2001లో 202 పంచాయతీలు ఏకగ్రీవమవగా, 2006లో 379, 2013లో 541 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. అప్పుడు ఏకగ్రీవమైన పంచాయతీలన్నీ పార్టీలతో సంబంధం లేనివారు, సమాజసేవ, వ్యాపారాల్లో స్థిరపడినవారికి గ్రామ పెత్తనం కట్టబెట్టినవే. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో రాజకీయం

మిగతా 9వ పేజీలో

నారు లేని వరిసాగు!

- దుక్కి దున్నేదిలేదు.. నీళ్లు కట్టేది లేదు
- వడ్లే విత్తనాలు.. వర్షాధారంతో అధిక దిగుబడి
- పర్యావరణహితంగా.. 'సగుణ రైస్ టెక్నాలజీ'



విత్తనాలు చల్లేందుకు రంధ్రాలు చేస్తున్న రైతులు

నారుపోసిన వాడు నీరు పోయడా అన్నది ప్రసిద్ధమైన నానుడి. కానీ.. నారులేకుండా.. దుక్కి దున్నకుండా.. నిరంతరం నీళ్లు పెట్టకుండా అత్యధికంగా వరి దిగుబడి సాధించవచ్చని పుణెకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త నిరూపించారు. తాను ప్రారంభించిన 'సగుణ రైస్ టెక్నాలజీ' విధానంతో అతి తక్కువ నీటి వినియోగంతో.. మిగతా పంటల మాదిరిగా వడ్లను విత్తనాలుగా నాటి ఎకరానికి దాదాపు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించవచ్చని చెప్తున్నారు. బోరుబావుల మీద ఆధారపడి వ్యవసాయంచేసేవారికి, వర్షాభావ ప్రాంతాల రైతులకు ఈ ఎస్సార్టీ విధానం అత్యంత ఉపయుక్తంగా ఉంటుందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వివరాలు 4వ పేజీలో







సంస్కృతికి ప్రతీక సంక్రాంతి

- తెలంగాణ, ఏపీ ప్రజలకు గవర్నర్ నరసింహన్ శుభాకాంక్షలు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ, ఏపీ ప్రజలందరికీ గవర్నర్ నరసింహన్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని, పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి రైతుల పండుగ, రైతులందరూ ఆనందంగా దీనిని జరుపుకోవాలని సూచించారు. సంక్రాంతి సమాజంలోని అన్నివర్గాల ప్రజలను మిళితం చేస్తుందని అన్నారు.

హోంమంత్రి సంక్రాంతి శుభాకాంక్షలు

రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ తెలుగు ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పవిత్రమైన, సంతోషకరమైన సందర్భాలు తెలుగు ప్రజల మధ్య బంధాన్ని మరింత పెంచుతాయని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలు సుఖశాంతులు, భోగభాగ్యాలతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

'రైతుబంధు' రంగవల్లి

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలుచేస్తున్న రైతుబంధు పథకం ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన పబ్బతి నీతారెడ్డి సోమవారం తన ఇంటి ముందు వేసిన ముగ్గు స్థానికులను ఆకర్శిస్తున్నది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏటా సందేశాత్మకత చిత్రాలతో ముగ్గులు వేస్తున్నానని నీతారెడ్డి తెలిపారు. రైతు బంధు పథకంతో రైతులు సంతోషంగా ఉన్నారని, సీఎంగా కేసీఆర్‌కు మళ్లీ పట్టం కట్టిన రైతులకు ఈ ముగ్గు అంకితమని ఆమె పేర్కొన్నారు.

- సుల్తానాబాద్



నాటుకోళ్లకు డిమాండ్

- కోడిపుంజు ధర రూ.600, పెట్ట రూ.450
- పండుగపూట నాటుకోడి కూర తినేందుకు ప్రజల ఆసక్తి



షాబాద్, నమస్తే తెలంగాణ: సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో నాటుకోళ్లకు డిమాండ్ బాగా పెరిగింది. బ్రాయిలర్ చికెన్ తినీతిని విసుగు చెందిన ప్రజలు.. పండుగ పూట నాటుకోడి కూర తినేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో గ్రామాల్లో ఇంటికి చుట్టాలొస్తే మర్యాదకు సంకేతంగా నాటుకోడిని కోసేవారు. వండిన కూర వాసన బజారంతా వచ్చేది. కానీ, ఇప్పుడు గ్రామీణప్రాంతాల్లో కూడా బ్రాయిలర్ చికెన్ షాపులు పెరిగిపోయాయి. నాటుకోళ్లు సాకే వాళ్లు తగ్గిపోయారు. పండుగలు వచ్చినప్పుడు మాత్రం నాటుకోడి కూర తినేందుకు జిహ్వా చాపల్యం చూపిస్తున్నారు మాంసంప్రియులు. దీంతో నిన్నమొన్నటి వరకు నాటుకోడి కూర కిలో రూ.250 ఉండగా.. సంక్రాంతి పండుగ కారణంగా ప్రస్తుతం రూ.300 నుంచి 350కు చేరుకున్నది. గ్రామాల్లో కాస్తపెద్ద నాటుకోడి పుంజు రూ.600, పెట్ట రూ.450 వరకు రేటు పలుకుతున్నది. అయినా, నాటుకోడికే మొగ్గుచూపుతున్నారు.

కొనసాగుతున్న అటవీశాఖ స్మగ్లర్ల వేట

- పలు ప్రాంతాల్లో భారీ మొత్తంలో కలప స్వాధీనం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కలప స్మగ్లర్లను, వన్యప్రాణుల వేటగాళ్లను పట్టుకోవడానికి అటవీ, పోలీస్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. సోమవారం ఉత్తర తెలంగాణలోని పలుప్రాంతాల్లో సోదాలు నిర్వహించి భారీగా అక్రమంగా నిల్వ ఉంచిన కలపను స్వాధీనం చేసుకొన్నట్టు అటవీశాఖ విజిలెన్స్, ఐటీ పీసీసీఎఫ్ రఘువీర్ తెలిపారు. కలప స్మగ్లింగ్, వన్యప్రాణుల వేట, అడవిలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సిర్పూర్, కాగజ్‌నగర్, పెంచికల్‌పేట, కర్జెల్లీ, బెజ్జూర్ రేంజ్‌ల పరిధిలో కళాజాతలు నిర్వహిస్తున్నారు. ఫైర్‌ఫైటర్లుగా సేవలందించేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించి అగ్నిప్రమాదాల నివారణకు వారిని వినియోగించుకోవడానికి ప్రణాళికలు సిద్ధంచేశారు. అడవిని కాపాడుతామంటూ అటవీసమీప గ్రామాల ప్రజలతో ప్రమాణం చేయిస్తూ అటవీ అభివృద్ధికి అధికారులు కృషిచేస్తున్నారు.





సోమవారం స్పీకర్ చాంబర్‌లో అసెంబ్లీ సమావేశాల భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్. చిత్రంలో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు, డీజీపీ మహేందర్‌రెడ్డి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్‌త్రివేది, హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు అంజనీకుమార్, మహేశ్‌భగవత్, స్పెషల్ పోలీస్ డీజీ తేజ్‌దీప్‌కౌర్ తదితరులు కూడా ఉన్నారు.

అసెంబ్లీ సమావేశాల భద్రతపై సమీక్ష

మండలి చైర్మన్ స్వామిగౌడ్ అధ్యక్షతన సమావేశమైన పోలీస్ ఉన్నతాధికారులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శాసనసభ సమావేశాలు ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు భద్రతపై దృష్టిసారించారు. సోమవారం అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో మండలి చైర్మన్ స్వామి గౌడ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. దీనికి డీజీపీ మహేందర్‌రెడ్డి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్‌త్రివేది, హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు అంజనీకుమార్, మహేశ్‌భగవత్, స్పెషల్ పోలీస్ డీజీ తేజ్‌దీప్‌కౌర్, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ శాసనసభ, శాసనమండలి ఆవరణలో కలియదిరిగారు. పార్కింగ్, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడెక్కడ ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టాలో సిబ్బందికి సూచించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు మజ్లిస్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ ప్రొటెం స్పీకర్‌గా రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయనున్నారు. 17న ఉదయం 11.30గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్ ప్రమాణం చేయిస్తారు. 18న స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. 19న ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ ప్రసంగిస్తారు. 20న బీఏసీ సమావేశం నిర్వహించి, సభను ఎన్ని రోజులు కొనసాగించాలనే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

సమావేశాలకు ముస్తాబైన అసెంబ్లీ

ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలోకి అడుగుపెడుతున్న శాసన సభ్యులకు స్వాగతం పలికేందుకు అసెంబ్లీని సుందరంగా ముస్తాబుచేశారు. రంగులు వేయడంతోపాటు ఆవరణలో పూల మొక్కలను నాటారు. ఎలక్ట్రిక్, ఇతర మరమ్మతు పనులు పూర్తిచేశారు. సభ జరిగే హాల్‌లో కొత్త గ్రీన్ కార్పెట్ పరిచారు. కొత్త సభ్యుల ప్రమాణస్వీకారానికి కావాల్సిన అన్ని హంగులు సమకూర్చారు. ఏపీ కౌన్సిల్ నిర్వహించే హాల్‌ను, మంత్రుల చాంబర్లను తెలంగాణకు అప్పగించడంతో తెలంగాణ సీఎంకు కొత్త చాంబర్‌ను సిద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా ఏర్పాట్లుచేశారు. ఆయా పార్టీల కార్యాలయాలకు కొత్త బోర్డులను బిగించారు. మీడియా పాయింట్‌ను, క్యాంటీన్‌ను ఆధునీకరించారు. డిస్పెన్సరీ, లైబ్రరీ, ఫుట్‌పాత్ ఇలా అన్ని ముఖ్యమైన ప్రదేశాలను అందంగా తీర్చిదిద్దారు. అసెంబ్లీ వెబ్‌సైట్‌ను సైతం ఆధునీకరించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌కు సంబంధించిన సకల సమాచారం అందుబాటులో ఉండేలా రూపొందించారు. కొత్తగా ఎన్నికైన సభ్యుల సమాచారాన్ని ఇప్పటికే ఈ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. నియమ నిబంధనలు, కమిటీలు వంటి వివరాలను అప్‌డేట్ చేశారు. గతంలో సభలో జరిగిన చర్చలు, గవర్నర్ ప్రసంగాలు, తీర్మానాలను ఇందులో పొందుపర్చారు. అసెంబ్లీ సమావేశాలు జరిగిన రోజుల్లోని అజెండా వివరాలు, ప్రశ్నలు సైతం ఇందులో ఉన్నాయి. జీఐఎస్ మ్యాప్‌లను, కొత్త జిల్లాలవారీగా నియోజకవర్గ మ్యాప్‌లను అందుబాటులో ఉంచారు.

మీడియాపై ఆంక్షలు లేవు

అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మీడియాపై ఆంక్షలు విధించారన్న వార్తలను అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు తోసిపుచ్చారు. సమావేశాల సందర్భంగా రొటీన్‌గా విడుదలచేసే మార్గదర్శకాలను కొన్ని పత్రికలు వార్తగా ప్రచురించాయే తప్ప మీడియాపై ఆంక్షలు పెడుతున్నారన్నది వాస్తవం కాదన్నారు.

కేసీఆరే సీనియర్

మొదటిపేజీ తరువాయి...

పనిచేశారు. అసెంబ్లీకి మాత్రం ఈ నలుగురు కొత్తవారే. ఇక గడచిపోయిన శాసనసభలో (2014-18) ఎమ్మెల్యేలుగా ఉన్నవారిలో 76 మంది తిరిగి ఎన్నికయ్యారు. గత శాసనసభలో నామినేటెడ్‌గా ఉన్న స్టీఫెన్‌సన్ తాజా అసెంబ్లీలో కూడా నామినేటెడ్ సభ్యుడు కావడం విశేషం. ఆయనతో కలిపితే మొత్తం 77 మంది గత అసెంబ్లీలోని సభ్యులు ప్రస్తుత అసెంబ్లీలోనూ కనిపించనున్నారు. 2009-2014 మధ్య శాసనసభ్యులుగా గెలిచి.. 2014-2018 మధ్య సభ్యులుగా లేనివారిలో 16 మంది తిరిగి సభకు వస్తున్నారు.

వయోవృద్ధుడు వనమా.. యువ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

తాజా అసెంబ్లీలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వయసురీత్యా అత్యంత సీనియర్. ఆయన వయసు 73 సంవత్సరాలు. ఆయన తర్వాత అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం (72), ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (70) ఉన్నారు. పిన్నవయస్కురాలైన సభ్యురాలిగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ (29) గుర్తింపు పొందనున్నారు. ఆ తర్వాత తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి (34), చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ (35), తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ (37) ఉన్నారు. మొత్తం సభ్యుల్లో ముస్లిం మైనార్టీ సభ్యులు ఎనిమిది మంది ఉండగా వారిలో ఏడుగురు ఎంఐఎం పార్టీకి చెందిన వారే. తాజా అసెంబ్లీలో టీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల నుంచి ముగ్గురు చొప్పున మహిళా సభ్యులు ఉన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆరే సీనియర్..

ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ పార్లమెంటరీ చరిత్రలోనే అరుదైన రికార్డు సొంతంచేసుకొన్నారు. మొట్టమొదటి ఎన్నిక మినహాయిస్తే.. పోటీచేసిన అన్ని ఎన్నికల్లోనూ అప్రతిహతంగా గెలిచిన నాయకుడు కేసీఆర్. ఒక ఉపఎన్నికను తీసివేస్తే మొత్తం ఏడు టర్మ్‌లు ఆయన శాసనసభ్యుడిగా ఉన్నారు. మరోసారి ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీచేసి ఎంపీ పదవి ఉంచుకొని ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేశారు. ప్రస్తుత శాసనసభలో ఎనిమిదిసార్లు శాసనసభకు గెలిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆరే కావడం గమనార్హం. 1985 నుంచి ఇప్పటివరకు పోటీచేసిన అన్ని ఎన్నికల్లోనూ ఆయనను విజయం వరించింది. పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కంటే కేసీఆరే ఎక్కువసార్లు చట్టసభలకు ఎన్నికయ్యారు. శాసనసభావ్యవహారాలకు సంబంధించిన పీఏసీ సహా అనేక కమిటీల్లో చైర్మన్‌గా.. సభ్యుడిగా వ్యవహరించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఇంచార్జి మంత్రిగా, ఉపసభాపతిగా ఉన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా కూడా రికార్డు సృష్టించారు. వయసురీత్యా చాలామంది జాతీయ నేతలకంటే చిన్నవాడే అయినప్పటికీ, సమకాలీన దేశ రాజకీయాల్లో కేసీఆర్ వంటి నేత మరొకరు లేరు. సుదీర్ఘ పార్లమెంటరీ వ్యవస్థలో అన్ని స్థాయిల్లో ఇన్ని రికార్డులున్నవారు అరుదనే చెప్పాలి. జాతీయస్థాయి నాయకుల్లో ఎలాంటి నేరచరిత్ర, అవినీతి మరకలు లేకుండా ఉన్న నాయకుడు కేసీఆరే.

సభానాయకుడిగా తొలి ప్రమాణం చేయనున్న కేసీఆర్

శాసనసభలో ప్రమాణస్వీకారానికి కొన్ని నిబంధనలున్నాయి. సభలోని సీనియర్ సభ్యుల్లో ఒకరితో గవర్నర్ ప్రమాణం చేయిస్తారు. ఆ శాసనసభ్యుడే ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరిస్తారు. గవర్నర్ ప్రమాణం చేయించిన క్షణం నుంచి ఆయనకు శాసనసభాపతికి ఉండే అన్ని సౌకర్యాలు, హోదా వర్తిస్తాయి. ప్రస్తుత సభలో సీనియర్ నేత అయిన ముంతాజ్ అహ్మద్‌ఖాన్ ప్రొటెం స్పీకర్‌గా బుధవారం ప్రమాణం చేస్తారు. ఆ మరుసటి రోజు శాసన సభ్యులుగా మిగిలిన 119 మంది సభ్యులతో (నామినేటెడ్ సభ్యుడిని కలిపి) ప్రొటెంస్పీకర్ ప్రమాణం చేయిస్తారు. సభానాయకుడిగా సీఎం కేసీఆర్ మొదటగా ప్రమాణం చేస్తారు. ఆయన తర్వాత మహిళాసభ్యులతో ప్రమాణం చేయిస్తారు. వారి తర్వాత ఎన్నికల సంఘం ఇచ్చిన గెజిట్‌లో ఉన్న పేర్లలో అక్షరమాల ప్రకారం (ఆల్ఫాబెట్ ఆర్డర్‌లో) ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగుతుంది. శాసనసభ్యులు తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లిషుల్లో ఏ భాషలోనైనా ప్రమాణం చేయవచ్చు. సభ్యులందరూ విధిగా రెండు ప్రమాణాలు స్వీకరించాల్సి ఉంటుంది. దీంట్లో భారత రాజ్యాంగానికి బద్ధులై ఉంటానని ఒకటి, శాసనసభ నియమనిబంధనలకు బద్ధుడనై ఉంటానని మరొకటి ఉంటుంది. ఈ కార్యక్రమం తర్వాత స్పీకర్ ఎన్నిక ఉంటుంది. స్పీకర్ ఎన్నిక పూర్తయ్యేవరకు ప్రొటెంస్పీకర్ అన్ని వ్యవహారాలను పర్యవేక్షిస్తారు. స్పీకర్‌గా ఎన్నికైనవారిని ఆ స్థానంలో కూర్చోబెట్టిన తర్వాత ప్రొటెంస్పీకర్ బాధ్యత తీరిపోతుంది. తర్వాత ఎమ్మెల్యేగా తన స్థానానికి వెళ్తారు.

స్పీకర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

స్పీకర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీఅయ్యింది. సభ్యులుగా ఎన్నికైనవారు ఎవరైనా నిర్దేశించిన ఫార్మాట్‌లో నామినేషన్లను వేయవచ్చు. ఈనెల 17వ తేదీ గురువారం ఉదయం పదిన్నర నుంచి ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. సాధారణంగా స్పీకర్ ఎన్నిక లాంఛనంగానే ఉంటుంది. అధికార పక్షానికి మెజార్టీ ఉన్నందున ఆ పార్టీ నిర్ణయించిన వ్యక్తులే శాసనసభాపతిగా ఎన్నికవుతారు.

తెలంగాణ రెండో శాసనసభ స్వరూపం

పూర్తిగా కొత్తవారు	23
ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎంపీలు	02
ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎమ్మెల్సీలు	03
గత అసెంబ్లీలో పనిచేసి మళ్లీ గెలిచినవాళ్లు	76
ఉమ్మడి అసెంబ్లీలో సభ్యులై ప్రస్తుత అసెంబ్లీకి ఎన్నికైనవారు	16
మహిళా సభ్యులు	06
ముస్లిం మైనార్టీ సభ్యులు	08
ఆంగ్లో ఇండియన్	01
శాసనసభలో సీనియర్ ఎమ్మెల్యే	కే చంద్రశేఖర్‌రావు (ఎనిమిదిసార్లు గెలిచారు)
పెద్ద వయసు ఎమ్మెల్యే	వనమా వెంకటేశ్వరరావు (73)
చిన్న వయసు ఎమ్మెల్యే	హరిప్రియనాయక్ (29)

కల్యాణ్ అభియాన్‌లో మనదే పైచేయి

- 72.40 శాతం వృద్ధితో ముందు వరుసలో తెలంగాణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కృత్రిమ గర్భధారణతో మేలుజాతి పశుసంపదను వృద్ధిచేసే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన కల్యాణ్ అభియాన్ పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం పైచేయి సాధించింది. దేశవ్యాప్తంగా 111 జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభించగా.. జాతీయస్థాయిలో 72.40 శాతం వృద్ధిసాధించి ముందు వరుసలో నిలిచినట్టు రాష్ట్ర పశువుల అభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎల్‌డీఏ) వెల్లడించింది. తొలి విడుతలో ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలు ఈ పథకం కింద ఎంపికయ్యాయి. ఇలాఉండగా, రాష్ట్రంలోని పశువుల సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇనాఫ్ కార్యక్రమం కింద త్వరలో పశువులకు ఆరోగ్యకార్డులు అందించేలా చర్యలు తీసుకొంటున్నారు. పశువుల చెవులకు 12 అంకెల ట్యాగ్ వేసి దాని యజమాని నుంచి సమాచారం సేకరించి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయనున్నారు. కార్యక్రమం ప్రారంభించిన నాటినుంచి ఆరునెలల్లో ఇప్పటివరకు 11 లక్షలకుపైగా పశువులకు ట్యాగ్ వేశారు. మరో మూడునెలల్లో ట్యాగ్ వేసే పనుల పూర్తికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

సంక్రాంతికి 203 ప్రత్యేక రైళ్లు

- అదనంగా 54 జనసదరన్ రైళ్లు నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సంక్రాంతి సందర్భంగా 203 ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు చెప్పారు. రద్దీకి అనుగుణంగా అదనంగా మరో 54 జనసదరన్ రైళ్లను నడిపిస్తున్నట్టు పేర్కొన్నారు. రెగ్యులర్, ప్రత్యేక రైళ్లను సమన్వయం చేసుకుంటూ రద్దీని నియంత్రిస్తున్నారు. సమయపాలన, రైళ్లలో తాగునీరు, క్యాటరింగ్ సౌకర్యంపై దృష్టిపెట్టారు. రైల్వేస్టేషన్లతోపాటు రైళ్లలోనూ జననీ పేరుతో పసిపిల్లలకు వేడిపాలు అందించే ఏర్పాట్లు చేశారు.

జనసదరన్ రైళ్ల వివరాలు..

జనసదరన్ రైళ్ల రాకపోకల వివరాలను దక్షిణ మధ్య రైల్వే అధికారులు విడుదల చేశారు. ఈ ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్- తిరుపతి, తిరుపతి- కాకినాడ, విజయవాడ, విజయనగరం వరకు నడుస్తాయి. సికింద్రాబాద్- విజయవాడ, హైదరాబాద్- సికింద్రాబాద్, విజయవాడల మీదుగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతాయి. అన్‌రిజర్వుడ్ కోచ్‌లుంటాయని, అదనపు రుసుములు లేకుండాసాధారణ టికెట్ల రేట్లతోనే ప్రయాణం చేయొచ్చని తెలిపింది. ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి ప్రతిరోజు రాత్రి 11.30 గంటలకు ఈ నెల19 వరకు బయలుదేరి ఉదయం 3 గంటలకు విజయవాడకు చేరుకుంటాయి. ఈ రూట్లలో నల్లగొండ, మిర్యాలగూడ స్టేషన్లలోనూ ఆగుతాయి. విజయవాడ నుంచి తిరిగి సికింద్రాబాద్‌కు ఈ నెల 20 వరకు నడుస్తాయి.

ఫిబ్రవరికల్లా హైవేల భూసేకరణ పూర్తి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జాతీయ రహదారుల విస్తరణకు కావాల్సిన భూసేకరణను రాష్ట్రప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే 70 శాతానికిపైగా పూర్తయిందని, ఫిబ్రవరి చివరి నాటికి మొత్తం పూర్తిచేస్తామని అధికారులు పేర్కొన్నారు. జాతీయ రహదారుల విస్తరణకు కావాల్సిన భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశాలు జారీచేశారు. ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్కే జోషి, రోడ్లు భవనాలశాఖ ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ.. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఫిబ్రవరి నెలాఖరు వరకు భూసేకరణ పూర్తిచేయాలని ఆదేశించారు. 19 జిల్లాల్లో జాతీయ రహదారుల విస్తరణ కోసం భూసేకరణ జరుగుతున్నది. ఇప్పటికే 866 కిలోమీటర్లకు చెందిన 20 ప్రాజెక్టులకు గతంలోనే కేంద్రం రూ.5,972 కోట్లు విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 392 కిలోమీటర్లకు చెందిన 12 ప్రాజెక్టులకు రూ.4,675 కోట్లు మంజూరుచేసింది. భూసేకరణ పనులు పూర్తయిన వెంటనే కేంద్రం నుంచి గ్రాంట్స్ విడుదల అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

ముహూర్తం



సూర్యోదయం: 6.53 గంటలకు



సూర్యాస్తమయం: 5.58 గంటలకు

విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం అష్టమి రాత్రి 12.39 వరకు, తదుపరి నవమి, నక్షత్రం: అశ్విని మధ్యాహ్నం 1.56 వరకు, తదుపరి భరణి, అమృతఘడియలు: లేవు, రాహుకాలం మధ్యాహ్నం 3.12 నుంచి సాయంత్రం 4.35 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 9.06 నుంచి 9.50 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.16 నుంచి 3.01 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం 3.34 నుంచి సాయంత్రం 5.10 వరకు.

లోకం పోకడ



సర్పంచ్ పదవికి పోటీచేసే ఎన్నికల హరిదాసు.. ఆయనకు బియ్యం వద్దట, ఓట్లు కావాలట!

ఆన్‌లైన్‌లోనే ఇండ్ల అనుమతులు

- 62 కొత్త మున్సిపాలిటీల్లో ప్రారంభం
- ఇదివరకే 72 బల్దియాల్లో విజయవంతం
- డీపీఎంఎస్‌తో సత్ఫలితాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కొత్తగా ఏర్పాటైన 62 మున్సిపాలిటీల్లో ఇండ్ల అనుమతుల్ని ఆన్‌లైన్‌లోనే మంజూరు చేయాలని పురపాలకశాఖ నిర్ణయించింది. సులభతర వాణిజ్య విధానంలో భాగంగా డీపీఎంఎస్ (డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) పద్ధతిని అమల్లోకి తేవాలని సూచించింది. దీంతో, కొత్తగా లేఅవుట్లు వేసేవారు, ఇండ్లు కట్టుకునేవారు అనుమతి కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరుగక్కర్లేదు. పురపాలక సిబ్బందికి చేతులు తడుపాల్సిన అవసరం లేదు. అపార్టుమెంట్లను నిర్మించేవారైనా ఆన్‌లైన్‌లోనే అనుమతి తీసుకోవాలి. పురపాలకశాఖ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల.. కొత్త మున్సిపల్ కమిషనర్లు ఇక నుంచి పాత పద్ధతిలో ఇండ్ల అనుమతుల దరఖాస్తుల్ని స్వీకరించకూడదు. డీపీఎంఎస్‌లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించాలి. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో డీపీఎంఎస్ విధానాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సాఫ్ట్‌టెక్ ఇంజినీర్స్‌కు అనుమతి ఇచ్చింది. 2016 జూన్‌లోనే 72 మున్సిపాలిటీల్లో ఆన్‌లైన్ అనుమతుల విధానం ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి విజయవంతంగా అమలవుతున్నది. తాజాగా 62 మున్సిపాలిటీల్లో ప్రవేశపెట్టడంతో 134 మున్సిపాలిటీల్లో ఆన్‌లైన్ అనుమతుల విధానం అమల్లోకి వచ్చింది.



సంక్రాంతి పండుగకు పట్నం ప్రజలు సొంతూళ్లకు వెళ్లడంతో హైదరాబాద్ రోడ్లు సోమవారం ఖాళీగా కనిపించాయి. నిత్యం లక్షల వాహనాలతో రద్దీగా కనిపించే రోడ్లు బోసిపోయాయి. ముఖ్యంగా కూకట్‌పల్లిలో రహదారులన్నీ ఖాళీగా ఉండటం స్పష్టంగా కనిపించింది. రోజంతా బిజీగా ఉండే ఖైరతాబాద్ చౌరస్తా వాహనాల రద్దీ లేక నిర్మానుష్యంగా మారింది.



సోమవారం కూడా సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్ నగరంలోని బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడాయి. కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లతోపాటు జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్ చౌరస్తా, ఎల్బీనగర్‌లో జనం రద్దీ కనిపించింది. సంక్రాంతికి ఊరికి వెళ్లేందుకు వచ్చినవారితో కిక్కిరిసిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్.







సోమవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌లో విభిన్న రకాల పతంగులను ఎగురవేస్తున్న స్వదేశీ, విదేశీ కైట్ ఫ్లయర్స్

పతంగుల జాతర!

- పండుగలా కొనసాగుతున్న అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్
- రెండురోజుల్లోనే 7.5 లక్షలు దాటిన సందర్శకులు
- కిటకిటలాడుతున్న తెలంగాణ ఫుడ్స్, స్వీట్స్ స్టాళ్లు
- అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. నేటితో ముగియనున్న ఉత్సవం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ కన్నులపండువగా కొనసాగుతున్నది. నోరూరించే స్వీట్లను తింటూ, ఆకాశంలో హరివిల్లులను తలపించే పతంగులను చూసేందుకు లక్షల సంఖ్యలో సందర్శకులు తరలివస్తున్నారు. సోమవారం పార్కింగ్‌కు స్థలం దొరుకక వందల మంది గంటలపాటు రోడ్లపైనే ఉండిపోయారు. రెండోరోజైన సోమవారం దాదాపు నాలుగు లక్షల మంది వీక్షకులు తరలివచ్చినట్టు పర్యాటకశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. తొలిరోజైన ఆదివారం దాదాపు 3.5 లక్షల మంది ఈ ఫెస్టివల్‌లో భాగస్వాములైనట్టు సమాచారం. మొత్తంగా రెండురోజుల్లోనే 7.5 లక్షల మంది ఈ ఫెస్టివల్‌ను సందర్శించారు. దాదాపు 75 మంది విదేశీ కైట్ ఫ్లయర్స్ ఆదివారం నుంచి ఈ వేడుకలో పాల్గొంటుండగా.. సోమవారం మరో 20 మంది అదనంగా వచ్చారు. పండుగకు మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. దేశ, విదేశీ కైట్ ఫ్లయర్స్ వివిధ ఆకారాల్లో, వివిధ పరిమాణాల్లో ఉన్న పతంగులను ఎగురవేస్తుండగా.. వీక్షకులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. చప్పట్లు, అరుపులు, ఈలలతో వారిని ఉత్సాహపరిచారు. పర్యావరణహిత పతంగులు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోమవారం సాయంత్రం రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్‌భగవత్ దంపతులు ఉత్సవాన్ని సందర్శించారు. గాలిపటాలను ఎగురవేస్తూ కొద్దిసేపు మైదానంలో సందడి చేశారు.

ఆశ్చర్యపరిచిన లేజర్ షో

కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా పలువురు సంగీత కళాకారులతో నిర్వహిస్తున్న సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు విభావరి కొనసాగింది. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు వివిధ రాష్ర్టాల కళాకారులు తమ సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగిన లేజర్ కైట్ షో వీక్షకులను ఆశ్చర్యానికి గురిచేసింది. దేశ, విదేశీ నిపుణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం.. వీక్షకులకు ఆకాశంలోంచి నక్షత్రాలు దిగివచ్చిన అనుభూతిని కలిగించింది. నాలుగో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ మంగళవారంతో ముగియనుంది.





సోమవారం పరేడ్‌గ్రౌండ్‌లో పతంగి ఎగురవేస్తున్న పర్యాటకశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, స్వీట్స్ స్టాళ్లలో సందర్శకుల సందడి.(ఇన్‌సెట్) స్వీట్స్ తింటున్న మహిళ

అహ్మదాబాద్‌ను మించిన షో

హైదరాబాద్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ 30 ఏండ్లుగా కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్న అహ్మదాబాద్‌ను మించిపోయింది. కేవలం నాలుగేండ్లలోనే మనమెంతో సాధించాం. ప్రస్తుతం రెండు రోజుల్లోనే 7.5 లక్షలకుపైగా సందర్శకులు తరలివచ్చారు. సోమవారం ఒక్కరోజే నాలుగు లక్షల మంది వచ్చినట్టు అంచనా వేస్తున్నాం.

– బుర్రా వెంకటేశం, పర్యాటకశాఖ కార్యదర్శి

నిర్వహణ చాలా బాగుంది



నేను హైదరాబాద్‌తోపాటు బెల్గాం, గుజరాత్, మైసూర్, మంగుళూరు, గోవాల్లో జరిగిన కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్నాను. హైదరాబాద్‌కు రావడం ఇది మూడో సారి. ఇక్కడి వాతావరణం, నిర్వహణ చాలా బాగుంది. ఆదివారం ఒకే దారానికి కట్టిఉన్న 250 పతంగులు ఎగురవేశాం. సోమవారం 50 పతంగులు ఎగురవేశాం.

– మునిరాజు, దొడ్డ బల్లాపూర్, కర్ణాటక

పక్షి పతంగులు మా ప్రత్యేకత



వివిధ పక్షుల ఆకారంలో ఉండే పతంగులను తయారుచేయడం, ఎగురవేయడం మా ప్రత్యేకత. వాడే దారం సైతం వెంట్రుకల మాదిరిగా ఉంటాయి. మే ము వివిధ దేశాల్లో పర్యటించి, పలు కైట్ ఫెస్టివల్స్‌లో పాల్గొన్నాం. హైదరాబాద్ చాలా ఆసక్తికరంగా ఉంది. మాకు ఎంతో నచ్చింది.

– లీవెన్ క్వెయ్, వాంగ్ చెన్ ఫా, తైవాన్

దమ్ బిర్యానీ.. ఐ లైక్ ఇట్



గుజరాత్, కొచ్చి, గోవా, ఢిల్లీ, చెన్నైల్లో నిర్వహించిన కైట్ ఫెస్టివల్స్‌లో పాల్గొన్నా. హైదరాబాద్‌కు రావడం ఇదే మొదటి సారి. దమ్ బిర్యానీ బాగుంది. అమెరికా, చైనా, సింగపూర్ వంటి అనేక దేశాల్లో పర్యటించా. హైదరాబాద్ గొప్ప ప్రదేశం. ఎంతో దూరం నుంచి వచ్చిన మాకు తెలంగాణ పర్యాటక శాఖ మంచి వసతులు కల్పించింది.

– జేమ్స్, మనీలా, ఫిలిప్పైన్స్

ఆహారం స్పైసీగా ఉంది:



నేను హైదరాబాద్‌కు రావడం ఇదే మొదటిసారి. ఇక్కడి వాతావరణం చాలా బాగుంది. ఆహారం చాలా స్పైసీగా ఉంది. కబాబ్స్, రోటీ బాగా నచ్చాయి. బిర్యాని, చాయ్‌ని ఇంకా టచ్ చేయలేదు. నా చిన్నప్పటి నుంచే పతంగులు తయారుచేసి, ఎగురవేస్తున్నా. పెయింటింగ్స్, చిత్రలేఖనం కూడా చేస్తా. ఇక్కడ ఏర్పాట్లు బాగున్నాయి.

– దారోరోయిన్స్, కాంబోడియా

కొత్తకొండకు పోటెత్తిన భక్తులు

కుమ్మరిబోనంతో ప్రధానఘట్టం ప్రారంభం



వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో ఎడ్లబండ్ల రథాల ముందు భక్తజనం

భీమదేవరపల్లి: వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం భక్తులు భారీసంఖ్యలో స్వామివారిని దర్శించుకొని గండాలు తొలగిపోవాలని మొక్కుతూ గండదీపం జ్యోతులు వెలిగించారు. కొందరు స్వామివారికి కోరమీసాలు సమర్పించి.. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కడిపికొండకు చెందిన కుమ్మరి కులస్థులు డప్పుచప్పులు, శివసత్తుల నృత్యాలు, వీరశైవులు ఖడ్గాల ప్రదర్శన ఇస్తుండగా కుమ్మరి బోనం నెత్తిన పెట్టుకొని ఆలయానికి వచ్చారు. బోనంతో ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. కాజీపేట ఏసీపీ నర్సింగరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.



వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ దేవాలయం ఏరియల్ వ్యూ

ఐనవోలు జనసంద్రం



బోనంతో ఉన్న చిన్నారికి కొబ్బరికాయ కొట్టి నీళ్లారబోస్తున్న దృశ్యం. (ఇన్‌సెట్) ఐనవోలు మల్లికార్జునస్వామివారు





వరంగల్ అర్బన్ జిల్లాలోని ఐనవోలు మల్లికార్జునస్వామివారికి సోమవారం బోనాలు సమర్పిస్తున్న భక్తులు, స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.

- స్వామివారిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం కడియం, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు
- పటిష్ఠభద్రత ఏర్పాటుచేసిన పోలీసులు

ఐనవోలు : వరంగల్ అర్బన్ జిల్లాలోని ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం జనసంద్రంగా మారింది. ఆదివారం సాయంత్రం నుంచే జిల్లా నలుమూలల నుంచేగాక పొరుగు జిల్లాలు, రాష్ర్టాల నుంచి బస్సుల్లో, ప్రత్యేక వాహనాల్లో భక్తులు తరలివచ్చారు. భక్తులు ఒగ్గుపూజారులతో బోనాలు, పట్నాలు వేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు సమర్పించారు. కొందరు భక్తులు ఎల్లమ్మ దేవాలయం వద్ద నివేదన చేశారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు, అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మాజీ డిప్యూటీ సీఎం కడియం, మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.



ఐనవోలు మల్లికార్జునస్వామివారికి సమర్పించేందుకు సిద్ధం చేసిన బోనాలు


ఉమామహేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు నేటినుంచి

అచ్చంపేట రూరల్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీశైల క్షేత్రమునకు ఉత్తర ద్వారముగా ఉమాశక్తి పీఠంగా ఉమామహేశ్వర క్షేత్రం ప్రసిద్ధి గాంచినది. ప్రతిఏడాది జనవరి 15 నుంచి 22 వరకు ఈ ఇక్కడ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. 15న రాత్రికి ప్రభోత్సవము, పల్లకీసేవ 16 తెల్లవారుజామున పార్వతీ పరమేశ్వరుల కల్యాణం17న ప్రాతరౌపాసన, బలిహరణము 18న కుంకుమార్చన, రుద్రాభిషేకము, హోమము 19న ధ్వజారోహణము, త్రిశూల స్నానం నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.



గర్భధారణ సమస్యలకు పురుషులే సగం కారణం

- భారతీయుల్లో గణనీయంగా తగ్గిన స్పెర్మ్ కౌంట్
- మూడు దశాబ్దాల్లో 6 కోట్ల నుంచి 2 కోట్లకు పతనం
- నివేదికలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి



న్యూఢిల్లీ: గర్భం దాల్చలేకపోయిన మహిళలకు సమాజంలో అడుగడుగునా ఎన్నో అవమానాలు ఎదురవుతుంటాయి. ఇటువంటి ఘటనలు మన దేశంలో, ప్రత్యేకించి పల్లెటూళ్లలో చాలా ఎక్కువ. అయితే ఈ సమస్యకు దాదాపు 50 శాతం పురుషులే కారణమని, వారిలో పునరుత్పాదక శక్తి లోపించడం వల్లనే ఇలా జరుగుతున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) తన నివేదికలో స్పష్టం చేసింది. మన దేశంలో ఏటా 1.2 కోట్ల నుంచి 1.8 కోట్ల మంది దంపతుల్లో సంతానలేమి సమస్యలు నిర్ధారణ అవుతున్నట్టు ఎయిమ్స్ (ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) వైద్యులు వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం మన దేశంలోని వయోజనులైన పురుషుల్లో మిల్లీలీటర్‌కు 6 కోట్లుగా ఉన్న స్పెర్మ్ కౌంట్ (వీర్య కణాల సంఖ్య) ప్రస్తుతం 2 కోట్లకు క్షీణించిందని, అనారోగ్యకరమైన జీవన విధానం, మానసిక వత్తిడితో కూడిన ఉద్యోగాలు, కాలుష్యం, పౌష్టికాహార లోపం, మద్యపానం, ధూమపానం లాంటి దురలవాట్లు ఇందుకు కారణమని వివరించారు. పొగాకు వినియోగం వల్ల వీర్య ఉత్పత్తి క్షీణిస్తుందని వారు తెలిపారు. భారత మహిళలు, ప్రత్యేకించి 29 నుంచి 35 ఏండ్లలోపు మహిళలు గర్భం దాల్చలేకపోవడానికి పురుషుల్లో సంతానోత్పత్తి లోపమే ప్రధాన కారణమని, వారిలో వీర్య కణాల సంఖ్య చాలా తక్కువగా ఉండటం, వీర్య కణాల చలనశీలత పేలవంగా లేదా వాటి నిర్మాణం సరిగా లేకపోడం వల్లనే ఇలా జరుగుతున్నదని సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ జ్యోతి బాలీ వివరించారు.

ఆఫ్ఘన్‌లో కారుబాంబు పేలుడు

నలుగురు దుర్మరణం... 90 మందికి గాయాలు



కాబూల్, జనవరి 14: ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో సోమవారం కారు బాంబు పేలుడులో నలుగురు దుర్మరణం చెందారు. మరో 90 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నగరానికి ఉత్తరం వైపున అత్యంత రద్దీగా ఉండే రహదారికి సమీపంలో ఉన్న 'గ్రీన్ విలేజ్'ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రభుత్వ అధికార ప్రతినిధి నజీబ్ డానిష్ తెలిపారు. అత్యంత భద్రతతో కూడిన అక్కడి నివాస సముదాయంలో ఇదివరకు ఐక్యరాజ్యసమితికి చెందిన ఉద్యోగులు నివసించేవారని, ఇప్పుడు కొంత మంది భద్రతా సిబ్బంది మాత్రమే ఉంటున్నారని తెలిపారు. మృతుల్లో ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది, ఓ పౌరుడు ఉన్నట్లు వెల్లడించారు. గాయపడిన వారిలో 23 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. ఈ ఘటనకు ఇప్పటివరకు ఏ సంస్థా బాధ్యత వహించలేదు.

గాడిద పాల సబ్బు రూ.500



చండీగఢ్, జనవరి 14: చండీగఢ్‌లో జరుగుతున్న 'భారతీయ మహిళల సేంద్రీయ ఉత్సవం'లో గాడిద పాలతో తయారు చేసిన సబ్బు ప్రధాన ఆకర్షణంగా మారింది. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో ఢిల్లీకి చెందిన స్టార్టప్ సంస్థ 'ఆర్గానికో' ఏర్పాటు చేసిన స్టాల్‌కు జనం పోటెత్తుతున్నారు. గాడిద పాలతో తయారు చేసిన సబ్బు ఎలా ఉంటుందో చూసేందుకు జనం బారులుదీరుతున్నారు. ఈ స్టాల్‌లో 100 గ్రాముల సబ్బును రూ.499కు అమ్ముతుండగా, అవి హాట్‌కేకుల్లా ఎగిరిపోతున్నాయి. ఈ సబ్బులో అనేక ఔషధ గుణాలున్నాయని ఆర్గానికో వ్యవస్థాపకుడు రిషబ్ తెలిపారు. ముఖంపై ముడతలను, వయో భారాన్ని కనిపించనీయని లక్షణాలు ఈ సబ్బులో ఉన్నాయని, అనేక ఇన్‌ఫెక్షన్ల నుంచి ఇది రక్షిస్తుందని ఆయన చెప్పారు. గాడిద పాలు అత్యంత ఖరీదైనవని, రూ.2000కు లీటరు చొప్పున తాము కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గాడిద పాలతో తయారైన సబ్బులకు తమిళనాడు, కర్ణాటకలో భారీ గిరాకీ ఉందని చెప్పారు. త్వరలోనే గాడిద పాలతో తయారుచేసిన ఫేస్‌వాష్, మాయిశ్చరైజర్‌ను ప్రవేశపెట్టనున్నామని తెలిపారు.

శబరిమలలో 'జ్యోతి' దర్శనం



- శరణుఘోషతో మార్మోగిన శబరిగిరులు
- అయ్యప్పను దర్శించుకున్న 2.5 లక్షల మంది భక్తులు
- మహిళల ప్రవేశ వివాదంతో 40 శాతం తగ్గిన భక్తుల సంఖ్య

శబరిమల, జనవరి 14: కేరళలోని ప్రసిద్ధ శబరిమల ఆలయానికి సోమవారం అయ్యప్ప భక్తులు పోటెత్తారు. మకరజ్యోతిని దర్శించుకుని తన్మయం చెందారు. కేరళతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ర్టాల నుంచి వేలాది మంది భక్తులు శబరిమలకు తరలివచ్చారు. అయ్యప్ప స్వామి దర్శనం కోసం ఇరుముడులను తలపై పెట్టుకొని గంటల కొద్దీ క్యూలో నిలుచున్నారు. సాయంత్రం 6.30 గంటలకు దీపారాధన అనంతరం ఆలయ తలుపులు తెరుచుకోగానే తిరువాభరణాలు ధరించిన స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ తిరువాభరణాలను పండళం ప్యాలెస్ నుంచి తీసుకొస్తారు. అయ్యప్ప స్వామి తన బాల్యాన్ని అక్కడే గడిపారని భక్తుల విశ్వాసం. అనంతరం పొన్నంబలమేడు నుంచి మకరజ్యోతి దర్శనమిచ్చింది. జ్యోతి రూపంలో కనిపించిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో శబరిగిరులు మార్మోగాయి. అయ్యప్పస్వామి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో కేరళ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు వివరాల ప్రకారం సోమవారం సుమారు 2.5 లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తుల దర్శనం కోసం ఈనెల 19 వరకు శబరిమల ఆలయాన్ని తెరిచి ఉంచనున్నారు. పండళం రాజ కుటుంబీకుల దర్శనం అనంతరం ఈ నెల 20న ఆలయాన్ని మూసివేస్తారు. కాగా, శబరిమల వివాదం నేపథ్యంలో ఈసారి అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య 40 శాతం తగ్గినట్లు సమాచారం.

ఇరాన్‌లో కూలిన సైనిక విమానం

- 15 మంది దుర్మరణం
- ప్రాణాలతో బయటపడ్డ ఫ్లైట్ ఇంజినీర్
- ప్రతికూల వాతావరణంలో రన్‌వే పై దిగుతుండగా ప్రమాదం



నివాస సముదాయాల్లోకి దూసుకెళ్లిన విమానం

టెహ్రాన్, జనవరి 14: ఇరాన్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ప్రతికూల వాతావరణంలో రన్‌వే పై దిగిన మిలిటరీ కార్గో విమానం అదుపుతప్పి సమీపంలోని భవన సముదాయంలోకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో 15 మంది అశువులు బాశారు. ఫ్లైట్ ఇంజినీర్ ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు సమీపంలోని ఫత్ విమానాశ్రయంలో సోమవారం ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. ప్రమాద సమయంలో విమానంలో 16 మంది ఉన్నట్లు ఆర్మీ అధికారులు చెప్పారు. సాహా ఎయిర్‌లైన్స్‌కు చెందిన మిలిటరీ కార్గో విమానం బోయింగ్ 707 కిర్గిస్థాన్‌లోని బిష్కెక్ పట్టణం నుంచి మాంసాన్ని తీసుకుని సోమవారం ఉదయం బయలుదేరింది. టెహ్రాన్‌కు పశ్చిమాన 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాయమ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్గో విమానం దిగాల్సి ఉంది. అయితే, ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పైలట్ అత్యవసరంగా అల్‌బోర్జ్ ప్రావిన్సులోని ఫత్ విమానాశ్రయంలో దించాడు. రన్‌వే పై దిగుతున్న క్రమంలో విమానం అదుపుతప్పి పూర్తిగా ఓ పక్కకు ఒరిగిపోయింది. అలాగే వేగంగా దూసుకెళుతూ విమానాశ్రయం ప్రహరీగోడను ఢీకొట్టి సమీపంలోని నివాస సముదాయాల్లోకి చొచ్చుకెళ్లింది. అందులోని ఓ భవనాన్ని ఢీకొట్టి పెద్ద శబ్దంతో ఆగిపోయింది. అప్పటికే మంటలు వ్యాపించడంతో విమానం అగ్నికి ఆహుతైంది. ఈ సందర్భంగా విమానం కూలిన ప్రదేశంలో భారీ ఎత్తున పొగ వ్యాపించింది. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. భవనాల పరిసరాల్లో జంతువుల మృతదేహాలు సైతం విమానం రెక్కలపై పడి ఉన్న భీతావాహ దృశ్యాల్ని స్థానిక మీడియా ప్రసారం చేసింది. అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. విమానం బ్లాక్ బాక్స్‌ను స్వాధీనం చేసుకుని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

కాలం చెల్లిన విమానాలతో కష్టాలు

ఇరాన్‌కు చెందిన సాహా ఎయిర్‌లైన్స్ కాలం చెల్లిన విమానాలతో ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నది. ఇరాన్‌లో 1979లో ఇస్లామిక్ విప్లవానికి ముందు, షా మహమ్మద్ రెజా పహ్లవి కాలంలోనే అత్యధిక విమానాల్ని కొనుగోలు చేశారు. అప్పట్నుంచి ఈ పాత విమానాలనే వినియోగిస్తున్నారు. అమెరికా ఆంక్షలతో కొత్త విమానాలు, వాటి విడి భాగాలను సమకూర్చుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత ఏడాది ఫిబ్రవరిలో జగ్రోస్ పర్వతాల్లో ఇరాన్ విమానం కూలిపోయిన దుర్ఘటనలో 66 మంది ప్రాణాలు కోల్పోయారు.

మన్నెం నాగేశ్వరరావు నియామకం చట్టవిరుద్ధం!

- సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా నియామకంపై సుప్రీంకోర్టులో పిటిషన్



న్యూఢిల్లీ, జనవరి 14: కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) తాత్కాలిక డైరెక్టర్‌గా మన్నెం నాగేశ్వరరావును నియమిస్తూ ఈ నెల 10న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో సోమవారం పిటిషన్ దాఖలైంది. కామన్ కాజ్ అనే స్వచ్ఛంద సంస్థ ఈ పిటిషన్ దాఖలు చేసింది. సీబీఐ డైరెక్టర్ నియామక ప్రక్రియలో పారదర్శకత నెలకొల్పేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిటిషన్‌లో కోరింది. అవినీతి, విధుల్లో అలక్ష్యం వహించారనే ఆరోపణలతో అలోక్ వర్మను సీబీఐ డైరెక్టర్ పదవి నుంచి తొలిగిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని అత్యున్నత కమిటీ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం తాత్కాలిక డైరెక్టర్‌గా అడిషనల్ డైరెక్టర్ నాగేశ్వరరావును కేంద్రం నియమించింది. అయితే ప్రధాని నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ సిఫార్సుల ప్రకారంగా నాగేశ్వరరావు నియామకం జరుగలేదని, ఇది చట్ట విరుద్ధమని కామన్ కాజ్ సంస్థ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డీఎస్‌పీఈ) యాక్ట్‌లో పొందుపరిచిన నియామక ప్రక్రియ ఆధారంగా సీబీఐకి రెగ్యులర్ డైరెక్టర్‌ను నియమించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. అలాగే డైరెక్టర్ ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, సెర్చ్ కమిటీ సమావేశ వివరాలు, అభ్యర్థుల జాబితా తదితర వివరాలన్నింటినీ ప్రజలకు తెలిసేలా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కోర్టుకు విన్నవించారు. తాత్కాలిక డైరెక్టర్ నియామక ప్రక్రియ మోసపూరితమని, కేంద్ర ప్రభుత్వం తాను అనుకున్నవారినే ఆ పదవిలో నియమించిందని పిటిషన్‌లో ఆరోపించారు. దీని ద్వారా సీబీఐ స్వతంత్రతను దెబ్బతీసేందుకు కేంద్రం యత్నించిందని విమర్శించారు.

నారు లేకుండానే వరిసాగు



ఎస్సార్టీ విధానంలో వరి సాగు

దుక్కి దున్నేదిలేదు.. నీళ్లు కట్టేది లేదు

- వడ్లే విత్తనాలు.. వర్షాధారంతో అధిక దిగుబడి
- పర్యావరణహితంగా.. 'సగుణ రైస్ టెక్నాలజీ'
- పుణెలో వ్యవసాయ శాస్త్రవేత్త పరిశోధన
- ఉచితంగా రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త

శిరందాస్ ప్రవీణ్‌కుమార్, హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి - నమస్తే తెలంగాణ:

నారు లేకుండా వరి పండించవచ్చా.. వడ్లను వరి విత్తనాలుగా వాడవచ్చా? వర్షాధారిత పంటగా వరిని పండించవచ్చా? పుణెకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త ఒకరు ఇది నిజంచేసి చూపించారు. దుక్కి దున్నేది లేదు.. నారు పోసేది లేదు.. నీళ్లు కట్టేది లేదు.. కానీ విజయవంతంగా వరిసాగు చేయవచ్చని నిరూపించారు. అంతేకాదు.. సాధారం కంటే.. అధిక దిగుబడి సాధించవచ్చని రుజువుచేశారు. బోరుబావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతాంగానికి అత్యంత ఉపయుక్తమైన మార్గం ఇప్పుడు లభించింది. మహారాష్ట్రలోని పుణెకు దగ్గరలో రాయ్‌గఢ్ జిల్లా కర్జాత్ తాలూకా ప్రాంతంలో కృషిభూషణ్ చంద్రశేఖర్ భడ్సావ్లే తనకున్న వందెకరాల వ్యవసాయ భూమిలో వినూత్న విధానంలో వరిసాగును ప్రారంభించారు. ఈ విధానానికి ఆయనే ఆద్యుడు. దానికి 'సగుణ రైస్ టెక్నాలజీ' అని పేరు పెట్టారు. జపనీస్ సంప్రదాయంలో అతి తక్కువ నీటివినియోగం ద్వారా పంటలు పండించడం ప్రారంభించిన చంద్రశేఖర్.. అదే విధానాన్ని వరి పంటకూ అన్వయించారు. సాధారణ పంటల మాదిరిగానే వడ్లను విత్తనాలుగా నాటడం ద్వారా అధిక దిగుబడిని సాధిస్తున్నారు. 'ప్రయోగ్, పరివర్తన్, ప్రగతి' అన్న నీతివాక్యమే ఆయన సిద్ధాంతం. ఈయన పరిశోధనలు మంచి ఫలితాలు ఇవ్వడంతో రైతులు ఈ ఎస్సార్టీ విధానంపై ఆసక్తిచూపుతున్నారు. ఎకరానికి దిగుబడి కూడా అధికంగా లభిస్తున్నది. పెట్టుబడులు కూడా తగ్గుతాయి. ఇందుకోసం ఒకట్రెండు రోజులు శిక్షణ తీసుకొంటే చాలు.. ఈ శిక్షణను కూడా చంద్రశేఖర్ రైతులకు ఉచితంగా అందిస్తున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ఎమ్మెస్ (ఫుడ్‌టెక్) పట్టా పుచ్చుకొన్న చంద్రశేఖర్ అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకొన్నారు. ఎస్సార్టీ విధానం ద్వారా వరితోపాటు.. వరితో పాటు ఉల్లి, మక్కలు, సన్ ఫ్లవర్ కూడా సాగు చేస్తున్నారు.

సాధారణ పద్ధతిలో ఎకరం వరిసాగుకు అయ్యే ఖర్చు (సుమారు)

1.	నారుమడి, పొలం దున్నేందుకు:	రూ. 5500
2.	చదును చేయడం, గొర్రు వేయడం:	రూ. 1500
3.	గట్టు చెక్కడం:	రూ. 1000
4.	వరి నాట్లు:	రూ. 4500
5.	వరి విత్తనాలు 8 కిలోలు:	రూ. 2500
6.	కలుపు మందు, కలుపు తీయడం:	రూ. 3000
7.	డీఏపీ రెండు బస్తాలు:	రూ. 2500
8.	గుళికలు:	రూ. 800
9.	యూరియా రెండు బస్తాలు:	రూ. 1500
10.	మందుల పిచికారి:	రూ. 1000
11.	వరి కోత మిషన్:	రూ. 2500
12.	మిషన్‌కు ట్రాక్టర్:	రూ. 500
13.	ధాన్యం అరబెట్టడం:	రూ. 500
14.	మార్కెట్‌కు చేరవేసేందుకు:	రూ. 1500
	అంటే రైతు పెట్టుబడి ఎకరానికి	రూ. 28,400

ఎస్సార్టీ విధానంలో ఈ పెట్టుబడి సగంవరకు తగ్గడమేకాకుండా, దిగుబడి ఎకరానికి 30 క్వింటాళ్ల వరకు వస్తుందని భరోసా ఇస్తున్నారు.

ఎవరైనా వెళ్లి నేర్చుకోవచ్చు

సగుణ రైస్ టెక్నాలజీపై ఆసక్తి కలిగిన వారెవరినైనా చంద్రశేఖర్ ఆహ్వానిస్తారు. తన దగ్గరకు వచ్చే రైతులకు ఉచితంగానే శిక్షణ ఇస్తున్నారు. తన వ్యవసాయ క్షేత్రానికి వచ్చే వారికి అన్నీ తానై వివరిస్తున్నారు. మహారాష్ట్ర రాయ్‌గఢ్ జిల్లా కర్జాత్ తాలూకా దహివాలీ.. పుణె దాటిన తర్వాత వస్తుంది. అక్కడ ఎస్సార్టీ సేవకులు యోగేశ్ బన్సోడే, రితేష్ భగాడే, హర్షాలా ఘరాట్, భక్తి కేల్కార్, రాజేశ్‌వాణి, రాజేశ్ కేల్జార్కర్, రాహుల్ కస్గాటే తదితరులు అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉంటారు. వారు రైతులకు ఎస్సార్టీ విధానంపై అవగాహన కల్పిస్తారు. అయినప్పటికీ పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఒక్కసారి చంద్రశేఖర్ దగ్గరికి వెళ్లి అధ్యయనం చేయాలి. ఆ తర్వాత ప్రయోగాత్మకంగా చిన్న మడిలో విత్తనాలు చల్లి.. తద్వారా వచ్చే ఫలితాన్ని బట్టి సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవచ్చు.

తెలంగాణ రైతుల ఆసక్తి

ఎస్సార్టీ వ్యవసాయ విధానం గురించి విన్న సూర్యాపేటజిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లుకుచెందిన నలుగురు రైతులు ఎస్ భిక్షమాచారి, నవీన్, దేశబోయిన అనిల్, రామాచారి.. పుణె వెళ్లి చంద్రశేఖర్ భడ్సావ్లే దగ్గర అధ్యయనంచేశారు. పామ్ ప్రమోటర్స్‌సొసైటీ వ్యవస్థాపకుడు జీవీఎస్ రెడ్డి తన సొంత గ్రామానికి చెందిన నలుగురు రైతులను పంపారు. వర్షాధారితపంటగా వరిని సాగుచేసే విధానాన్ని నేర్చుకొన్నారు. ఇప్పుడిప్పుడే సొంతపొలాల్లో ఈ పద్ధతిని ఆచరించడం ఆరంభించారు. దానికి అవసరమైన పరికరాలను తయారుచేయించుకున్నారు. ఎస్సార్టీ విధానం తెలంగాణ వాతావరణంలో విజయవంతమవుతుందని జీవీఎస్ రెడ్డి, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు తడకమళ్ల వివేక్ ధీమా వ్యక్తంచేశారు.



విత్తనాలు విత్తేందుకు, రంధ్రాలు చేసేందుకు ఇనుప చువ్వల పరికరం



చంద్రశేఖర్‌ను కలిసిన సూర్యాపేట జిల్లా ఆమనగల్లు రైతులు

ఎస్సార్టీ విధానంలో వరిసాగు విధానం

ఎస్సార్టీ విధానంలో ముందుగా భూమిని చదునుచేసుకోవాలి. ఆ తర్వాత మీటరు వెడల్పుతో బెడ్స్‌ను ఏర్పాటుచేసుకొని మధ్యలో చిన్నపాటి కాల్వను తీయాలి. విత్తనాలు విత్తడానికి ఇనుపచువ్వలతో కూడిన పరికరంతో భూమిలో రంధ్రాలు చేయాలి. అలా ఏర్పడిన రంధ్రాల్లో మూడు నుంచి నాలుగు వడ్ల గింజలను వేయాలి. కాల్వలో నీరు పారించడం ద్వారా భూమి తడిని పీల్చుకొంటుంది. వేర్లకు ఆక్సిజన్ అందేటట్లుచేస్తే చాలు.. దుక్కి దున్నాల్సిన అవసరం లేదు. తడి అందితే చాలు.. పుణెలో అయితే రెండువారాలకు ఒకసారి మాత్రమే నీళ్లు వదులుతారు. తెలంగాణ వాతావరణంలో వారానికి ఒకసారి వదిలితే చాలని రైతులు చెప్తున్నారు.

ఎస్సార్టీ వల్ల ప్రయోజనాలు

ఎస్సార్టీ విధానం వల్ల 50 శాతం నీరు ఆదా అవుతుంది. 40 శాతం పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. 50 శాతం కూలీల సంఖ్య తగ్గుతుంది. అధిక దిగుబడి వస్తుంది. దీనివల్ల భూగర్భ జలాల పరిరక్షణతోపాటు కూలీల కొరత నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

వెనుకటి రోజులు మళ్లీ రావాలి

నా చిన్నతనంలో ఎక్కడ చూసినా వానపాములు, పిచ్చుకలు, కాకులు, గద్దలు, చిలుకలు.. ఇలా అనేకం కనిపించేవి. ఇప్పుడేవి? ఇబ్బడిముబ్బడిగా పెస్టిసైడ్స్ వినియోగంవల్ల అన్ని జాతులు అంతరించిపోతున్నాయి. ఇదిలాగే కొనసాగితే పర్యావరణానికి విఘాతం కలుగుతుంది. నీటి వనరులను కూడా అత్యధికంగా వినియోగిస్తున్నాం. మునుపటి రోజులు రావాలంటే ఎస్సార్టీ వంటి విధానాలు ఆచరణీయం. అందుకే మేం పుణె వెళ్లి ఆ విధానాన్ని స్వయంగాచూశాం. చంద్రశేఖర్‌గారు మెరుగైన విధానాన్ని కనిపెట్టారు. అతి తక్కువ నీటి వినియోగం ద్వారా అధిక దిగుబడిని సాధించే అవకాశం ఉన్న ఈ పద్ధతి బాగున్నది. తెలంగాణలో ఇప్పటికి చాలా వరకు బోరుబావుల కింద వరిని సాగుచేస్తున్నారు. వర్షాధారిత సాగును చేపట్టడం వల్ల భూగర్భ జలాలను పరిరక్షించిన వాళ్లమవుతాం. రైతుకు కూడా పెట్టుబడి భారం తగ్గుతుంది. దిగుబడి పెరుగుతుంది. పంట మార్పిడి వల్ల భూసారం పెరుగుతుంది.

- జీవీఎస్ రెడ్డి, ఆమనగల్లు, సూర్యాపేట జిల్లా

విధానం బాగుంది

ఎస్సార్టీ విధానం గురించి తెలుసుకున్నాం. నీళ్లు తక్కువగా ఉన్న ప్రాంతంలోనూ బాగుంటుంది. చంద్రశేఖర్ గారు బాగా చెప్పారు. ఆ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నాం. అక్కడైతే రెండు వారాలకు ఒక్కసారే నీళ్లు కాల్వలో వదులుతారు. ఆ నీళ్లే బెడ్ గుంజుకుంటుంది. దాంతో మొక్కకు తడి అందుతుంది. మన ప్రాంతంలో వారానికి ఒక్కసారి నీళ్లు వదులాల్సి ఉంటుంది. సాగు విధానం చాలా ఈజీగా ఉంది. లేబర్ చార్జీలు కూడా తక్కువే. నీళ్లు ఆదా అవుతాయి. ఈ సాగులో వరితో పాటు మరికొన్ని పంటలు వేయొచ్చు. తెలంగాణ రైతాంగానికి ఇలాంటి విధానాలు అవసరం. బోరుబావుల్లో నీళ్లు తక్కువగా ఉన్న వారంతా ఈ విధానాన్ని అనుసరించవచ్చు. పైగా పంటమార్పిడి తప్పనిసరి. దాంతో భూసార పరిరక్షణ సాధ్యమవుతుంది.

- ఎస్ భిక్షమాచారి, ఆమనగల్లు, వేములపల్లి మండలం, సూర్యాపేట జిల్లా

సినీ దర్శకుడు కట్టా రంగారావు కన్నుమూత

- 40 ఏండ్లకుపైగా సినీ పరిశ్రమలో వెలుగొందిన తెలంగాణ బిడ్డ
- సూర్యాపేట జిల్లా మేడారంలో అంత్యక్రియలు పూర్తి



సూర్యాపేట జిల్లా మేడారంలో కట్టా రంగారావు భౌతికకాయంపై పూలమాల వేస్తున్న దర్శకుడు ఎన్ శంకర్, ఇన్‌సెట్ కట్టారంగారావు (ఫైల్)

సినిమా డెస్క్, నమస్తే తెలంగాణ: తెలంగాణకు చెందిన సినీ దర్శకుడు కట్టా రంగారావు (61)సోమవారం ఉదయం హైదరాబాద్‌లో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రంగారావు స్వస్థలమైన సూర్యాపేట జిల్లా మేడారంలో సోమవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. రంగారావు మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. రంగారావు మృతిపై దర్శకుడు ఎన్ శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంత్యక్రియలకు హాజరై భౌతికకాయానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ తనకు రంగారావుతో ఇరువై ఐదేండ్ల అనుబంధం ఉన్నదని, ఆయన మృతి సినీ పరిశ్రమకు తీరని లోటని శంకర్ చెప్పారు. 1957 మే 5న పూర్వ నల్లగొండ జిల్లా నేరేడుచర్ల మండలం మేడారంలో కట్టా వెంకటరామయ్య, అనసూర్య దంపతులకు జన్మించిన రంగారావు కమ్యూనిస్టుభావజాలం, సామాజిక విలువలకు కట్టుబడి తెలంగాణ భాష, యాసలకు పెద్దపీట వేస్తూ పలు సినిమాల్ని తెరకెక్కించారు. నేరేడుచర్లలో వారి కుటుంబానికి ఓ సినిమా థియేటర్ ఉండేది. అలా సినిమాల పట్ల ఆసక్తి పెంచుకున్న రంగారావు తొలుత కట్టా సుబ్బారావు వద్ద సహాయ దర్శకుడిగా పనిచేశారు. 1988లో రాజశేఖర్, జీవిత ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన 'ఇంద్రధనస్సు' సినిమాతో దర్శకుడిగా మారారు. ఈ సినిమా తర్వాత స్వార్థ శక్తులకు యువత బలికాకూడదనే కథాంశంతో రంగారావు తెరకెక్కించిన 'ఉద్యమం' చిత్రం విమర్శకుల ప్రశంసలను అందుకోవటంతో పాటు ఉత్తమ తృతీయ చిత్రంగా నంది పురస్కారాన్ని దక్కించుకున్నది. సుమన్ కథానాయకుడిగా రూపుదిద్దుకున్న 'అలెగ్జాండర్' రంగారావుకు దర్శకుడిగా మంచి పేరు తెచ్చిపెట్టింది. రంగారావు రూపొందించిన నమస్తే అన్నా, బొబ్బిలి బుల్లోడు, వారెవ్వా మొగుడు, చెప్పుకోండి చూద్దాం చిత్రాలు ప్రేక్షకాదరణను పొందాయి. చివరగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'జయ జానకీ నాయక' సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేశారు. రంగారావు ప్రస్తుతం దర్శకుల సంఘ సంయుక్త కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

చైనా మాంజా విక్రయిస్తున్న షాపులపై దాడులు

2 లక్షల విలువైన మాంజా చరఖాలు స్వాధీనం

చార్మినార్ : హైదరాబాద్ నగరంలో చైనా మాంజా విక్రయిస్తున్న షాపులపై దాడులు నిర్వహించి పోలీసులు కేసులు నమోదు చేశారు. రెయిన్‌బజార్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని ఓ గోడౌన్‌పై సోమవారం రెయిన్‌బజార్ ఎస్సై యుగేంధర్ తన సిబ్బందితో దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు 2 లక్షల విలువైన 1000 చైనా మాంజాల చరఖాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు. గోదాం నిర్వాహకుడు వేణుగోపాల్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు చట్టంలోని 366,188 సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.

టర్కీని ఆర్థికంగా నాశనం చేస్తాం



'సిరియాలో కుర్దులపై టర్కీ దాడులకు తెగబడితే ఆ దేశాన్ని ఆర్థికంగా నాశనం చేస్తాం. 20 మైళ్ల దూరం పాటించండి.. అలాగే కుర్దు బలగాలు కూడా టర్కీని రెచ్చగొట్టకూడదు. సిరియా నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ ప్రారంభమైంది. ఐఎస్ నామమాత్రంగానే ఉంది. మళ్లీ అది కోరలు చాస్తే సమీపంలోని స్థావరాల నుంచి దాడులు చేస్తాం. సిరియాలో ఐఎస్‌ను అంతం చేసేందుకు అమెరికా సుదీర్ఘకాలంగా అవలంబిస్తున్న విధానాల వల్ల సిరియా, రష్యా, టర్కీ లబ్ధిపొందుతున్నాయి. అమెరికా కూడా లబ్ధి పొందింది. అయితే బలగాలను ఉపసంహరించేందుకు ఇదే సరైన సమయం. అంతం లేని యుద్ధాలకు ఇక ముగింపు పలకాలి'

–టర్కీని హెచ్చరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్

అమల్లోకి ఈబీసీ రిజర్వేషన్లు

గెజిట్ నోటిఫికేషన్ జారీచేసిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ, జనవరి 14: దేశంలోని అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడి జనరల్ క్యాటగిరీలో ఉన్న పేదలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రాజ్యాంగబద్ధంగా కల్పించిన 10 రిజర్వేషన్లు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ రిజర్వేషన్ల కోసం ఇటీవల రాజ్యాంగానికి చేసిన సవరణను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం ఆమోదించిన విషయం తెలిసిందే. 'రాజ్యాంగ (103వ సవరణ) చట్టం–2019 లోని సెక్షన్–1లో గల ఉప సెక్షన్ (2) ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం జనవరి 14వ తేదీ నుంచి ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. కనుక సోమవారం నుంచి ఈ రిజర్వేషన్లు అమలవుతాయి' అని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతా మంత్రిత్వశాఖ తన గెజిట్ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.

అగస్త్యకూడం అధిరోహణకు తొలిసారి మహిళ

ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఆర్మీ అధికారి ధన్య సనాల్

మహిళల ప్రవేశంపై నిషేధాన్ని గత నవంబర్‌లో ఎత్తివేసిన హైకోర్టు

తిరువనంతపురం: దేవభూమిగా పిలువబడే కేరళలో దశాబ్దాలుగా మహిళలపై నిషేధం ఉన్న మరో పుణ్యక్షేత్రం 'అగస్త్యకూడం. ఈ కొండపైకి మహిళల ప్రవేశంపై ఉన్న అనధికారిక నిషేధాన్ని ఎత్తివేస్తూ గత నవంబర్‌లో కేరళ హైకోర్టు తీర్పునివ్వడంతో ఆర్మీ అధికార ప్రతినిధి కే ధన్య సనాల్ సోమవారం పురుషులతోపాటుగా ట్రెక్కింగ్‌కు వెళ్లారు. కోర్టు తీర్పు తర్వాత తొలిసారి వార్షిక ట్రెక్కింగ్‌ను రాష్ట్ర అటవీ శాఖ సోమవారం ప్రారంభించింది. మార్చి 1 వరకు ఇది కొనసాగుతుంది. 1,868 మీటర్ల ఎత్తయిన ఈ కొండపైకి తొలి బ్యాచ్‌లో 100 మంది ని ట్రెక్కింగ్‌కు అనుమతించగా, అందులో ధన్య ఒక్కరే మహిళ. కొండపైకి మహిళల ప్రవేశంపై స్థానిక కణి తెగ ప్రజలు నిరసన తెలుపుతున్నారు. కొండపై ఉన్న అగస్త్య ముని విగ్రహాన్ని వీరు పూజిస్తారు. 'అగస్త్యకూడంపైకి మహిళల ప్రవేశం మా విశ్వాసాలు, ఆచారాలకు వ్యతిరేకం. అగస్త్యముని మా దైవం. ఆయన బ్రహ్మచారి. మా తెగలోని మహిళలూ కొండ పైకి వెళ్ల రు' అని కణి తెగ నేత మోహనన్ త్రివేణి కణి అన్నారు. కొండపైకి వెళ్లే ప్రవేశ మార్గం బోనకాడ్ వద్ద జానపద పాటలతో వీరు నిరసన తెలిపారు. కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రెక్కింగ్‌కు వెళ్లేవారిని అడ్డుకోలేదు. మొత్తం ఈ ఏడాది ట్రెక్కింగ్‌కు పేర్లు నమోదు చేసుకున్న 4700 మందిలో 100 మంది మహిళలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 'ముమ్ముందు మరింత మంది మహిళలు ట్రెక్కింగ్‌కు వస్తారని ఆశిస్తున్నా. ప్రకృతిని అందరూ ప్రేమిస్తారు. లింగ వివక్ష ఉండకూడదు. అందరికీ అవకాశం ఇవ్వాలి' అని ధన్య పేర్కొన్నారు.



ధన్య సనాల్



నేటి నుంచి కుంభమేళా



దాదాపు 15 కోట్ల మంది పాల్గొంటారని అంచనా



- తెల్లవారుజామున పవిత్ర స్నానాలతో మహా ఉత్సవం మొదలు
- యూపీలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- తాత్కాలిక వంతెనలు, సామూహిక వంటశాలలు ఏర్పాటు
- అడుగడుగునా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు

కుంభమేళా కోసం వచ్చే భక్తులకు త్రివేణి సంగమం వద్ద భారీస్థాయిలో ఏర్పాటు చేసిన కుటీరాలు

ప్రయాగ్‌రాజ్: సనాతన భారతీయ జీవనశైలికి, మన సాంస్కృతిక వారసత్వానికి, సంప్రదాయాలకు అతిపెద్ద ప్రతీక అయిన కుంభమేళాకు మరికొద్ది గంటల్లో తెరలేవనున్నది. మంగళవారం తెల్లవారుజాము నుంచి లాంఛనంగా ప్రారంభంకానున్న ఈ మేళాకు ఉత్తరప్రదేశ్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆధ్యాతిక, రాజకీయ, పర్యాటక సంగమమైన ఈ మహా ఉత్సవంలో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈసారి కుంభమేళా మరింత ప్రాధాన్యం సంతరించుకున్నది. ఎనిమిది వారాలు సాగే కుంభమేళాకు దాదాపు 10 లక్షల మంది విదేశీ పర్యాటకులు సహా సుమారు 15 కోట్ల మంది హాజరవుతారని అంచనా. భారత ఆధ్యాత్మిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వ సమ్మేళనంగా జరిగే కుంభమేళాలో మన ఉన్నత సంప్రదాయాలను ప్రపంచానికి చాటబోతున్నామని కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి మహేశ్ శర్మ తెలిపారు. విభూతిధారులైన సాధుసన్యాసుల ఆధ్వర్యంలో లక్షలమంది భక్తులు మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు పవిత్ర త్రివేణీ సంగమంలో తొలి పవిత్ర స్నానాలను అచరించడంతో కుంభమేళా మొదలవుతుంది. ఈ వేడుకల ప్రారంభ ఘడియలు సమీపించడంతో సాధువులు భారీగా తమ తాత్కాలిక శిబిరాలకు తరలివస్తున్నారు. పవిత్ర గంగా నది ఒడ్డున ఏర్పాటైన ఈ శిబిరాలు దీపకాంతులతో ధగధగలాడుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది భక్తులు పోటెత్తడంతో కుంభమేళా ప్రాంతంలో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. భక్తుల కోసం సంగమం వద్ద తాత్కాలిక వంతెనలు, 600 సామూహిక వంటశాలలను, 10 వేలకుపైగా పోర్టబుల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. మార్చిలో కుంభమేళా ముగిసేలోపు ప్రధాని నరేంద్రమోదీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తదితరులు ఈ మహా ఉత్సవంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

పటిష్ఠమైన భద్రతా చర్యలు

ఈ ఏడాది కుంభమేళాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు శ్రమిస్తున్న ఉత్తరప్రదేశ్ పోలీసులు.. సంప్రదాయ, ఆధునిక పోలీసింగ్ పద్ధతులను మేళవించి పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఈ కుంభమేళాలో అత్యాధునిక భద్రతా పద్ధతులను అవలంబిస్తున్నామని, నిరంతర పర్యవేక్షణకు 1,200 సీసీటీవీ కెమేరాలతో సమగ్ర కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని రాష్ట్ర డీజీపీ ఓపీ సింగ్ సోమవారం తెలిపారు. జన సమూహాల నియంత్రణకు రియల్‌టైమ్ వీడియో ఎనలిటిక్స్, రియల్ డిటెక్షన్, అలర్ట్ ఆల్గారిథమ్ పద్ధతుల అమలుతో పాటు ఉగ్రవాదులు, నేరగాళ్లు, అనుమానాస్పద శక్తులపై నిఘాకు 'త్రినేత్ర' యాప్‌ను ఉపయోగిస్తున్నామన్నారు. కుంభమేళా పూర్తయ్యే వరకు సోషల్ మీడియా వెబ్‌సైట్లను నిరంతరం పర్యవేక్షిస్తామని, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే వాటిని నిలిపివేస్తామన్నారు. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్, ఆ పొరుగు జిల్లాల్లో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, ఈ ప్రాంతాన్ని 9 జోన్లు, 20 సెక్టార్లుగా విభజించి 20 వేలమందికిపైగా పోలీసులు, ఆరువేల మంది హోంగార్డులను, 80 కంపెనీల కేంద్ర బలగాలను, మరో 20 కంపెనీల పీఏసీ బలగాలను మోహరించామన్నారు.

కుంభమేళా ప్రదేశంలో అగ్నిప్రమాదం

- రెండు వాహనాలు, సామగ్రి దగ్ధం

ప్రయాగ్‌రాజ్, జనవరి 14: ఉత్తరప్రదేశ్‌లో కుంభమేళా ప్రారంభం కావడానికి ముందే ఆ ప్రదేశంలో ఓ అపశ్రుతి చోటుచేసుకున్నది. ఈ మహా సమ్మేళనం జరిగే ప్రదేశంలోని దిగంబర్ అఖారా వద్ద సోమవారం ఓ వంటగ్యాస్ సిలిండర్ పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో తక్షణమే నష్టనివారణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలోని అన్ని గుడారాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అగ్నిమాపక విభాగానికి సూచించారు. అయితే ఈ ప్రమాదం వల్ల పెద్ద నష్టమేమీ సంభవించలేదని, ఎవరూ గాయపడలేదని అఖారా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ మిశ్రా వెల్లడించారు. మధ్యాహ్నం దాదాపు 12.45 గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించి అక్కడి తాత్కాలిక నిర్మాణాలకు మంటలు వ్యాపించడంతో అక్కడ ఉంచిన రెండు వాహనాలు, మరికొంత సామగ్రి దగ్ధమైనట్టు అధికారులు తెలిపారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఆరు అగ్నిమాపక శకటాలు, ఎనిమిది అంబులెన్సులు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కుంభమేళా పాలనాయంత్రాంగంతోపాటు ఎన్డీఆర్‌ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్), ఎస్డీఆర్‌ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సాయంతో అగ్నిమాపక సిబ్బంది కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే మంటలను అదుపు చేశారని పోలీసులు వివరించారు. తొలుత పక్కనే ఉన్న ఓ గుడారంలో మంటలు చెలరేగాయని, ఆ తర్వాత అవి తమ శిబిరంలోని వంటశాలకు వ్యాపించాయని దిగంబర్ అఖారా అధిపతి తెలిపారు.



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చిన్నారులకు ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్‌లు

మరోవైపు కుంభమేళా జనసందోహంలో తప్పిపోయిన చిన్నారుల ఆచూకీని సులువు తెలుసుకునేందుకు వీలుగా 14 ఏండ్లలోపు వయసున్న పిల్లలందరికీ ఆర్‌ఎఫ్‌ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) ట్యాగ్‌లను వేయనున్నారు. ఈ విషయంలో తాము ప్రముఖ ప్రైవేట్ టెలికాం సంస్థ 'వొడాఫోన్'తో కలిసి పనిచేయబోతున్నామని, 40 వేల ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్‌లను ఉపయోగించబోతున్నామని డీజీపీ ఓపీ సింగ్ తెలిపారు. అంతేకాకుండా కుంభమేళాలో తప్పిపోయిన చిన్నారుల సమాచారాన్ని తెలియజేసేందుకు ఎల్‌ఈడీ డిస్‌ప్లేలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లతోపాటు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 15 లాస్ట్ అండ్ ఫౌండ్ సెంటర్లను ఏర్పాటు చేశామని, వాటిని జిల్లా పోలీసు కేంద్రాలతోపాటు సోషల్ మీడియాతో అనుసంధానించామని ఆయన వివరించారు.

సనాతన జీవనశైలిని రక్షించేందుకే అఖారాలు

లక్నో: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా భాసిల్లుతున్న కుంభమేళాలో చాలా ముఖ్యమైన అంతర్భాగంగా పరిగణించే అఖారాలు ఈ మహా ఉత్సవంలో మరోసారి తమ విశిష్టతను చాటుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ఎనిమిదో శతాబ్దానికి చెందిన హిందూ యోగి ఆది శంకరాచార్య భారత సనాతన జీవనశైలి పరిరక్షణ లక్ష్యంతో అఖారాలను రూపొందించారు. ప్రతి అఖారాకు ఒకేవిధమైన ఆచారాలను, సిద్ధాంతాలను పాటిస్తున్నా.. వారు పూజించే దైవాల ఆధారంగా చేసుకుని మూడు క్యాటగిరీలు (శైవ అఖారాలు, వైష్ణవ అఖారాలు, ఉదాసీన అఖారాలు)గా విభజించవచ్చని అఖిల భారతీయ అఖారా పరిషత్ (ఏబీఏపీ) అధ్యక్షుడు నరేంద్ర గిరి అన్నారు. ప్రస్తుత 13 అఖారాల్లో ఏడు శైవ అఖారాలు, మూడు వైష్ణవ, మరో మూడు ఉదాసీన అఖారాలు ఉన్నాయన్నారు. 'అఖారా' అనే పదం అవిభాజ్యమైన (అఖండ్) అనే అర్థం నుంచి ఉద్భవించిందన్నారు. వివిధ రూపాల్లో పరమ శివుని పూజించే శైవ అఖారాల్లో శ్రీ పంచాయతీ అఖారా నిర్వాణి (అలహాబాద్), శ్రీ పంచ్ అతల్ అఖారా (వారణాసి), శ్రీ పంచాయతీ అఖారా నిరంజని (అలహాబాద్), తపోనిధి శ్రీ ఆనంద్ అఖారా పంచాయతీ (నాసిక్), శ్రీ పంచదషనామ్ పంచాగ్ని అఖారా (జునాగఢ్, గుజరాత్), విష్ణుమూర్తిని పూజించే వైష్ణవ అఖారాల్లో దిగంబర్, నిర్వాణి, నిర్మోహి అఖారాలు ఉన్నాయి. సిక్కుల ప్రథమ గురువు చంద్రదేవ్ స్థాపించిన ఉదాసీన అఖారాల్లో శ్రీ పంచాయతీ బడా ఉదాసీన్ అఖారా, శ్రీ పంచాయతీ అఖారా నయా ఉదాసీన్, శ్రీ నిర్మల్ పంచాయతీ అఖారా ఉన్నాయి.

మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్సీపీ మధ్య సీట్ల సర్దుబాటు

48 స్థానాలకు 45 చోట్ల పరస్పరం అంగీకారం

ముంబై, జనవరి 14: త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మహారాష్ట్రలోని 48 లోక్‌సభా స్థానాలకు కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) మధ్య ఒప్పందం కుదిరిందని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ చెప్పారు. రాజ్‌ఠాక్రే సారథ్యంలోని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎమ్మెన్నెస్)తో జత కట్టే ప్రసక్తే లేదని ఒక ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీతో జరిగిన చర్చల్లో అంగీకారం కుదిరిందన్నారు. ఎన్సీపీ కోటా నుంచి రాజుశెట్టి సారథ్యంలోని స్వాభిమాన్ షెట్కారీ సంఘటనకు సీట్లు కేటాయిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తన వాటా సీట్లలో కొన్నింటిని లెఫ్ట్ పార్టీలకు కేటాయిస్తుందన్నారు. మరో రెండు, మూడు సీట్లపై చర్చలు జరుగుతున్నాయన్నారు.

బీజేపీతో పొత్తుకు విముఖం కాదు: అన్నాడీఎంకే

చెన్నై: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో బీజేపీతో పొత్తు పెట్టుకునేందుకు వ్యతిరేకం కాదని అధికార అన్నాడీఎంకే సంకేతాలిచ్చింది. రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చునని డిప్యూటీ సీఎం ఓ పన్నీర్ సెల్వం సోమవారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఏదైనా జరుగొచ్చన్నారు. తమ పాత మిత్రపక్షాలతోపాటు ఎవరితోనైనా పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమేనన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై పన్నీర్ సెల్వం స్పందిస్తూ పై విధంగా అన్నారు.

రాష్ట్రాల వారీగానే కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాట్లు

- జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటు ప్రశ్నే లేదు
- సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడి



కోల్‌కతా: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రాల్లో పరిస్థితులకనుగుణంగా రాష్ట్ర స్థాయిలోనే సీపీఎం- కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాట్లు ఉంటాయని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై జాతీయ స్థాయిలో ఒప్పందమేమీ ఉండదన్నారు. ఇటీవల మరణించిన పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి నిరుపమ్ సేన్ సంస్మరణ సభ ఆదివారం రాత్రి జరిగింది. ఈ సభలో పాల్గొన్న ఏచూరి తర్వాత మీడియాతో మాట్లాడుతూ బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీతో చర్చించడం లేదన్నారు.

మాంజా తెగి ముగ్గురి మృతి

అహ్మదాబాద్: గుజరాత్‌లో పతంగులు ఎగురవేస్తుండగా, మాంజా తెగి ఓ బాలుడు సహా ముగ్గురు మృతి చెందారు. మెహసానాలో ఎనిమిదేండ్ల తెహజీబ్ ఖాన్ అనే బాలుడు సైకిల్‌పై వెళుతుండగా, అతని మెడకు మాంజా తగిలి తీవ్ర గాయమైందని, అనంతరం సివిల్ దవాఖానలో మరణించాడని పోలీసులు తెలిపారు. మరో ఘటనలో అశోక్ పాంచాల్ (45) మోటార్ సైకిల్‌పై వెళుతుండగా, మాంజా కారణంగా అతని గొంతు కూడా తెగిందని చెప్పారు. పంతుగుల దారం కారణంగా శనివారం సాయంత్రం మెడకు తీవ్ర గాయాలైన వీరేందర్ సిన్హా సోమవారం మృతి చెందాడని తెలిపారు.

కర్ణాటకలో ఆపరేషన్ 'కమల్'!

- జాడలేని ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. ముంబైలో బస చేసినట్లు వార్తలు
- ఆపరేషన్ లోటస్ నిజమేనని ధ్రువీకరించిన మంత్రి శివకుమార్
- ప్రభుత్వ మనుగడపై సీఎం ధీమా
- మా ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ బేరసారాలు చేస్తున్నదంటూ యెడ్యూరప్ప ఆరోపణ

ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర!



బెంగళూరు: కర్ణాటకలో రాజకీయాలు మరోసారి రసవత్తరంగా మారాయి. లోక్‌సభ ఎన్నికల ముందు రాష్ట్రంలో పట్టు కోసం అధికార కాంగ్రెస్–జేడీఎస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య పోరు మొదలైంది. తమ ప్రభుత్వ కూల్చివేతకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. తమ పార్టీని చీల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బీజేపీ ప్రత్యారోపణ చేస్తున్నది. ఇరుపక్షాలు ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేల కొనుగోలుకు భారీగా బేరసారాలు సాగిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఐదు నుంచి ఎనిమిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రెండురోజులుగా జాడ లేక పోవడంతో బీజేపీ మరోసారి 'ఆపరేషన్ కమల్'కు తెరతీసినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు బీజేపీ తమ 104 మంది ఎమ్మెల్యేలను సోమవారం ఢిల్లీకి సమీపాన గుర్గావ్‌లో ఒక రిసార్ట్‌కు తరలించింది. సంక్రాంతి తరువాత కర్ణాటకలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశం ఉందని, దీనికి సార్వత్రిక ఎన్నికలకు సంబంధం ఉన్నదని ఒక బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మరోవైపు తమ పార్టీకి చెందిన 13 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించిందని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బీఎస్ యెడ్యూరప్ప ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల జాడ లేక పోవడంతో ఊహాగానాలు జోరందుకున్నాయి. బీజేపీ నేతల మాటలతో 'ఆపరేషన్ కమల్' యత్నాలు జరుగుతున్నట్లు స్పష్టం కావడంతో కాంగ్రెస్‌లో కలవరం మొదలైంది. తమ ఎమ్మెల్యేలను బీజేపీ ఎత్తుకెళ్లిందని రాష్ట్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ఆరోపించారు. రాష్ట్రంలో ఇన్ని పరిణామాలు చోటుచేసుకుంటున్నా సీఎం కుమారస్వామి నింపాదిగా ఉన్నారు. తన ప్రభుత్వానికి వచ్చిన ముప్పేమీ లేదని ధీమా వ్యక్తం చేశారు. జాడ లేకుండాపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనతో మాట్లాడారని తెలిపారు. అధికార కూటమికి అవసరమైన మెజారిటీ ఉన్నా.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో బేరసారాలు సాగిస్తున్నదని యెడ్యూరప్ప ఆరోపించారు. ప్రభుత్వాన్ని కూల్చివేసే ఆలోచన తమకు లేదన్నారు.

అధిక లోక్‌సభ సీట్ల కోసమే కమలనాథుల తాపత్రయం

'ఒకవేళ లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్- కాంగ్రెస్ పార్టీ కలిసి పోటీ చేస్తే, సమస్యల్లో చిక్కుకుంటామని మా అధిష్ఠానం భావిస్తున్నది. కర్ణాటక నుంచి అత్యధిక లోక్‌సభ సీట్లు గెలుచుకోవడం చాలా ముఖ్యం. రాష్ట్రంలో మా సొంత ప్రభుత్వం ఉంటేనే అది సాధ్యం. కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోతే బలహీనపడుతుంది. మనుగడ కోసం జేడీఎస్.. ఎన్డీయేతో కలిసిపోవచ్చు. ఒంటరి పోరుకు సిద్ధం కావచ్చు. అదే జరిగితే కాంగ్రెస్ పార్టీలో నైతిక స్థైర్యం దెబ్బ తింటుంది' అని ఓ బీజేపీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల మంత్రి పదవిని కోల్పోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రమేశ్ జార్కిహోలీ సాయంతో ఆ పార్టీ అసమ్మతి ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టేందుకు బీజేపీ ప్రయత్నించిందని కాంగ్రెస్ వర్గాల కథనం. కానీ ఆయనకు మద్దతిచ్చేందుకు ముగ్గురే ముందుకు వచ్చారని వినికిడి.

బీజేపీ అతి సాహసయత్నం: శివకుమార్

తమ ప్రభుత్వ కూల్చివేతకు బీజేపీ అతి సాహసం చేస్తున్నదని రాష్ట్ర మంత్రి శివకుమార్ చెప్పారు. బీజేపీ పట్ల మెతకగా వ్యవహరిస్తున్నందువల్లే సీఎం కుమారస్వామి ఆ పార్టీ కుట్రలను బయటపెట్టడం లేదన్నారు. ఉత్తర కర్ణాటక ప్రాంతం నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీజేపీ దృష్టి సారించినట్లు తెలుస్తున్నది. తమ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించేందుకు బీజేపీ రూ.30 కోట్ల నగదు ఆఫర్ చేసిందని గత వారం మాజీ సీఎం సిద్దరామయ్య ఆరోపించారు.

ప్రభుత్వ కూల్చివేత యత్నాలను కొట్టి పారేసిన సీఎం

తమ ప్రభుత్వ కూల్చివేత యత్నం వార్తలను సీఎం కుమారస్వామి కొట్టి పారేశారు. సోమవారం ఆయన మైసూర్‌లో మీడియాతో మాట్లాడుతూ జాడ లేకుండా పోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వ్యక్తిగత పనిపై ముంబైకి వెళ్లామని సోమవారం ఉదయం తనతో చెప్పారని సీఎం కుమారస్వామి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు వార్తలొచ్చాయని, అసలు ఈ వార్తలు ఎవరు బయటపెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. 224 స్థానాలు గల కర్ణాటక అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 80 మంది, జేడీఎస్‌కు 37 మంది, బీఎస్పీకి ఒక ఎమ్మెల్యే, ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీజేపీ 104 స్థానాలతో విపక్షంగా వ్యవహరిస్తున్నది.

కన్హయ్యకుమార్‌పై 1,200 పేజీల చార్జిషీట్

- దేశద్రోహానికి పాల్పడ్డారంటూ మరో 36 మంది జేఎన్‌యూ మాజీ విద్యార్థులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు
- న్యాయస్థానానికి సమర్పించిన ఢిల్లీ పోలీసులు



న్యూఢిల్లీ: దేశద్రోహం కేసులో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు కన్హయ్య కుమార్‌పై ఢిల్లీ పోలీసులు 1,200 పేజీల చార్జిషీట్‌ను సోమవారం దాఖలు చేశారు. జేఎన్‌యూ మాజీ విద్యార్థి నేతలు ఉమర్ ఖాలీద్, అనిర్బన్ భట్టాచార్యతోపాటు 36 మంది పేర్లను పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈ చార్జిషీట్‌ను ఢిల్లీ పోలీసులు పాటియాలా కోర్టుకు సోమవారం సమర్పించారు. జడ్జి సుమిత్ ఆనంద్ ఈ చార్జిషీట్‌ను మంగళవారం పరిశీలిస్తారు. పార్లమెంటుపై దాడి కేసులో దోషి అఫ్జల్ గురు ఉరిని వ్యతిరేకిస్తూ 2016, ఫిబ్రవరి 9న జేఎన్‌యూ క్యాంపస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత వ్యతిరేక నినాదాలు చేశారని వీరిపై అభియోగం.

రాజకీయ ప్రేరేపితం: కన్హయ్య కుమార్

తమపై చార్జిషీట్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని కన్హయ్య కుమార్ ఆరోపించారు. ఈ కేసు విచారణ సత్వరంగా జరిగినప్పుడే వాస్తవాలేమిటో ప్రజలకు తెలుస్తాయన్నారు. 'మాపై చార్జిషీటు దాఖలు చేసిన విషయం నిజమైతే పోలీసులకు, ప్రధాని మోదీకి నా కృతజ్ఞతలు. పార్లమెంటు ఎన్నికల ముందు దీన్ని దాఖలు చేయడంలో ఆంతర్యం మేమిటి?' అని అన్నారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని మోదీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు.

టీవీ వీక్షకులకు బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి...

వీక్షించవచ్చని ట్రాయ్ తెలిపింది. ఈ నెలాఖరులోపు వీక్షకులు 100 చానళ్లను ఎంపిక చేసుకోవాలన్నది. ఫిబ్రవరి 1 నుంచి కొత్త విధానం అమల్లోకి వస్తుందన్నది. ఈ ప్యాకేజీ హెచ్‌డీ చానళ్లకు వర్తించదని, తమ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి కస్టమర్లు మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ట్రాయ్ సూచించింది. ఒక చానల్ గరిష్ఠ ధరను నెలకు రూ.19గా నిర్ణయించింది. ప్రతి చానల్ రేటును తెలుసుకోవడానికి, ఇతర అనుమానాల నివృత్తికి ట్రాయ్ తన అధికారిక వెబ్‌సైట్ advbcs-2@trai.gov.inలో అందుబాటులో ఉంచింది. కస్టమర్లు తమకు నచ్చిన ఆప్షన్ల ఎంపికకు డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫాం ఆపరేటర్ (డీపీఓ) అవకాశం ఇవ్వాలని సూచించింది. నేరుగా లేదంటే మొబైల్ యాప్ ద్వారా కస్టమర్ తనకు నచ్చిన చానళ్లను ఎంపిక చేసుకోవచ్చన్నది. రెండు సాధారణ చానళ్లకు బదులు ఒక హెచ్‌డీ చానల్ ఎంపిక చేసుకోవచ్చని కొన్ని సంస్థలు ప్రకటిస్తున్నాయి.



ఉత్తరప్రదేశ్ ఇప్పుడు దేశానికి ఐక్య కూటమి రాజకీయాలకు సంకేతంగా నిలిచింది. యూపీ, బీహార్ రాష్ట్రాలు కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తారో నిర్ణయిస్తాయి. యూపీలో 80, బీహార్‌లో 40, జార్ఖండ్‌లో 14 సీట్లతో కేంద్రంలో కీలక భూమిక పోషిస్తాయి.

తేజస్వీ యాదవ్, ఆర్జేడీ నేత

కొందరు శివసేనను మట్టి కరిపిస్తామంటున్నారు. శివసేనను ఓడించే శక్తి ఇంకా ఈ భూమి మీద పుట్టలేదు. మోదీ భక్తులు ఆయనను ప్రపంచంలోనే శక్తివంతుడిగా, విష్ణు అవతారంగా పొగుడుతున్నారు. అంత సీన్ లేదు. అంత శక్తివంతుడైతే రామాలయాన్ని ఎందుకు నిర్మించట్లేదు. మోదీ చేస్తున్నదంతా ఓట్ల రాజకీయం.

ఉద్ధవ్ థాక్రే, శివసేన అధినేత



చరిత్రలో నేడు



1559

ఇంగ్లండ్, ఐర్లాండ్ రాణిగా ఎలిజబెత్ 1.

1846

రష్యా రచయిత దోస్తవ్‌స్కీ నవల 'పూర్ ఫోక్' ప్రచురణ.





1861

ఆవిరితో పనిచేసే 'లిఫ్ట్'ను తయారుచేసిన ఎలిషా ఓటిస్.

ఉత్తరకొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ ఇటీవల మూడు రోజుల పాటు చైనా సందర్శించారు. గతేడాది మార్చి నుంచి ఇది నాలుగవ పర్యటన. గతేడాది ఉత్తర కొరియాతో దక్షిణ కొరియా, అమెరికా చర్చల్లో పురోగతి కనిపించింది. కొరియా ద్వీపకల్పంలో మళ్లా ఉద్రిక్తతలు నెలకొనాలనే కోరిక ఏ పక్షానికి లేదు. 2019 కీలకమైన సంవత్సరం. అన్నిపక్షాలూ చర్చల పురోగతికి కృషిచేయాలె. ఈ ఏడాదిలో సోషలిస్ట్ ఆర్థికాభివృద్ధిలో కొత్త బాట పట్టాలని ఉత్తర కొరియా నిర్ణయించింది. ఇందుకు అవసరమైన విదేశీ సహకారం కూడా అవసరం.

గ్లోబల్ టైమ్స్

పాకిస్థాన్‌లో పొగాకు వ్యాపారం ఎదుర్కొంటున్న సమస్యలపై సాగుతున్న చర్చ, పొగాకు ఉత్పత్తుల జరిపే హానిపై జరుగడం లేదు. పొగాకు ఎగుమతులపై సుంకం ఎక్కువగా ఉండటం వల్ల ఈ పరిశ్రమలు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడలేక స్థానికంగా అమ్ముకోవలసి వస్తున్నదని ఇటీవల సెనేట్ కమిటీ అభిప్రాయపడ్డది. విదేశాల్లో పొగాకు వాడకాన్ని తగ్గించడానికి భారీ సుంకాలు విధిస్తున్నారు. కానీ పాక్‌లో పన్నులు కట్టకుండా అక్రమంగా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

డాన్

యూపీలో పొత్తు

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ), మాయావతి సారథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) పొత్తు పెట్టుకోవడంతో ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నాలకు మరింత ఊపు వచ్చినట్టయింది. బీజేపీకి వ్యతిరేకంగా బలమైన కూటమిగా ఏర్పడిన ఎస్పీ, బీఎస్పీ కాంగ్రెస్‌ను తమ కూటమిలో చేర్చుకోకపోవడం విశేషం. ఇటీవల రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక తీర్పు రావడం కాంగ్రెస్ కన్నా, ఎస్పీ, బీఎస్పీల ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ వ్యతిరేకత ద్వారా కాంగ్రెస్ పూర్తిగా లబ్ధి పొందలేకపోయింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ వ్యతిరేకతతోపాటు, తమకున్న సామాజిక పునాది ద్వారా గెలువాలని ఎస్పీ, బీఎస్పీ భావిస్తున్నాయి. అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఎనభై లోక్‌సభ స్థానాలున్నాయి. అత్యంత బలమైన పార్టీలు ఎస్పీ, బీఎస్పీ ఏకతాటిపైకి రావడం విశేష పరిణామం. ఇదే సందర్భంలో ఒడిశా ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ కూడా తాము బీజేపీ, కాంగ్రెస్ ల నేతృత్వంలోని ఏ కూటమిలో చేరబోమని స్పష్టం చేశారు. ఒడిశాలో 21 లోక్‌సభ స్థానాలున్నాయి. మరో తూర్పు రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌లో 42 లోక్‌సభ స్థానాలున్నాయి. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ కూడా ఈ రెండు జాతీయ పార్టీల పట్ల విముఖంగా ఉన్నారు. టీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు యత్నాల కోసం చేపట్టిన యాత్రలో తూర్పు ప్రాంత రాష్ట్రాలనే ఎంచుకోవడం గమనార్హం.

ఎస్పీ, బీఎస్పీ ఏకతాటిపై నిలుస్తే అల్ప సంఖ్యాకవర్గాలు ఈ కూటమివైపు మొగ్గవచ్చు. ఈ రెండు పక్షాలు ఏకమైన నేపథ్యంలో కాంగ్రెస్ వెంట ఉండే కొద్ది పాటి సంప్రదాయ ఓటు బ్యాంక్ వ్యూహాత్మకంగా బీజేపీ వైపు మొగ్గితే ఆ పార్టీకి లాభం. కాంగ్రెస్ విడిగా పోటీ చేయడం వల్ల తమకు పడని ఓట్లు చీలిపోతాయని ఎస్పీ, బీఎస్పీ కూటమి భావించవచ్చు. రాజకీయాల్లో కులాల లెక్కలు కొంతవరకే పనిచేస్తాయి. ప్రజానుకూలమైన పథకాలతో, విలువలతో కూడిన రాజకీయాలతో ఎన్నికలకు దిగడం దీర్ఘకాలికంగా ఉత్తమమైన పద్ధతి.

ఉత్తరప్రదేశ్‌లోని ఎనభై లోక్‌సభ స్థానాల్లో ఎస్పీ, బీఎస్పీ చెరి 38 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. మిగిలిన నాలుగు స్థానాల్లో రెండు అజిత్ సింగ్ నేతృత్వంలోని రాష్ట్రీయ్ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డీ)కు వదిలిపెట్టాయి. సోనియా గాంధీ, రాహుల్ పోటీ చేసే రాయ్‌బరేలీ, అమేథీ స్థానాలను కాంగ్రెస్‌కు వదిలేసి పోటీ పెట్టకూడదని నిర్ణయించాయి. కాంగ్రెస్‌కు ఆ రెండు స్థానాలను మర్యాద కోసం వదిలిపెట్టాయే తప్ప పొత్తు పెట్టుకొని కాదు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే కొరివితో తల గోక్కున్నట్టనే అభిప్రాయం ఎస్పీ, బీఎస్పీలకు ఉన్నది. కాంగ్రెస్‌తో యూపీ వరకు పొత్తు పెట్టుకున్నా, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమిలో భాగమైపోతాయి. జాతీయ స్థాయిలో ప్రధాని పదవి కోసం మోదీకి, రాహుల్ గాంధీకి మధ్య పోటీగా కనిపిస్తుంది. అంతే తప్ప తమ బలం ఆధారంగా పోటీ పడుతున్నట్టు కనిపించదు. రాహుల్‌గాంధీని నెత్తిన మోయడం వల్ల నష్టమే తప్ప అదనపు ప్రయోజనం ఏమీ లేదు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో 21 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ ఇంకా అదే భ్రమలో ఉన్నది. ఈసారి ఎంత కాదన్నా కనీసం 25 సీట్లు అడుగవచ్చు. కాంగ్రెస్ నాయకత్వం యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు కేటాయించే వరకు అఖిలేశ్ ను ఇబ్బంది పెట్టింది. ఈ అనుభవం మూలంగానే కాంగ్రెస్‌ను దూరంగా పెట్టాయి. యూపీ అంతటా విస్తరించి ఉన్న ఎస్పీ, బీఎస్పీ చెరి సగం సీట్లు పంచుకోవడమంటే, చెరి సగం సీట్లు వదులుకోవడం. క్షేత్రస్థాయిలో ఈ రెండు పార్టీల కార్యకర్తలు కలిసిపోవడం, ఓటు బ్యాంక్ బదిలీ కావడం నాయకులు పొత్తు పెట్టుకున్నంత సులభం కాదు. అందుకే అజిత్‌సింగ్‌తో కనీసం చర్చలు జరుపకుండా రెండు సీట్లు వదిలిపెట్టాయి.

అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఏ ఒక్క పార్టీ ఒంటరిగా అధికారానికి రావడం కష్టతరం. కొంతకాలం సంకీర్ణ ప్రభుత్వాలే తప్ప ఏక పార్టీ పాలన జరుగలేదు. అయితే కొన్ని అసాధారణ పరిస్థితుల్లో మాత్రం ఒక్కోసారి ఒక్కో పార్టీకి ప్రజలు మెజార్టీని అందించారు. గత లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీ తెచ్చుకోవడం అసాధారణమైన ప్రజాతీర్పుగా చెప్పవచ్చు. మోదీ ప్రభంజనంతో పాటు, కొన్ని సమీకరణాలు కలిసివచ్చాయి. గతంలో ఒకసారి అఖిలేశ్, మరోసారి మాయావతి అసెంబ్లీలో ఒంటరిగా మెజార్టీ స్థానాలు సాధించి అధికారం చేపట్టారు. ఒక దశలో అఖిలేశ్‌ను దెబ్బకొట్టాలనే భావనతో, మరో సందర్భంలో మాయావతిని బలహీనపరుచాలనే ఉద్దేశంతో ఇతర సామాజికవర్గాలు కేంద్రీకృతమైన ఫలితాలవి. ప్రజలు కులాలకు అతీతంగా ఓటేసిన అనుకూలాంశం కూడా ఈ ఫలితాల్లో దాగి ఉన్నది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని కాంగ్రెస్ 21, ఆర్ఎల్‌డీ ఆరు స్థానాలు గెలుచుకున్నాయి. అల్ప సంఖ్యాకవర్గాలు కొన్ని స్థానాల్లో కాంగ్రెస్‌కు ఓటేసిన అసాధారణ సందర్భంలో లభించిన ఫలితమిది. దీన్ని కాంగ్రెస్‌కు బలమైన పునాది ఉన్నట్టు చెప్పలేం. ఎస్పీ, బీఎస్పీ ఏకతాటిపై నిలుస్తే అల్ప సంఖ్యాకవర్గాలు ఈ కూటమివైపు మొగ్గవచ్చు. ఈ రెండు పక్షాలు ఏకమైన నేపథ్యంలో కాంగ్రెస్ వెంట ఉండే కొద్ది పాటి సంప్రదాయ ఓటు బ్యాంక్ వ్యూహాత్మకంగా బీజేపీ వైపు మొగ్గితే ఆ పార్టీకి లాభం. కాంగ్రెస్ విడిగా పోటీ చేయడం వల్ల తమకు పడని ఓట్లు చీలిపోతాయని ఎస్పీ, బీఎస్పీ కూటమి భావించవచ్చు. రాజకీయాల్లో కులాల లెక్కలు కొంతవరకే పనిచేస్తాయి. ప్రజానుకూలమైన పథకాలతో, విలువలతో కూడిన రాజకీయాలతో ఎన్నికలకు దిగడం దీర్ఘకాలికంగా ఉత్తమమైన పద్ధతి. లోక్‌సభ ఎన్నికల నాటికి ఇటువంటి ప్రత్యామ్నాయ అజెండాతో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పడటం అభిలషణీయం.

జనగళం

సంక్రాంతి



గ్రహగతుల్లోని సంక్రమణ మార్పే మన మకర సంక్రాంతి పండుగ
అదే అదే ఉత్తరాయణపు పుణ్యకాలపు పండుగ
వేకువనే బుడబుక్కల అంబ పల్కు హరిహర శంభో హరిదాసుల పండుగ
అదే అదే చిన్నాపెద్దలు సంబురాలు ఒలకబోయు సంక్రాంత్రి పండుగ
వాకిట్లోని రథ ముగ్గుల్లో గొబ్బెమ్మలకు నవధాన్య పూల పూజ సంక్రాంతి పండుగ
అదే అదే గంగిరెద్దాటలు, శివసత్తులు సోది తెలుపు పండుగ.

– ఉప్పలోజు బ్రహ్మాచారి, 98489 17680

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118

వాణిజ్యం



డాక్టర్ బండారు రామకృష్ణ

రైతులకు, వినియోగదారులకు మేలు

రైతులకు, వినియోగదారులకు మధ్య ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కీలకపాత్రను పోషిస్తాయి. వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడించి వాటిని వినియోదారులకు అందజేయడంలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల పాత్ర ముఖ్యమైనది. రైతులు పండించిన పంటను కొని వాటిని శుద్ధిచేసి అనంతరం వాటిని వినియోగదారులకు అమ్మకం చేసే కంపెనీలనే ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు అంటారు.

వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణలో భాగంగా చరిత్రాత్మక పథకాలైన 'రైతు బంధు, రైతు బీమా'లకు నాందిపలికి 'తెలంగాణ మోడల్'కు నాంది పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల ఆదాయం పెంపు దిశగా కార్యాచరణకు పూనుకున్నది. ఆరుగాలాలు కష్టించి పండించిన పంటకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధర లభించక రైతు కుదేలవుతున్నాడు. అర్థం కాని సప్లై డిమాండ్ చక్రం కింద గిట్టుబాటు ధరలేక అన్నదాత నలిగిపోతున్నాడు. అందుకే ఇప్పుడు ఎవరూ ఊహించని విధంగా 'బ్రాండ్ తెలంగాణ' పేరిట 'ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల' స్థాపనకు ముందుకు వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా బ్రాండ్ తెలంగాణ పేరిట ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను విస్తరింపజేసి, రైతుల ఆదాయం పెంచే దిశగా అడుగులు వేస్తున్నది. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనికి మహిళా సంఘాలను భాగస్వామ్యులను చేయడం ద్వారా మహిళా సంఘాలను కూడా బలోపేతం చేయాలనే ఆలోచన అద్భుతమైనది. వాస్తవానికి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కొత్తేమీ కాదు. అవి ఇప్పటికే రాష్ట్రంలో నెలకొల్పబడ్డాయి. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా రైతులకు మార్కెటింగ్ అవకాశాలు పెరుగుతాయా? ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు, రైతుల ఆదాయానికి సంబంధం ఉన్నదా? అంటే అవుననే చెప్పాలి.

నిజానికి, రైతులకు, వినియోగదారులకు మధ్య ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కీలక పాత్రను పోషిస్తాయి. వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడించి వాటిని వినియోదారులకు అందజేయడంలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల పాత్ర ముఖ్యమైనది. రైతులు పండించిన పంటను కొని వాటిని శుద్ధిచేసి అనంతరం వాటిని వినియోగదారులకు అమ్మకం చేసే కంపెనీలనే ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు అంటారు. ఉదాహరణకు రైతుల నుంచి మామిడి పండ్లను కొని మామిడిరసం చేసి అమ్మడం, అలాగే రైతుల నుంచి టమాటాలు కొని టమాటో సాస్ తయారుచేసి అమ్మడం చేస్తారు. ఇలా వ్యవసాయ ఉత్పతులకు దేశ విదేశాల్లో మార్కెట్ కల్పించడంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలది ముఖ్య పాత్ర. అందుకే ప్రభుత్వాలు వివిధ రకాలైన సబ్సిడీల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంటాయి. అలాగే ఈ రంగంలోకి అడుగు పెట్టాలనుకునే ఔత్సాహిక వ్యవస్థాపకులకు అన్నిరకాలుగా ప్రోత్సాహకాలు ఇస్తుంటాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా 2017 నవంబర్‌లో ఢిల్లీ వేదికగా 'తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ విధాన పత్రం' రాబోయే ఐదేండ్లకు గాను ప్రకటించిది. రైతుల ఉత్పత్తిని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌కు అనుసంధానం చేసి తద్వారా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ 'ఫుడ్ ప్రాసెసింగ్ విధాన పత్రం'ను రూపకల్పన చేసింది. ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ ఉపాధి అవకాశాల ఆలంబనతో పాటు రైతులకు ఆదాయాన్ని పెంచడమే ఈ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రత్యేకత. ఇటీవల జలంధర్‌లో జరిగిన 106వ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ సైతం తన ప్రారంభోన్యాసంలో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశోధనలకు పెద్దపీట వేయాలని కోరడం వ్యవసాయపరంగా వెనుకబడిన మనదేశంలో ఆ రంగం ఆవశ్యకతను తెలియజేస్తున్నది. అందుకే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలోనికి 'బ్రాండ్ తెలంగాణ' ప్రవేశించాలనుకోవడం. తద్వారా రైతులను ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు అనుసంధానం చేసి వారి ఆదాయం పెంచడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకే లభ్యమయ్యేటట్లు చేయడం ఆహ్వానించదగ్గ నిర్ణయం.

వాస్తవ పరిస్థితులను గమనించినట్లయితే, రాష్ట్రంలో అధిక శాతం రైతులు తాము పండించిన పంటను ఇప్పటికీ సంప్రదాయ పద్ధతిలో అంటే వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా అమ్ముతున్నారు. ఇక వ్యవసాయ మార్కెట్లో మధ్యవర్తులు, దళారులు, ప్రైవేట్ ఏజెంట్లదే రాజ్యం. వారందరు సిండికేట్‌గా ఏర్పడి వివిధ కారణాలను చూపించి రైతుల నుంచి పంటను తక్కువ ధరకే కొనుగోలు చేసి తిరిగి రైతు నుంచి సేకరించిన పంటను ప్రాసెసింగ్ యూనిట్స్‌కు, ఎగుమతిదారులకు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కష్టపడిన పంటను పండించిన రైతు రోజురోజుకు కుదేలవుతుంటే, దళారులు, మధ్యవర్తులు మాత్రం కుబేరులవుతున్నారు. వాస్తవాలను గమనించిన కేంద్ర ప్రభుత్వం, 2016లో ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ–నామ్)కు నాంది పలికింది. దీనిద్వారా రైతు తాను పండించిన పంటను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దేశంలోని ఏ ఇతర మార్కెట్లో అయినా అమ్ముకునే అవకాశం ఏర్పడింది. ఫుడ్ ప్రాసెసర్ నేరుగా బిడ్డింగ్‌లో పాల్గొని రైతు నుంచే కొనే అవకాశం ఉన్నది. కానీ అలా జరుగడం లేదు. స్థానిక దళారులే రైతులకు దిక్కవుతున్నారు. సీజన్ వారీగా పండే పంటలను ప్రభుత్వమే వివిధ ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేస్తున్న, ముఖ్యంగా ఉద్యానవన పంటలపై ఆధారపడిన రైతులు మాత్రం దళారుల బెడదకు గురవుతున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో వ్యవసాయ, ఉద్యాన, పౌల్ట్రీ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'బ్రాండ్ తెలంగాణ' పేరిట 'ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల' స్థాపనకు ముందుకొచ్చిన ప్రభుత్వ నిర్ణయం అమలు జరిగితే గనుక, రాష్ట్రంలో ఉద్యోగ కల్పనకు తోడు రైతుల ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నది. ముఖ్యంగా రైతాంగాన్ని ఆయా ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్‌కు అనుసంధానం చేసి, డిమాండ్‌కు అనుగుణంగా పంటలను నిర్దేశించవచ్చు. అలాగే, మధ్యవర్తుల బెడద లేకపోవడంతో ఉత్పతుల ధర తగ్గి అది వినియోగదారుని మిగులుకు దారితీస్తుంది. ఇకపోతే, తెలంగాణ బ్రాండ్ పేరిట నాణ్యమైన, కల్తీ లేని వస్తువులను తయారుచేసి దేశీయ, విదేశీ మార్కెట్లలో తెలంగాణ బ్రాండ్‌ను పెంచుకోవచ్చు.

ఈ నిర్ణయం నిజంగా హర్షించదగినదే అయినా, దీని అమలుపై తొందరపాటు తగదు. అందుకే, దూరదృష్టి గల కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని మండలాలను ఎంచుకొని ముందుకు సాగాలనుకోవడం నిజంగా ఆహ్వానించదగ్గ విషయమే. ముందుగా, పరిశోధనలకు, అధ్యయనాలకు అవకాశం ఇవ్వాలి. వ్యవసాయం, ఉద్యాన పౌల్ట్రీ రంగాల్లో 'ఫుడ్ ప్రాసెసింగ్' అవకాశాలపై పూర్తిస్థాయి అధ్యయనం జరుపాలి. ఏ ఉత్పత్తులకు తెలంగాణ అనుకూలం, ఏ ఉత్పత్తులకు దేశీయ మార్కెట్ ఉన్నది, ఏ ఉత్పతులకు విదేశీ మార్కెట్ ఉంది ముఖ్యంగా, తెలంగాణ బ్రాండ్ ఉత్పత్తుల మీద వినియోగదారుల ఆకాంక్షలు ఏమిటీ అన్న కోణంలో శాస్త్రీయ పరిశోధనలు చేయాలి. ఆ తర్వాత, మహిళా సంఘాలకు ఆయా ప్రాంతాల్లో లభ్యమయ్యే పంటలను దృష్టిలో ఉంచుకొని శిక్షణ ఇవ్వాలి. అప్పుడే దశల వారీగా తొలి దశలో ఉద్యాన పంటల శుద్ధి పరిశ్రమలపై దృష్టి సాధించాలి. ఎందుకంటే ఉద్యాన ఉత్పతుల మార్కెట్ పరిధి విస్తృతమైనది. ఆ తర్వాత వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పరిశ్రమలపై దృష్టి సారించాలి. 'మైసూర్ శాండల్' బ్రాండ్ కర్ణాటక రాష్ట్రానికి ఎంత పేరు తెచ్చిందో అలాగే తెలంగాణ బ్రాండ్‌తో వచ్చే ఉత్పతులు కూడా తెలంగాణ రాష్ట్రానికి అంతే పేరు తెచ్చేవిధంగా కార్యాచరణకు పూనుకోవాలి. ఆ విధంగా బ్రాండ్ తెలంగాణ పేరిట ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను విస్తరింపజేసిన నాడు కేసీఆర్ కలలుగన్న బంగారు తెలంగాణ సిద్ధించినట్లే.

దూరదృష్టి గల కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని మండలాలను ఎంచుకొని ముందుకు సాగాలనుకోవడం నిజంగా ఆహ్వానించదగ్గ విషయమే. ముందుగా, పరిశోధనలకు, ఆధ్యయనాలకు అవకాశం ఇవ్వాలి. వ్యవసాయం, ఉద్యాన పౌల్ట్రీ రంగాల్లో 'ఫుడ్ ప్రాసెసింగ్' అవకాశాలపై పూర్తిస్థాయి అధ్యయనం జరుపాలి. ఏ ఉత్పత్తులకు తెలంగాణ అనుకూలం, ఏ ఉత్పత్తులకు దేశీయ మార్కెట్ ఉన్నది, ఏ ఉత్పతులకు విదేశీ మార్కెట్ ఉంది ముఖ్యంగా, తెలంగాణ బ్రాండ్ ఉత్పత్తుల మీద వినియోగదారుల ఆకాంక్షలు ఏమిటీ అన్న కోణంలో శాస్త్రీయ పరిశోధనలు చేయాలి.

(వ్యాసకర్త: వ్యవసాయ మార్కెట్‌పై యూజీసీ పోస్ట్ డాక్టొరల్, కామర్స్ విభాగం ఓయూ)

పల్లెలకు పూర్వ వైభవం

స్థానిక సంస్థలు



కడపత్రి ప్రకాశ్‌రావు

గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుకానిదే మనం తెచ్చుకున్న స్వాతంత్య్రానికి అర్థం ఉండదన్నారు మహాత్మా గాంధీ. దేశ భవిష్యత్తు గ్రామీణ ఆర్థిక పురోగమనంపై ఆధారపడి ఉందని చాలా సందర్భాల్లో ఉటంకించారు. దేశంలో పంచాయతీ రాజ్ చట్టం అమల్లోకి వచ్చి అరువై ఏండ్లు అవుతున్నా.. బాపు కలలుగన్న గ్రామ స్వరాజ్యం వైపు సమైక్య రాష్ట్రంలో అడుగులు పడలేదు. కానీ ఎన్నో వినూత్న, విప్లవాత్మక పథకాలకు అంకురార్పరణ చేసి యావత్తు దేశాన్ని ఆకర్షిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కల్వంకుట్ల చంద్రశేఖర్‌రావు మహాత్మా గాంధీ ఆశయాలకు ఊపిరిపోయడమే కాదు, గ్రామ స్వరాజ్య సాధన దిశగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను మొట్టమొదట రాజస్థాన్ రాష్ట్రంలోని 'నాగౌర్' జిల్లాలో 1959 అక్టోబర్ 2న ప్రవేశపెట్టారు. ఆ తదుపరి పంచాయతీరాజ్ వ్యవస్థను అమలుచేసిన రెండవ రాష్ట్రం మన సమైక్య ఆంధ్రప్రదేశ్. 1959 నవంబర్1న నాటి మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో అమలుకు శ్రీకారం చుట్టారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లోకి వచ్చి సుమారు అరువై ఏండ్లు అవుతున్నది. ఈ కాలగమనంలో పల్లె ప్రజల జీవన పరిస్థితులు మార్చేందుకు, పంచాయతీలను ఆర్థిక పరిపుష్టి చేసేందుకు, గ్రామ స్వరాజ్యం స్థాపించేందుకు వేసిన ఎన్నో కమిటీలు అనేక సూచనలు చేశాయి. ఆ మేరకు పలు చట్టాలు చేశారే తప్ప ఆచరణలో సదరు కమిటీల సూచనలను అమలు చేయలేకపోయారు. దీంతో పల్లె స్వరూపం మారకపోగా గ్రామాలు, పంచాయతీ వ్యవస్థలు నిర్వీర్యమవుతూ వచ్చాయి. కానీ ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టి యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్ మాత్రం తాను అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసే అంశంపై దృష్టిపెట్టారు. పల్లె ప్రజల కష్టాలు దూరం చేయడానికి, ఒక్కమాటలో చెప్పాలంటే సకల సమస్యలు తొలిగిపోవడానికి ప్రణాళికలు రచించారు. పథకాలు రూపొందించారు. పల్లె వృత్తులకు తిరిగి ప్రాణం పోయడానికి నీరే ప్రధాన వనరు అని గుర్తించిన కేసీఆర్ ఇందుకోసం 'మిషన్ కాకతీయ' పథకం కింద చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టులను నిర్మాణంచేస్తూ వివిధ లిఫ్టుల ద్వారా చెరువులను నింపేందుకు చేసిన ప్రణాళికలు ఇప్పటికే సత్ఫలితాలిస్తున్నాయి. ఇదే తరుణంలో నీలి విప్లవాన్ని తీసుకొచ్చి ఆ వృత్తిపై ఆధారపడిన వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. గొల్లకురుమలకు సబ్సిడీపై గొర్రెలను ఇచ్చి వారికి ఆర్థికంగా చేయూతనిస్తున్నారు. వ్యవసాయరంగానికి ఊతమిచ్చి అన్నదాతలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు వినూత్న అలోచనలతో ముందుకుసాగుతున్నారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు యావత్తు దేశాన్నే కాదు, ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయి. వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తున్నారు. ఇదే కోణంలో పంచాయతీలను పరిపుష్టి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కార్యచరణతో ముందుకు సాగుతున్నారు.

2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ పంచాయతీ వ్యవస్థలో సువర్ణ అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగానే పంచాయతీరాజ్ వ్యవస్థకు బలమైన పునాదులు వేసేందుకు, నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చింది. నిజానికి 1959లోనే పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లోకి వచ్చినా 1993–94 వరకు వాటికి రాజ్యాంగ పరంగా గుర్తింపు లేకుండాపోయింది. పంచాయతీలకు నిర్దిష్ట గడువులోపు ఎన్నికలు నిర్వహించకపోగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుత్తాధిపత్యం చెలాయించాయి. ఎన్నో ప్రతిబంధకాలు సృష్టించి స్థానిక సంస్థల ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చే ప్రయత్నాలు చేశాయి.

రాజీవ్‌గాంధీ హయాంలో 1989లో 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా ఈ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందలేక వీగిపోయింది. తిరిగి 1990 జూన్‌లో నాటి ప్రధాని వీపీ సింగ్ ఆధ్వర్యంలో నాటి కేంద్ర క్యాబినెట్ 73వ రాజ్యాంగ సవరణ బిల్లును సెప్టెంబర్ 1990లో లోక్‌సభకు సమర్పించినా నాటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా బిల్లు ఆమోదం పొందలేదు. 1991 జూన్‌లో పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించే లక్ష్యంతో 1991 సెప్టెంబర్‌లో ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు మెజార్టీ రాష్ట్రాలు తమ ఆమోదాన్ని తెలుపడంతో 1992లో 73వ రాజ్యాంగ సవరణ జరుగగా 1994 ఏప్రిల్ 1 నుంచి 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా 1994 వరకు నాటి సమైక్య రాష్ట్రంలో అమల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం–1964, మండల పరిషత్, జిల్లా పరిషత్తు, జిల్లా ప్రణాళిక, సమీక్ష మండలాల చట్టం–1986, స్థానిక సంస్థల ఎన్నికల సంస్కరణల చట్టం–1989 ఈ మూడు చట్టాల స్థానంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం1994ను అమల్లోకి తెచ్చారు. అయితే రాజ్యాంగపరంగా గుర్తింపు లభించినా పంచాయతీలను పరిపుష్టం చేయడం, ఆర్థికంగా చేయూతనివ్వడం, రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను పంచాయతీలకు కట్టబెట్టడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవం పోయడం వంటి అనేక అంశాల్లో నాటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం అమల్లోకి వచ్చినా పరిస్థితుల్లో పెద్ద మార్పు లేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 12,751 గ్రామాలుండగా ఇందులో 12,732 గ్రామాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. తెలంగాణ సర్కార్ తెచ్చిన కొత్త చట్టం ప్రకారమే ప్రస్తుతం ఏర్పడబోయే కొత్త పాలక వర్గాలు నడుచుకోవాల్సి ఉంటుంది. కొత్త చట్టంలో పంచాయతీ వ్యవస్థను పరిపుష్టం చేసేందుకు అనేక అధికారాలను కట్టబెట్టడమేకాదు, బాధ్యతలను విస్మరించిన వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం రూపొందించారు. ఇప్పటివరకు నామమాత్రంగా ఉన్న పంచాయతీ పాలకవర్గానికి పూర్తి అధికారాలను ఈ కొత్త చట్టం కట్టబెట్టింది. సర్పంచ్‌కు పూర్తి కార్యనిర్వహణ అధికారాలను ఇవ్వడమేకాదు, సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటుగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు కూడా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన బాధ్యతను చట్టంలో పొందుపరిచారు. సర్పంచ్ ప్రతి నెల పాలకవర్గ సమావేశం ఏర్పాటుచేయాలి. పంచాయతీ విస్తరణాధికారి ప్రతి మూడు నెలలకోసారి ప్రతి పంచాయతీని, జిల్లా పంచాయతీ అధికారి ప్రతి నెలలో కనీసం ఐదు పంచాయతీలను విధిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. అలాగే ప్రతి పంచాయతీలోనూ నాలుగురకాల స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. పారిశుధ్యం, డంపింగ్‌యార్డ్, వీధి దీపాల నిర్వహణ, మొక్కలు నాటడం వంటి అంశాలపై ఈ స్టాండింగ్ కమిటీలు పనిచేస్తాయి. లే ఔట్, భవన నిర్మాణ అనుమతులకు కూడా ఒక నిర్దిష్ట కాలాన్ని కొత్త చట్టం విధించింది. ఆర్థిక సంఘం నిధులతో పాటుగా పంచాయతీలకు బడ్జెట్‌లోనే నిధులు కేటాయించే విషయాన్ని కొత్త చట్టంలో పేర్కొన్నది.

కొత్త చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన ప్రతి పంచాయతీకి కనీసం రూ.5 లక్షలు ఏటా రాష్ట్ర బడ్జెట్ నుంచి అందే అవకాశం ఏర్పడనుంది. అంతేకాదు ఏడాదిలో రెండు సభలు మహిళలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమానికి సంబంధించి నిర్వహించాలి. అలాగే వరుసగా మూడు సార్లు గ్రామసభ నిర్వహించకపోతే సర్పంచ్‌ను విధుల నుంచి తొలిగించేలా చట్టంలో పొందుపరిచారు. గ్రామసభ నిర్వహణను వీడియో, ఫొటోలు తీసి సమర్పించాలని చట్టంలో పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం కొత్తగా ఎన్నికైనా సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఫిబ్రవరిలోనే కొత్త పంచాయతీరాజ్ చట్టం, పాలన, ప్రజలకు అందించాల్సిన సేవలపై శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు.

ఇలా ప్రతి విషయంలోనూ నిశిత పరిశీలన చేసి పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చట్టాన్ని అమల్లోకి తెస్తున్నారు. కొత్త పాలవకర్గాలు నూతన చట్టం ప్రకారం బాధ్యతాయుతంగా పనిచేస్తే పంచాయతీలకు కొత్త జవసత్వాలు వస్తాయి. పల్లెలు పరిశుభ్రతతో పాటుగా పచ్చదనంతో కళకళలాడుతాయి.

కొత్త చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన ప్రతి పంచాయతీకి కనీసం రూ.5 లక్షలు ఏటా రాష్ట్ర బడ్జెట్ నుంచి అందే అవకాశం ఏర్పడనుంది. అంతే కాదు ఏడాదిలో రెండు సభలు మహిళలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమానికి సంబంధించి నిర్వహించాలి. అలాగే వరుసగా మూడు సార్లు గ్రామసభ నిర్వహించకపోతే సర్పంచ్‌ను విధుల నుంచి తొలిగించేలా చట్టంలో పొందుపరిచారు.

(వ్యాసకర్త: నమస్తే తెలంగాణ, కరీంనగర్ ప్రధాన ప్రతినిధి)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078,
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.




సంస్కృతీ సంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పెద్ద చెరువు కట్టపై ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తెలంగాణ ఎస్పీఎఫ్ ఐజీ తేజ్‌దీప్‌కౌర్ కూడా రంగు రంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీఎఫ్ కమాండెంట్స్ పీఎస్ రావు, మాధవరావు, అడిషనల్ కమాండెంట్ దేవీదాస్, సచివాలయ భద్రత అధికారి త్రీనాథ్ పాల్గొన్నారు. - అమీన్‌పూర్



భద్రాద్రిలో వైభవంగా గోదాదేవి కల్యాణం



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం సన్నిధిలో గోదా రంగనాథుల కల్యాణం, సీతారాముల నిత్యకల్యాణం ఘనంగా జరిగింది. అనంతరం గోదా, రంగనాథుల ఉత్సవ మూర్తులను తిరువీధుల్లో ఊరేగించారు. భోగి, సంక్రాంతి నేపథ్యంలో భక్తుల రద్దీ కనిపించింది.
- భద్రాచలం, నమస్తే తెలంగాణ





కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాలలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకుడు

కన్నులపండువగా గోదా రంగనాథుల కల్యాణం

పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల

జమ్మికుంట: ధనుర్మాస ముగింపు ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో 'శ్రీ గోదా రంగనాథుల' కల్యాణం సోమవారం కమనీయంగా జరిగింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన కల్యాణోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. దేవాలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

గోవిందరావుపేట సర్పంచ్ ఏకగ్రీవం



గుగులోతు రజిత

కోనరావుపేట: రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలంలోని గోవిందరావుపేట తండా సర్పంచ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్థులంతా ఏకమై తండాలోని గ్రామ పంచాయతీ వద్ద సమావేశమయ్యారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహక నిధులతో తండాను అభివృద్ధి చేసుకోవచ్చున్న ఆలోచనతో సర్పంచ్‌గా గుగులోతు రజితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తండా వాసులు పేర్కొన్నారు.

బంధుగణం మధ్య ఆసక్తికర పోటీ

రసవత్తరంగా పంచాయతీ పోరు

ఇబ్రహీంపట్నం రూరల్: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పోటీ నెలకొన్నది. ఒకే కుటుంబంలోని వారు ప్రత్యర్థులుగా బరిలో నిలిచారు. దాయాదులు, దగ్గరి బంధువుల మధ్య పోటీ కనిపిస్తున్నది. అత్తా కోడళ్లు, వదినా మరదళ్లు, బావ బావమరుదులు, మామ అల్లుళ్లు, అన్నాదమ్ములు పోటీలో నిలుస్తున్నారు. గెలుపు కోసం ఎవరికి వారు అన్నట్టుగా దూసుకెళ్తున్నారు. ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతుండటంతో రసవత్తరంగా సాగుతున్నది. ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లిలో టీఆర్‌ఎస్ మద్దతుదారుగా ఎర్ర బాలకిషన్ పోటీచేస్తుండగా కాంగ్రెస్ మద్దతుదారుగా పెద్దనాన్న కుమారుడు ఎర్రజగన్ బరిలో ఉన్నారు. పోల్కంపల్లిలో సీపీఎం మద్దతుదారుగా కాంగ్రెస్ బలపర్చిన చెరుకూరి ఆండాలు, టీఆర్‌ఎస్ తరపున చెరుకూరి మంగ పోటీచేస్తుండగా వీరిద్దరు అక్కాచెల్లెళ్లు. మంచాల మండలం ఆంబోతు తండా గ్రామంలో ఆంబోతు రఘు టీఆర్‌ఎస్ మద్దతుదారుగా, ఆంబోతు రవి కాంగ్రెస్ మద్దతుదారుగా పోటీచేస్తుండటంతో వీరిద్దరు వరుసకు అన్నాదమ్ములు కావడంతో వీరిద్దరి మధ్య పోటీ తీవ్రంగా సాగుతున్నది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వు అయిన గ్రామాల్లో పోటీ నువ్వా.. నేనా అన్నట్టుగా సాగుతున్నది. మరికొన్నిచోట్ల కూడా బంధుగణం పోటీచేస్తున్న గ్రామాలున్నాయి.



ఎన్నికల నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

నామినేషన్ పత్రాల పరిశీలన

చిగురుమామిడి: రెండో విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల పర్వం ఆదివారం పూర్తి కావడంతో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు భారతి లకుపతినాయక్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నములుకనూర్ పరిధిలోని రామంచ, ముదిమాణిక్యం, సీతారాంపూర్, పీచుపల్లికి చెందిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న నామినేషన్లు వేసిన అభ్యర్థులతో మాట్లాడారు. అనంతరం చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది వివరాలను ఎంపీడీవో అనుమోజు కుమారస్వామిని అడిగి తెలుసుకున్నారు.



సింగూర్ ప్రాజెక్టు నుంచి దిగువకు వెళ్తున్న నీరు

సింగూర్ నుంచి నీటి విడుదల

పుల్కల్: సంగారెడ్డి జిల్లా సింగూర్ ప్రాజెక్టు నుంచి సోమవారం మంజీర బరాజ్‌లోకి 0.3 టీఎంసీల నీటిని వదిలారు. ఆరో నంబర్ గేట్‌ను మీటరున్నర పైకి ఎత్తి మంజీరలోకి నీటిని వదులుతున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, బీహెచ్ఈఎల్ పట్టణాలకు తాగునీటిని అందించేందుకు మంజీరలో నీటి లభ్యత లేకపోవడంతో సింగూర్ నుంచి వదిలారు. ప్రస్తుతం సింగూర్‌లో 513.370 మీటర్లకు 2.310 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

చిరుతల్ని చంపేస్తుండ్రు







మంచిర్యాల జిల్లా రంగంపేట శివారులో మృతి చెందిన చిరుత.. నిజామాబాద్ జిల్లా గుత్ప పరిధిలో లభించిన చిరుత కళేబరం.. అధికారుల అదుపులో అనుమానితులు

- బైక్ క్లచ్‌వైర్లు, విద్యుత్ తీగలు అమర్చి చంపుతున్న వేటగాళ్లు
- తాజాగా మంచిర్యాల, మాక్లూర్‌లో చిరుతల కళేబరాలు లభ్యం

మంచిర్యాల ప్రతినిధి, నమస్తే తెలంగాణ / మాక్లూర్: వేటగాళ్ల ఉచ్చుకు చిక్కుకొని చిరుతలు, పులులు చనిపోతున్నాయి. విద్యుత్ తీగలు, బైకు క్లచ్‌వైర్లు ఉచ్చుగా అమర్చి వన్యప్రాణులను వేటాడుతున్నారు. తాజాగా మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల్లో చిరుత కళేబరాలు కనిపించాయి. మంచిర్యాల జిల్లా రంగంపేట శివారు గుట్ట బోరు సమీపంలో చిరుత కళేబరాన్ని అటవీ సిబ్బంది సోమవారం కనుగొన్నారు. వేటగాళ్లు బైక్ క్లచ్‌వైరును చిన్న చెట్టుకు ఉచ్చుగా ఏర్పాటుచేశారని, ఆ ఉచ్చులో చిక్కుకున్న చిరుత తప్పించుకునే క్రమంలో మరో చెట్టుకు అడ్డుపడి ఉచ్చు బిగుసుకొని మృతిచెందిందని అధికారులు తెలిపారు. మూడురోజుల క్రితం చనిపోయినట్టు భావిస్తున్నామని, దాని వయసు నాలుగేండ్లు ఉంటుందని చెప్పారు. జన్నారం నుంచి డాగ్‌స్క్వాడ్ రప్పించి వేటగాళ్లను పట్టుకొనేందుకు చర్యలు తీసుకొంటున్నట్టు ఎఫ్ఆర్వో నాగావత్ స్వామి తెలిపారు. పులుల్ని చంపి వాటి చర్మం, గోర్లను స్మగ్లర్లు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది వేటగాళ్లను చూసీచూడనట్టు వదిలేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆహారం, నీరు వెదుక్కొంటూ చిరుతలు, పెద్ద పులులు మహారాష్ట్ర నుంచి మంచిర్యాల వైపునకు తరలివస్తున్నాయి. గత జంతు గణనలో ఆరు పులులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కాగా, రెండేండ్లుగా ఈ ప్రాంతంలో మూడు చిరుతలు, రెండు పెద్దపులులు హతమయ్యాయి. ఇలాఉండగా, చిరుత చనిపోయిన వార్తను తెలుసుకొనేందుకు ప్రయత్నించిన మీడియా ప్రతినిధులకు అటవీ అధికారులు అందుబాటులో లేకుండా పోయారు.

7 పులిగోర్లు, 4 దంతాలు స్వాధీనం

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ గుత్ప బీట్ పరిధిలోని మామిడిపల్లి అటవీ సెక్షన్‌లో అటవీ సిబ్బంది చిరుత కళేబరాన్ని స్వాధీనం చేసుకొన్నారు. సోమవారం డాగ్ స్క్వాడ్‌తో గాలింపు చర్యలు చేపట్టి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొన్నారు. ఈనెల 4న సదానంద్‌రెడ్డి మామిడితోట ఫెన్సింగ్ వైర్‌కు చిక్కుకొని చిరుత తప్పించుకొన్నది. అప్పటినుంచి అటవీ సిబ్బంది చిరుత కోసం గాలిస్తున్నారు. ఆదివా రం సదానంద్‌రెడ్డి పశువుల కాపరి విజయ్‌కుమార్ చిరుత కళేబరాన్ని చూసినట్టు అటవీ సిబ్బందికి సమాచారమిచ్చాడు. రంగంలోకి దిగిన అధికారులు ఆదిలాబాద్ జిల్లా జన్నారం నుంచి డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి సోమవారం తీవ్రంగా గాలించారు. మామిడితోట సూపర్‌వైజర్ రవినాయక్ వద్దకు స్నిఫర్ డాగ్స్ వెళ్లడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. చిరుతను తానే ఉచ్చు బిగించి చంపినట్టు ఒప్పుకొన్నాడు. రవినాయక్ ఇచ్చిన సమాచారం మేరకు నూనావత్ నరేందర్, విజయ్‌కుమార్, మోతీవార్ తులసీరాంను అదుపులో తీసుకొని ఏడు గోర్లు, నాలుగు దంతాలు స్వాధీనం చేసుకొన్నారు.

దశాబ్దాలుగా 'రుద్ర' కుటుంబీకులదే పాలన

- జూబ్లినగర్ సర్పంచ్‌గా రుద్ర భారతి ఏకగ్రీవ ఎన్నిక
- ఇదివరకు సర్పంచ్‌లుగా కొనసాగిన ఆమె భర్త, అత్తామామలు

కరీంనగర్ రూరల్: కరీంనగర్‌రూరల్ మండలం జూబ్లినగర్ గ్రామ సర్పంచ్‌గా రుద్ర కుటుంబ సభ్యులు దశాబ్దాలుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 1979లో ఎలబోతారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జూబ్లినగర్ గ్రామం 1980లో ప్రత్యేక పంచాయతీగా ఏర్పడింది. అదే సంవత్సరం మొట్టమొదటిసారి జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌గా రుద్ర విశ్వనాథం ఎన్నికయ్యారు. 1980నుంచి పదేండ్లపాటు ఆయన సర్పంచ్‌గా కొనసాగారు. 1991లో జరిగిన ఎన్నికల్లో రుద్ర విశ్వనాథం సతీమణి సుభద్ర సర్పంచ్‌గా ఎన్నికై.. 2001 వరకు రెండు పర్యాయాలు సర్పంచ్‌గా కొనసాగారు. రుద్ర విశ్వనాథం కుమారుడు రుద్ర రాము 2001లో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2001 నుంచి రెండు పర్యాయాలు ఆయన సర్పంచ్ గా పని చేశారు. 2013లో రిజర్వేషన్ అనుకూలించక పోవడంతో వారికి దక్కలేదు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో రుద్ర రాము భార్య భారతి నామినేషన్ వేశారు.



తాజాగా జూబ్లినగర్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రుద్ర భారతి... చిత్రంలో ఇదివరకు సర్పంచ్‌లుగా పనిచేసిన ఆమె భర్త, అత్తామామ

ఈమెతోపాటు నామినేషన్ వేసిన మరో ఇద్దరు ఉపసంహరించుకోవడంతో భారతి ఎన్నిక ఏకగ్రీవమైంది.



కామారెడ్డి జిల్లా పిట్లం మండలానికి చెందిన వారిని టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్



టీఆర్‌ఎస్‌లో చేరిన నర్వ మండలానికి చెందిన నాయకులతో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

గులాబీ పార్టీలోకి వలసల జోరు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ: టీఆర్‌ఎస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. సోమవారం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో గులాబీ గూటికి చేరారు. సూర్యాపేట జిల్లా నాగారం మండల కాంగ్రెస్‌కు చెందిన 160 మంది, రామారానికి చెందిన 200 మంది మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సమక్షంలో, నేరేడుచర్ల, హుజూర్‌నగర్, పాలకవీడు మండలాలకు చెందిన 300 మంది టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో, కోదాడ నియోజకవర్గానికి చెందిన 100 మంది ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో, నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేటతండాకు చెందిన 400 మంది, మాడ్గులపల్లి మండలం చిరుమర్తికి చెందిన 50మంది మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో, డిండి మండలం గోనబోయినపల్లికి చెందిన 150 కుటుంబాల వారు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ-జీ గ్రామానికి చెందిన పలువురు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ సమక్షంలో, కామారెడ్డి జిల్లా పిట్లం మండలానికి చెందిన పలువురు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో, ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాజుపాలెం, ఇమాంనగర్ గ్రామాలకు చెందిన 250 కుటుంబాల వారు వైరా ఎమ్మెల్యే రాములునాయక్ సమక్షంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన 100 కుటుంబాల వారు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో, మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్, మాగనూరు, నర్వ మండలాలకు చెందిన 300 మంది ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లికి చెందిన 300 మంది హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ సమక్షంలో గులాబీగూటికి చేరారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నర్సప్పగూడకు చెందిన 20 మంది, కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన పలువురు షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన 300 మంది చేవెళ్ల ఎంపీపీ బాలరాజు, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి సమక్షంలో, ఆలూరు గ్రామానికి చెందిన పలువురు ఎంపీటీసీ శ్రీశైలం సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు.



టీఆర్‌ఎస్‌లో చేరిన ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కొత్తగూడ(జీ) గ్రామానికి చెందిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్



టీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డికి గులాబీ కండువా కప్పుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్



వనపర్తిలో ఎమ్మెల్యే సింగిరెడ్డి నివాసంలో గంగిరెద్దును పూజించి దాన్ని ఆడించేవారిని సన్మానిస్తున్న నిరంజన్‌రెడ్డి

ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగాలి

వనపర్తి ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆకాంక్ష

వనపర్తి అర్బన్: ప్రజలందరూ సుఖసంతోషాలతో తులతూగాలని వనపర్తి ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కుటుంబసభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి భోగి పండుగను జరుపుకొన్నారు. గంగిరెద్దుల వారు ఎమ్మెల్యే ఇంటికి వచ్చి విన్యాసాలు చేయించారు. వారిని ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో సత్కరించారు.



నాగర్‌కర్నూల్ జిల్లా అప్పాజిపల్లిలో నిర్వహించిన లక్ష్మీనరసింహస్వామి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తదితరులు

అప్పాజిపల్లిలో ఘనంగా కల్యాణోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

తిమ్మాజిపేట: నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోని అప్పాజిపల్లి గ్రామంలో లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. సోమవారం భోగి సందర్భంగా గ్రామంలోని నర్సన్నగుట్టపై వెలిసిన లక్ష్మినరసింహస్వామి కల్యాణంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలమంది భక్తులు కల్యాణాన్ని తిలకించారు.

వేటగాళ్ల ఉచ్చులో గొర్రెల కాపరి

- అడవిపందుల కోసం అమర్చిన తీగలు..
- రెండు కండ్లు కోల్పోయిన బాధితుడు



గాయపడిన రాజేందర్

వీణవంక: వన్యప్రాణుల కోసం వేటగాళ్లు వేసిన ఉచ్చులో పడి ఓ వ్యక్తి రెండు కండ్లను కోల్పోగా, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కరీం నగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బేతిగల్‌కు చెందిన బైకాని రాజేందర్(34) గొర్రెల కాపరి. ఆదివారం గొర్రెలను మేపడానికి లొట్టగుట్ట పరిసర ప్రాంతాలకు వెళ్లాడు. సాయంత్రంవేళ గొర్రెలను ఇంటి వద్దకు తోలుకపోయాడు. అక్కడే తన దుస్తులు మరిచిపోవడంతో తిరిగి లొట్టగుట్ట వద్దకు వచ్చాడు. అప్పటికే చీకటి కావడంతో వేటగాళ్లు అమర్చిన కరెంట్‌తీగలు అతనికి కనబడలేదు. దీంతో తీగలు కాళ్లకు తగిలి కాళ్లు, కండ్లు, ముక్కుపై తీవ్ర గాయాలయ్యాయి. స్పృహ కోల్పోయిన అతడిని వేటగాళ్లు గమనించి ఘటనా స్థలం నుంచి 200 మీటర్ల దూరంలో రోడ్డు పక్కన పడేశారు. రాత్రంతా అక్కడే ఉండిపోయాడు. సోమవారం ఉదయం ఓ వ్యక్తి పొలంవద్దకు వెళ్తుండగా దారిలోపడి ఉన్న రాజేందర్‌ను గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని చికిత్స కోసం రాజేందర్‌ను హన్మకొండ దవాఖానకు తరలించారు. వన్యప్రాణుల వేట కోసం ఉచ్చు బిగించిన వీణవంకకు చెందిన పల్లకొండ అనిల్(25), మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

ఏటీఎం కేంద్రంలో వృద్ధుడిని ఏమార్చి..

నాలుగు రోజులుగా విడుతల వారీగా రూ.లక్షన్నర టోకరా

బీబీపేట్ (దోమకొండ): ఎస్‌బీఐ ఏటీఎంకు డబ్బుల కోసం వచ్చిన వృద్ధుడి ఏటీఎం కార్డు మార్చి విడతల వారీగా రూ.లక్షన్నర టోకరా వేసిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. కామారెడ్డిజిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన పోగుల నర్సింహులు (50) డబ్బుల కోసం ఈ నెల 11న దోమకొండలోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రానికి వచ్చాడు. డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నించగా రాకపోవడంతే అక్కడ ఉన్న ఓ వ్యక్తికి ఏటీఎం కార్డు పిన్ నంబర్ ఇచ్చి డబ్బులు తీసి ఇవాల్సిందిగా కోరాడు. అతను ప్రయత్నించినట్టు నటించి డబ్బులు రావడం లేదని చెప్పి వృద్ధుడి ఏటీఎం కార్డును మార్చాడు. ఆ రోజు నుంచి నర్సింహులు ఖాతా నుంచి దాదాపు రూ.1,40,500 విత్‌డ్రా అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందేలపై టాస్క్‌ఫోర్స్ దాడి

11 మంది అరెస్టు, నగదు స్వాధీనం

నిజామాబాద్ క్రైం: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామశివారులో కోడి పందేలు ఆడుతున్న 11 మందిని పోలీసులు అదపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి 8 సెల్‌ఫోన్లు,10 కోళ్లు, రూ.49,590 నగదు, 21 కత్తులు స్వాధీనం చేసుకున్నారు. పందెం ఆడుతున్న 11 మందిని డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, కత్తులు

నమస్తే తెలంగాణ
జీవనరేఖ
[హైదరాబాద్]
మంగళవారం 15 జనవరి 2019

బొడ్డుతాడు వృథా చేయొద్దు!

కాన్పు కాగానే బొడ్డుతాడును కత్తిరించి పారేస్తుంటారు. కానీ అలా చేయొద్దు అంటున్నారు నిపుణులు. దాంట్లో విలువైన మూల కణాలు ఉంటాయట. వాటినే 'హెమటోపాయినిక్ సెల్స్' అంటారు. ఇంతకు వాటితో ఏం చేస్తారో తెలుసుకుందామా?



హెమటోపాయినిక్ కణాలే ఇప్పుడు ఆధునిక వైద్య పరిశోధనలకు, చికిత్సలకు మూల వస్తువులుగా మారాయి. బిడ్డ శరీరానికి చెందిన ఏ అవయవాన్ని అయినా పునరుత్పత్తి చేయొచ్చు. ఉదాహరణకు ఏదైనా అవయవం వ్యాధివల్ల చెడిపోతే ఆ శరీర భాగాల్లోకి మూల కణాలను ప్రవేశపెడితే తిరిగి అక్కడ నూతన కణాలు ఏర్పడుతాయి. అంతేకాదు వ్యాధిని కూడా నయం చేస్తాయి. ఒకసారి వీటిని భద్రపరిస్తే షుగర్, బీపీ, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి కూడా తప్పించుకోవచ్చు. బట్టతల, వినికిడి సమస్యలు, గుండెజబ్బులు, పెద్ద పేగు సమస్యలు, రక్త నాళాల సమస్యలు, జ్ఞాపక శక్తి, మెదడు గాయాలు, అల్జీమర్స్, కాలేయ వ్యాధులు, కండరాల సమస్యలు, పార్కిన్ సన్స్ వ్యాధి, వెన్నెముక గాయాలు, పక్షవాతం వంటి 80 రకాల వ్యాధులకు చికిత్స అందించవచ్చు. మానవ శరీరంలో 200 రకాల కణాలు, అవయవాలు, వ్యవస్థలను మళ్లీ పునరుజ్జీవింప చేయటమేగాక ఒక్కో మూలకణం ఎర్ర రక్త కణంగా, నాడీ కణంగా, కండరాల కణంగా విడిపోగలుగుతుంది. కాబట్టి ఈ విషయం తెలియక మొదటిబిడ్డ సమయంలో మూల కణాలను సేకరించనివారు రెండో కాన్పులోనైనా సేకరించి భద్రపరిస్తే అవే రెండో బిడ్డతోబాటు మొదటి బిడ్డకూ ఉపయోగపడతాయి.

ఆ సమస్య.. ఎమెనోరియా


మీకు తెలుసా

జీవనశైలి కారణంగా చాలా మందికి సకాలంలో నెలసరి రాదు. ఎవరికీ చెప్పుకోలేరు. ఎందుకు అలా జరుగుతుంది? అసలీ సమస్య ఏంటి? ఎలాంటి చికిత్స చేసుకోవాలనే విషయాలు తెలియనివాళ్లు కూడా ఉన్నారు. అవేంటో తెలుసుకుంటే పరిష్కారం కూడా దొరుకుతుంది.

సకాలంలో నెలసరి సమస్యలు రాకపోవడాన్ని 'ఎమెనోరియా' అంటారు. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి అని చెప్తున్నారు నిపుణులు. మెదడులోని పిట్యూటరీ గ్రంథి పనితీరు తగిన విధంగా లేకపోవటం.. ఇతర మానసిక సమస్యలు దీనికి కారణం అవుతాయి. హార్మోన్‌ల అసమతుల్యత, పోషకాహార లోపం, గర్భనిరోధక మాత్రల మితిమీరిన వినియోగం, జన్యు లోపాలు కూడా ఈ సమస్యకు కారణం అవుతున్నాయి. కాబట్టి ఇకపై నిర్లక్ష్యం చేయకుండా నెలసరి తేదీల్లో విపరీత మార్పులు, 2 నెలలకోసారి రావటం, నెలల తరబడి రాకపోవటం, గర్భధారణ జరుగకుండా సుమారుగా 4 నెలలపాటు వంటి సమస్యలు ఉంటే గైనకాలజిస్ట్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి. ఈ సమస్యను ప్రాథమిక స్థాయిలోనే అరికట్టకపోతే లేటుగా పిల్లలు కలగడం, సంతానలేమి వంటి సమస్యలకు దారితీయొచ్చు.


ఉదయాన్నే నీళ్లెందుకు తాగాలి?


ప్రయోజనం

ఆరోగ్యం విషయంలో తాగు నీరు పాత్ర చాలా ముఖ్యమైంది. వాహనం నడువాలంటే ఇంధనం ఎంత అవసరమో మనిషి శరీరం పనిచేయాలంటే నీరూ అంతే అవసరం. అందునా పరిగడుపున నీళ్లు తాగటం మరింత మేలు చేస్తుంది. అవేంటంటే..

- ఉదయం లేచిన వెంటనే మంచినీళ్లు తాగితే మల విసర్జన సులభంగా జరుగుతుంది.
- పరిగడుపున నీళ్లు తాగటం వల్ల ఒంట్లో పేరుకుపోయిన వ్యర్థాలు ఏ రోజుకారోజు బయటికి వెళ్లిపోతాయి.
- పెద్ద పేగు శుభ్ర పడి ఆహారంలోని పోషకాలను మరింత మెరుగ్గా స్వీకరిస్తుంది.
- రక్త వృద్ధి, శుద్ధి జరిగేందుకు ఉదయం తాగే నీరు ఉపయోగపడుతుంది.
- కండరాలు బలపడి, చక్కగా పెరిగేందుకు తగినంత నీరు తాగటం అవసరం.
- జీవక్రియల పనితీరు సగటున 24 శాతం మేర పెరుగుతుంది.
- బరువు తగ్గే అవకాశాలు చాలా వరకు ఉన్నాయి.
- చర్మం సహజంగా, తగినంత తేమతో, మృదువుగా మారుతుంది.
- మూత్ర సంబంధిత ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. వచ్చినా వెంటనే తగ్గుతాయి.
- ఆకలి, జీర్ణశక్తి పెరుగుతాయి.

జలుబుతో భయపెట్టే.. బ్రాంకైటిస్



చలికాలం లేకుండా జలుబు ఉండొచ్చేమోగానీ.. జలుబు లేని చలికాలం ఉండదు. జలుబు సాధారణమే అని చాలా మంది లైట్‌గా తీసుకుంటారు. కానీ.. అది వేరే ఇతర వ్యాధులను ప్రేరేపిస్తుంది. ప్రమాదకరమైన అలాంటి వ్యాధుల్లో బ్రాంకైటిస్ ఒకటి. ఇది తీవ్రమైతే శ్వాసనాళాలు.. ఊపిరితిత్తులపై కూడా ప్రభావం చూపిస్తుంది.

జలుబు మామూలుగానే వస్తుంది. కానీ ఊరికే పోదు. రకరకాల వ్యాధులకు కారణం అవుతుంది. ఒక్కోసారి నెలల తరబడి కూడా ఉంటుంది. జలుబు పోయి దగ్గు వస్తుంది. దగ్గుతో పాటు వేరే ఇతర సమస్యలూ వస్తాయి. మనం ఏం చేస్తాం? ఏదో ఒక మందు బిళ్ల వేసుకొని తగ్గించుకోవాలనుకుంటాం. కానీ అది తగ్గదు. తగ్గట్లేదని యాంటీ బయాటిక్స్ ప్రయత్నిస్తాం. అయినా ఫలితం ఉండదు. సమస్య మాత్రం తీవ్రమవుతూనే ఉంటుంది. అది అలాగే కొనసాగితే శ్వాస నాళాల్లో ఇన్ఫెక్షన్లు ఏర్పడుతాయి. ఊపిరితిత్తులను దెబ్బతీస్తాయి. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

బ్రాంకైటిస్ అంటే?

జలుబు ద్వారా ఏర్పడిన ఇన్ఫెక్షన్ల వల్ల శ్వాసనాళాల్లో వాపు వస్తుంది. దీనినే బ్రాంకైటిస్ అంటారు. మనం తీసుకున్న గాలి వాయునాళం ద్వారా ప్రయాణించి, రెండు ఊపిరితిత్తులలోకి రెండు శ్వాసనాళాల గుండా చేరుకుంటుంది. ఈ శ్వాసనాళాలు చిన్న శ్వాసనాళికల ద్వారా ఊపిరితిత్తులంతటికీ గాలిని పంపిస్తాయి. కొన్ని రకాల కారణాల వల్ల శ్వాసనాళాల్లో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) ఏర్పడుతుంది. శ్వాసనాళాలు ఎర్రగా వాచిపోతాయి. వాటి లోపలి భాగం ఇరుకుగా మారుతుంది. శ్వాసనాళం కుంచించుకుపోయే ప్రమాదమూ ఉంది. గాలి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడి, శ్వాసప్రక్రియ సజావుగా జరుగదు. శ్వాసనాళపు గోడ, లేదా లోపలి కండరం మందం పెరుగడం వల్ల గాని, కండరం కుంచించుకుపోవడం వల్ల గాని ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది.

శ్వాసనాళానికి వాపు వస్తే?

శ్వాసనాళం వాచిపోవడం వల్ల దాని నుంచి కళ్లె ఏర్పడుతుంది. అందువల్ల దగ్గుతో బాధపడతారు. ఒక్కోసారి ఊపిరి కూడా ఆడదు. విపరీతంగా ఆయాసం వస్తుంది. వేగంగా నడిచినా, శారీరక శ్రమ చేసినా ఆయాసం ఎక్కువ అవుతుంది. చిన్న చిన్న పనులు చేస్తేనే ఆయాసం ఎక్కువగా వస్తుందంటే సమస్య తీవ్రస్థాయిలో ఉన్నట్టు భావించాలి. ఒక్కోసారి ఇది రెండు మూడు నెలలు కూడా ఉంటుంది. కొందరిలో అయితే సంవత్సరం కూడా ఉంటుంది. అలా ఉంటే దానిని క్రానిక్ బ్రాంకైటిస్ అంటారు. ఈ రకమైన సమస్య ఉంటే శ్వాస తీసుకునేటప్పుడు శబ్దం వస్తుంది. అవి పిల్లి కూతల మాదిరిగా ఉంటాయి. ఉదయం.. మధ్య రాత్రి సమయాల్లో ఇవి ఎక్కువగా ఉంటాయి.



కారణాలు?

బ్రాంకైటిస్ రావడానికి బాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్లన్లు కారణమైతే సమస్య స్వల్పకాలికంగా ఉంటుంది. అలర్జీ వల్ల బ్రాంకైటిస్ వస్తే దీర్ఘకాలం వేధిస్తుంది. పుప్పొడి, డస్ట్ మైట్స్, పెంపుడు జంతువుల వెంట్రుకల లాంటివి అలర్జీ కారక పదార్థాలు. ఇక దుమ్ము, ధూళి, పొగతాగడం, సువాసనలు, చల్లగాలి, వ్యాయామం లాంటివి బ్రాంకైటిస్‌ను ప్రేరేపిస్తాయి. కొందరికి తలస్నానం చేస్తే కూడా తుమ్ములు మొదలై అలర్జీ ప్రారంభమవుతుంది. పొగతాగడం వల్ల కేవలం శ్వాసవ్యవస్థలోని కింది భాగం ప్రభావితం అవుతుంది. దీనివల్ల 40 ఏళ్ల తరువాత సమస్యలు మొదలవుతాయి.

యాంటీ బయాటిక్స్‌తో జాగ్రత్త

అన్ని రకాల బ్రాంకైటిస్‌లకు యాంటి బయాటిక్స్ వాడకూడదు. కేవలం బాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చే బ్రాంకైటిస్‌కు మాత్రమే యాంటి బయాటిక్స్ వాడాలి. వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చే బ్రాంకైటిస్‌కు ఇవి పనిచేయవు. వీటికి యాంటి హిస్టమిన్స్, డీకంజెస్టెంట్స్ లాంటి మందులు ఉపశమనం కలిగిస్తాయి. దగ్గుకు దగ్గు సిరప్‌లు బాగా పనిచేస్తాయి. వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చే బ్రాంకైటిస్‌కు యాంటి బయాటిక్స్ వాడడం వల్ల సమస్య తగ్గకపోగా సమస్య పెద్దది కావొచ్చు. బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌కి కూడా సొంతంగా యాంటి బయాటిక్స్ వాడకూడదు. ఇష్టం వచ్చినట్టు మిడిమిడి జ్ఞానంతో వీటిని వాడడం వల్ల బాక్టీరియా నిరోధకతను పెంచుకుంటాయి. భరించలేని గొంతునొప్పి ఉన్నప్పుడు, తీవ్ర జ్వరం ఉన్నప్పుడు, సీఓపీడీ ఉన్నప్పుడు మాత్రమే యాంటీ బయాటిక్స్ వాడాలి.

తీవ్రంగా ఉంటే?

స్వల్పకాలికంగా ఉండే బ్రాంకైటిస్ సాధారణంగా బాక్టీరియా లేదా వైరల్ ఇన్‌ఫెక్షన్ల వల్ల వస్తుంది. దీన్నే అక్యూట్ బ్రాంకైటిస్ అంటారు. ఇది ముందుగా సాధారణ జలుబుతోనే మొదలవుతుంది. వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల సాధారణంగా ముక్కు మాత్రమే ప్రభావితం అవుతుంది. బాక్టీరియా ఇన్‌ఫెక్షన్లయితే సమస్య తీవ్రంగా ఉంటుంది.

రైనైటిస్: ముక్కు కారడం, తుమ్ములు, ముక్కులోంచి మ్యూకస్ గొంతులోకి జారడం వల్ల గొంతులో ఇరిటేషన్ వచ్చి దగ్గు మొదలవుతుంది.

ఫారింజైటిస్: సాధారణ జలుబు ఇన్‌ఫెక్షనే ఫారింక్స్‌కి వెళితే గొంతులో మంట, నొప్పి, ఇరిటేషన్ ఉంటాయి. తినడం, మింగడం కష్టం అవుతుంది.

లారింజైటిస్: సాధారణంగా లారింక్స్ ఒకటే కాకుండా గ్రసనితో పాటుగా ప్రభావితమవుతుంది. దీనివల్ల గొంతుమారుతుంది. దగ్గు, ఇరిటేషన్ వస్తాయి.

ట్రాకియోబ్రాంకైటిస్: వాయునాళంలోకి చేరిన ఇన్‌ఫెక్షన్ శ్వాసనాళాలకు కూడా వెళ్తుంది. పొగతాగడం, అలర్జీల వల్ల కేవలం బ్రాంకైటిస్ వస్తుంది.

క్రానిక్ బ్రాంకైటిస్

దీర్ఘకాలంగా వేధించే బ్రాంకైటిస్‌నే క్రానిక్ బ్రాంకైటిస్ అంటారు.


అవి **అలర్జిక్ బ్రాంకైటిస్: స్మోకింగ్ సంబంధిత బ్రాంకైటిస్: బయోమాస్ ప్రభావిత బ్రాంకైటిస్: ఆక్యుపేషనల్ బ్రాంకైటిస్:**

అశ్రద్ధ చేయొద్దు!

బ్రాంకైటిస్‌ను అశ్రద్ధ చేస్తా అది న్యుమోనియాకు దారితీయొచ్చు. ఇలాంటపుడు తప్పనిసరిగా యాంటిబయాటిక్స్ వాడాలి. న్యుమోనియా ఉన్నప్పుడు అసాధారణ శబ్దాలు వినబడతాయి. ఎక్స్‌రేలో మచ్చలుగా కనిపిస్తాయి. ఇలాంటప్పుడు ఆక్సీజన్ పెట్టి చికిత్స అందించాల్సి వస్తుంది. వ్యాధినిరోధక శక్తి తక్కువ ఉన్నా, షుగర్ అదుపులో లేకున్నా, కీమోథెరపీ మందులు వాడి ఉన్నా, హెచ్ఐవీ ఉన్నా న్యుమోనియా పదే పదే రావొచ్చు.

డాక్టర్
ఎల్. సుదర్శన్‌రెడ్డి
ఈఎన్‌టీ స్పెషలిస్ట్
గవర్నమెంట్ ఈఎన్‌టీ హాస్పిటల్, హైదరాబాద్




సలహా

మోకాలు మార్పిడికి.. గోల్డెన్ ఇంప్లాంట్ ఆపరేషన్

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల 60 ఏండ్లకు వచ్చే మోకాళ్ల నొప్పులు 40 ఏండ్లకే వస్తున్నాయి. ముఖ్యంగా స్త్రీలలో మోకాళ్లనొప్పుల సమస్య తీవ్రంగా ఉంటున్నది.

అవి శాశ్వతం కావు: సర్జరీ అనగానే ఎవరికైనా భయం కలుగుతుంది. చిన్న వయసులోనే సర్జరీ తప్పనిసరి అయినా, ఇంప్లాంట్స్‌తో కూడా ప్రయత్నం చేయొచ్చు. కానీ ఇంప్లాంట్ నాణ్యత.. సర్జరీ టెక్నిక్.. సర్జన్ నైపుణ్యం మీద ఇది ఆధారపడి ఉంటుంది. మోకాలు కీలు అరుగుదల తీవ్రంగా ఉండి కాళ్లు వంకరలు తిరిగిన సందర్భాల్లో ఇంప్లాంట్ అమరికలో కొన్ని డిగ్రీల వంకరలు ఉండే అవకాశం ఎక్కువ. దీనివల్ల నడకలో తేడా వస్తుంది. త్వరగా అరిగిపోవచ్చు కూడా.

మార్పిడి ఒక్కటే మార్గం: ఇండియాలో 15% మంది మోకాలి కీలు సమస్యలతో బాధపడుతున్నారట. వీరిలో దాదాపు 10% మందికి మందులతోనే ఉపశమనం కలిగే అవకాశం ఉన్నప్పటికీ కీలు మార్పిడి ఆపరేషన్ వైపే ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. కాబట్టి మోకాలు కీలు సమస్య పరిష్కారానికి కీలు మార్పిడి చికిత్స తప్ప మరో మార్గం లేదు. అయితే కొన్నిసార్లు ఆపరేషన్లు కూడా వికటిస్తుంటాయి. అసలు సమస్యకు మరో సమస్య తోడై మొదటికే మోసం వస్తుంది. ఈ సమస్యలేవీ లేకుండా మోకాలు కీలును విజయవంతంగా మార్పిడి చేసేందుకు ఉన్న అధునాతన శస్త్ర చికిత్సా విధానం గోల్డెన్ ఇంప్లాంట్ పద్ధతి. ఒక రకంగా ఇది మోకాలు కీలు మార్పిడి చేసుకునేవాళ్లకు వరం.

చికిత్స ఎందుకు?: కీళ్ల సమస్యలు వంద రకాలుగా ఉంటాయి. వీటిలో మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సకు దారితసేది మాత్రం ఆస్టియో ఆర్థరైటిస్. ఇంకోటి రుమటాయిడ్ ఆర్థరైటిస్. వయస్సు పైబడిన కొద్ది కీళ్లు అరిగిపోయి ఆస్టియో ఆర్థరైటిస్ సమస్య ఏర్పడితే.. వయసుతో సంబంధం లేకుండా మోకాలు కీలు అరిగిపోతే రుమటాయిడ్ ఆర్థరైటిస్ వస్తుంది. అందుకే మోకాలు మార్పిడి ఆపరేషన్ చేయించుకోవాలి. అయితే ఆపరేషన్ అయినవాళ్లలో 10–15% మంది లోహ సంబంధమైన అలర్జీలు, ఇన్ఫెక్షన్లకు గురవుతున్నారట. ఈ అలర్జీలు రాకుండా నివారించే అధునాతమైన శస్త్ర చికిత్స విధానం అందుబాటులోకి వచ్చింది. అదే గోల్డెన్ ఇంప్లాంట్ పద్ధతి. శస్త్ర చికిత్స తప్పనిసరి అయితే ఆలస్యం చేయకుండా గోల్డెన్ ఇంప్లాంట్ చేసుకోవడం మంచిది.

ధరలూ తక్కువే



క్రోమియం కోబాల్ట్ మిశ్రమంతో తయారైన రెగ్యులర్ మోకాలి ఇంప్లాంట్లు శరీరంలోని లోహం అయానులను విడుదల చేయడంతో వాపు ఏర్పడుతుంది. పట్టు కోల్పోవడం, నిరంతర నొప్పి వంటి సమస్యలు కలుగుతాయి. ఈ ఇంప్లాంట్‌ను 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న రోగులకు ప్రాధాన్యం ఇస్తారు. కృత్రిమ ఆభరణాలకు అలెర్జీ, మెటాలిక్ వాచ్ పట్టీ లేదా మెటాలిక్ వినోదం ఫ్రేముల అలర్జీతో బాధపడేవారు ఈ చికిత్సను ఆశ్రయించవచ్చు. మెకాలి ఇంప్లాంట్ల ధరలను 59 నుంచి 89 శాతం వరకు తగ్గించింది ప్రభుత్వం. ఈ నిర్ణయం దేశంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరమైన 3 కోట్ల మందికి ఉపయోగపడనుంది.

ప్రయోజనాలేంటి?: లోహాల అలెర్జీ ఉండడంతో ఇలాంటి వారికోసం నూతనంగా వచ్చిన ఆవిష్కరణే గోల్డెన్ ఇంప్లాంట్. దీర్ఘకాల మన్నిక కూడా ఎక్కువగా ఉంటుంది. సాధారణ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరమైన రోగులకు కూడా గోల్డెన్ ఇంప్లాంట్ ఎంతో ఉపయోగకరం. ఈ మోకాలి ఇంప్లాంట్లు టైటానియం నియోబియం నైట్రేడ్ ఉపరితలపూతను కలిగిఉంటాయి. ఈ పూత ఇంప్లాంట్‌కు బంగారు రంగుల రూపాన్ని ఇస్తుంది. ఈ పూత వల్ల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స తరువాత నొప్పుల నుంచి బయటపడి ఎప్పటిలాగే ఉండొచ్చు.

డాక్టర్
కిరణ్‌కుమార్ రెడ్డి
ట్రామా ఆర్థ్రోస్కోపీ,
జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్
యశోద హాస్పిటల్
సోమాజీగూడ



అలెర్జీ ఎవరిలో ఎక్కువ?

ఈమధ్య అలెర్జీ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. కొందరికి వాతావరణం వల్ల, మరికొందరికి తిండి వల్ల రకరకాలుగా ఈ సమస్యలు ఏర్పడుతున్నాయి. అయితే చిన్నారుల కన్నా వయోజనుల్లోనే ఈ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని నిపుణులు చెప్తున్నారు.

అధ్యయనం



అమెరికాకు చెందిన నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీ తాజాగా అలెర్జీ సమస్యలపై అధ్యయనం జరిపింది. వాతావరణ మార్పుల వల్ల పిల్లలకు అలెర్జీలు ఏర్పడుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. అయితే ఆహారం, ఇతరత్రా అలెర్జీలకు సంబంధించిన సమస్యలు చిన్న పిల్లల్లో కంటే వయోజనుల్లోనే ఎక్కువగా ఉంటున్నట్లు వారు తెలిపారు. సుమారు 40,000 మందిపై అధ్యయనం చేశారు. వారిలో 10.8% మంది ఫుడ్ అలెర్జీతో బాధపడుతున్నట్లు తేలింది. 8.2% మంది ఇతర కారణాల వల్ల అలెర్జీల బారిన పడ్డారన్నారు. వీరిలో ఈ సమస్యను ఎదుర్కొంటున్నవారు 48% ఉన్నట్లు వారు గుర్తించారు. కాబట్టి ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. అలెర్జీల వల్ల ఇతర అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున ఎప్పటికప్పుడు సాధారణ వైద్య పరీక్షలు చేయించుకుంటూ వీటి బారిన పడకుండా చూసుకోవాలంటున్నారు.

సుడోకు

డైలీ సుడోకు 37 సమాధానం

2	7	1	8	4	3	6	9	5
8	3	6	9	5	7	4	2	1
4	5	9	6	1	2	7	8	3
3	8	4	2	6	9	5	1	7
5	6	2	1	7	8	3	4	9
9	1	7	4	3	5	8	6	2
1	4	5	7	2	6	9	3	8
6	9	3	5	8	1	2	7	4
7	2	8	3	9	4	1	5	6

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.


సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -38

				4		9		
	8		6	7				
9		2	8			4		
	9	1						
	4		3	6				2
						5		4
						7		1
	2	8			1		3	
1		3	7		6	8		

ట్వీట్

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా
@rashtrapatibhvn



తెలుగు ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ పండుగ అందరికీ సుఖసంతోషాలను కలిగించాలని కోరుకుంటున్నాను.

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్నవారి సంఖ్య
4,527,189


కామన్‌మ్యాన్ వాయిస్

ముగ్గు తొక్కినవాళ్లను నరికేంత కోపమిచ్చిన సంక్రాంతి.. మీ క్రియేటివిటీ ఆ వాకిళ్లు దాటేంత ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు.
– Saritha Bhupathi

ఆడబిడ్డ ఇంటిముందు ముగ్గేస్తే ఆ ఇంటికి వెలుగొస్తుంది అనేవాళ్లు పెద్దలు. ఇప్పుడు మా బిడ్డ మా ఇంటిముందు వేసిన ముగ్గును చూస్తే అది నిజమే అనిపిస్తున్నది.
– Gaddam Krishna

ఆటపాటలు, కోలాటాలు, గాలి పటాల రెపరెపలతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి. చూడముచ్చటగా ఉన్న ఈ సంస్కృతి తెలుగువారికి దొరికిన వరం.
– Manish Kumar

వైరల్ వీడియో




బాలాసాహెబ్ థాక్రే బయోపిక్ 'థాక్రే' సినిమాలోని మొదటి పాట విడుదలైంది. 'ఆయారే థాక్రే' అంటూ సాగే ఈ పాట ఆకట్టుకునేలా ఉంది.

Aaya Re Thackeray | Thackeray | Nawazuddin Siddiqui & Amrita Rao | Nakash Aziz | Rohan Rohan

Total views : 4,426,440+
Published on Jan 11, 2019


నమస్తే తెలంగాణ
శాస్త్ర
[హైదరాబాద్]
మంగళవారం 15 జనవరి 2019

ఎలాగంటే?



కొన్ని వస్తువులు (ఉదా||కు ఎండుగడ్డి పోచలు, బెరడులు) నీటిలో మునగకుండా ఉపరితలంపై తేలుతై. ఇదెలాగంటే, అవి తేలికపాటి బరువుతో వుండడమే అనుకుంటాం. ఇది సరే, మరి చిన్న గుండుసూదిని సైతం నెమ్మదిగా పడుకోబెడితే నీటి ఉపరితలంపై మునిగిపోకుండా తేలుతుందన్నది ఎక్కువ మందికి తెలియదు. అదే దానిని నిట్టనిలువుగా నీళ్లలోకి వదిలితే మాత్రం మునిగిపోతుంది. ఇది సామాన్యులకు అర్థం కాని విషయం. ఇక్కడ తెలుసుకోవాల్సిన వైజ్ఞానిక విషయమేమిటంటే, నీటితోపాటు ప్రతీ ద్రవానికీ 'తలతన్యత' (Surface tension) అనే ధర్మం ఉంటుంది. ఈ లక్షణం వల్ల ద్రవ పదార్థాల పైభాగం ఒక పొరలా ఉంటుంది. దాని ఒత్తిడిని తట్టుకొనే స్థాయిలో తేలికపాటి వస్తువులను అది మునిగిపోకుండా నిలుపుకుంటుంది. ఇదే సూత్రం ఆధారంగా (తలతన్యత సరిపోయినపుడు) గుండుసూది నీటిలో తేలడం లేదా మునడం జరుగుతుంది. నిలువుగా నీళ్లలో వదిలినప్పుడు ఆ పొర పగిలిపోతుందన్నమాట.

ఎవరేమన్నారు?



విజ్ఞానశాస్త్రం కొందరికి వినోదం కలిగించవచ్చు. అందరినీ ఆకట్టుకొంటుంది కూడా. కానీ, ప్రపంచాన్ని మార్చేసే సాంకేతికత దాని సొంతం!

- ఐజాక్ అసిమోవ్

సుచరిత



ఫుట్‌బాల్ లేదా సాకర్ ఆటకు చాలా సుదీర్ఘమైన చరిత్రే ఉంది. అమెరికా, కెనడాల వంటి కొన్ని దేశాలలో దీనిని 'సాకర్'గా పిలుస్తారు. మిగిలిన ప్రపంచ దేశాలలో 'ఫుట్‌బాల్' అనే అంటారు. ఈ క్రీడ ప్రస్తుత దశకు ముందు దశ 19వ శతాబ్దం మధ్య కాలంలో ఇంగ్లాండ్‌లో అభివృద్ధి చెందింది. ఐతే, అంతకంటే ముందే చాలా కాలంగా తొలి రూపాలలో కొనసాగుతూ వచ్చింది. ఉత్తర అమెరికాలోని మెసోమెరికన్ (Mesoamerican) సంస్కృతిలో భాగంగా ఒక బంతితో ఆడే క్రీడ సుమారు 3000 ఏళ్ల కిందటే మనుగడలో ఉన్నట్టు చరిత్ర. కాళ్లతో తన్నుతూ ఆడే తొలితరం బంతి ఆటగా చైనాలో క్యూజు (Cuju) పేరున క్రీ.పూ. 3-2 శతాబ్దాల నడుమ సాగినట్టు చెప్తారు. ప్రాచీన గ్రీకులలోనూ ఫుట్‌బాల్ పాతతరం ఆటలు కొనసాగాయి. 7వ శతాబ్దంలో గాలి నింపిన బంతితో ఆడారు. 12వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో అభివృద్ధి చెందిన ఫుట్‌బాల్ విశేషాలను చరిత్రలో చాలా మంది అంగీకరిస్తారు. అప్పట్లోనే మైదానాలు, రోడ్లపైన ఆడేవారు. కానీ, కొంత హింసాత్మకం కావడం, కొందరు ప్రాణాలు సైతం పోగొట్టుకోవడానికి దారితీయడంతో కొన్ని శతాబ్దాల పాటు దీనిపై నిషేధాన్ని పాటించారు. 17వ శతాబ్దంలో మళ్లీ మొదలైనా, 1875లో తిరిగి కొన్నాళ్లు నిషేధానికి గురై, ఆ తర్వాత ప్రభుత్వ పాఠశాలల మైదానాలలో అంచలంచెలుగా అభివృద్ధి చెందింది.

ఆధునిక పోకడ

మహా కంప్యూటర్

ప్రపంచంలోనే మరే కంప్యూటర్‌కు సాధ్యపడనంత అత్యంత కచ్చితత్వంతో కూడిన 'మెదడు పని అనుకరణ'ను తాజాగా 'స్పిన్‌నేకర్'గా పిలిచే మరో సూపర్ కంప్యూటర్ సాధించింది. ఐతే, ఇది మనిషి మెదడు కొలమానంతో పోలిస్తే కేవలం ఒక శాతం మాత్రమేనని కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు.



పది లక్షల ప్రాసెసింగ్ కోర్స్, 1,200 అంతర సంబంధాల సర్క్యూట్లతో మనిషి మెదడు ప్రేరణలను అత్యంత కచ్చితత్వంతో అనుకరించే మరో సూపర్ కంప్యూటర్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారు. 'స్పిన్‌నేకర్' (SpiNNaker: Spiking Neural Network Architecture)గా పిలిచే ఈ అద్భుత సూపర్ కంప్యూటర్ పవర్ హౌజ్ ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్ (యుఎన్)లోని యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్‌లో ఉంది. పదేళ్ల కృషితో ప్రపంచంలోనే 'అతిపెద్ద న్యూరోమార్ఫిక్ కంప్యూటర్'గా దీనిని వారు రూపొందించారు. మెదడు నాడుల ఉత్తేజపు చర్యలను అనుకరించడంలో ఇప్పుడున్న అన్ని సూపర్ కంప్యూటర్లలో ఇదే అత్యంత ఘనమైందిగా చెబుతున్నారు. ఇది ఏకకాలంలో 200 క్వాడ్రిలియన్ చర్యలను నిర్వర్తించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్టు వారు చెప్పారు. అయినా, మనిషి మెదడు పనితనపు కొలమానాలతో పోల్చినప్పుడు దీని సామర్థ్యం కేవలం 1 శాతం మాత్రమేననీ వారంటున్నారు.

మనిషి మెదడులో సుమారు 100 బిలియన్ల న్యూరాన్లు ఏకకాలంలో ఉత్తేజితమవుతూ, వేలాది లక్షిత అవయవ ప్రదేశాలకు సమాచారాలను చేరవేస్తాయి. పూర్తి కచ్చితత్వంతో కూడిన అనుకరణ ప్రస్తుతానికి దీనితో సాధ్యం కాదని పై శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు. ఇప్పటికి అత్యంతాధునాతన యంత్రంగా రూపొందిన 'స్పిన్‌నేకర్' ఇందులో అత్యల్ప సామర్థ్యాన్నే ప్రదర్శించగలిగినా, సాధించింది కూడా తక్కువదేమీ కాదని వారు అంటున్నారు. మనిషి మెదడులో 1,000 వంతులు చిన్నగా ఉండే చిట్టెలుక మెదడు పనితనపు అనుకరణకైతే ఇది సమానమని కూడా వారు తెలిపారు. 2016 నుంచీ 'స్పిన్‌నేకర్'లో నాడీకణాల అనుకరణ చర్యను పూర్తి చేయడానికి 5,00,000 కోర్ ప్రాసెసర్లను వినియోగించామని, దీనిని 10,00,000లకు పెంచి ఫలితాన్ని సాధించినట్టు పై ప్రాజెక్ట్ సభ్యుడు స్టీవ్ ఫర్బర్ 'లైవ్ సైన్స్'కు వెల్లడించారు.

పనితనం



కృత్రిమ ఉపగ్రహాల (సాటిలైట్స్)తో ఆధునిక మానవ జీవన శైలిలోనే విప్లవాత్మక మార్పులు వచ్చాయి. విశ్వవ్యాప్తమైన వీటి సేవలు ఇవాళ ఎంతగా అనివార్యమైనాయంటే అవి లేకపోతే రోజులు గడవని స్థితి. 'సాటిలైట్స్' పనితనం చూడటానికి ఎంత సులభమో, నిర్వహణలో ఒకింత సంక్లిష్టమే. టీవీ, కార్లు వంటి వాటిని రిమోట్ సహాయంతో నిర్వహించినంత తేలికే కావచ్చు. కానీ, దీనికి ఉపయోగపడుతున్న సాంకేతిక వ్యవస్థలు మనిషి వైజ్ఞానిక శక్తిని ప్రస్ఫుటం చేస్తున్నాయి. ఉపగ్రహాల పనితనం అంతా రేడియో తరంగాలపైనే ఆధారపడి ఉంటుంది. టీవీ రిమోట్‌కు, సెట్‌టాప్ బాక్స్‌కు మధ్య పరారుణ (infrared waves) కిరణాలు సమాచార మార్పిడి చేస్తే, ఫోన్ల నడుమ మైక్రోవేవ్స్ ఈ పనిని నిర్వహిస్తాయి. భవనాలు, పర్వతాలు వంటి అడ్డంకులను సుదూర తరంగ ధైర్ఘ్యంతో కూడిన రేడియో తరంగాలు సునాయసంగా దాటేసి వెళ్లగలవు. సమాచార ఉపగ్రహాలు అవసరాన్నిబట్టి రోదసీ ఉపగ్రహాల సేవలను కూడా వినియోగించుకుంటాయి.

జలాంతర జీవితాలు

అనేక జలాంతర జీవుల్లోని శ్వాసక్రియ వ్యవస్థలు మనల్ని ఆశ్చర్యపరుస్తాయి!

సజీవ శాస్త్రం



భూమిమీది జీవుల సృష్టే ఒక అసాధారణ వింత అనుకుంటుంటే, వీటికి ప్రాణాధారమైన శ్వాసకోశాల వ్యవస్థలు మరింత అద్భుతం. నేలమీది జీవుల శ్వాస ప్రక్రియల కన్నా అత్యంత సంక్లిష్టమైనవి జలాంతర జీవుల శ్వాస విధానాలు. ఇక, ఉభయచర జీవులవైతే ఇంకా విశేష గుణాలతో కూడినవి. సూక్ష్మ జీవుల నుంచి మొదలుకొని పెద్ద జెల్లీ చేపల వరకు ముఖ్యంగా అనేక జలాంతర జంతువుల శ్వాసపద్ధతులు మనల్ని ముక్కుమీద వేలేసుకొనేలా చేస్తాయి. 'లైవ్ సైన్స్' మేగజైన్ ప్రతినిధులు వివిధ శాస్త్రవేత్తల నుంచి సేకరించిన విశేషాలు సహజసిద్ధమైన ఆ వ్యవస్థలలోని నైపుణ్యాలను వెల్లడిస్తున్నాయి. ఆ అద్భుత శ్వాసశక్తుల పనితనం ముందు మానవుల శ్వాసక్రియ వ్యవస్థ ఎంత అల్పమో తెలుస్తుంది. కాకపోతే, 'ఎంత చెట్టుకు అంతే గాలి' అన్నట్టు ఆయా జీవుల శరీర పరిమాణాలు, ధర్మాలకు తగ్గట్టుగానే అవి ఉంటున్నాయన్నది స్పష్టం.

మనిషి నేలమీది వాతావరణం నుంచి తనకు కావలసిన ప్రాణవాయువు (ఆక్సీజన్)ను నాసికా రంధ్రాల ద్వారా గ్రహిస్తాడు. ఇంకా అవసరమైతే నోటితో పీలుస్తాడు. అదే నీటి లోపల మునిగాక మనం శ్వాస తీసుకోలేం. ఊపిరి బిగబట్టుకొని కొద్దిసేపు ఉండగలమేమో. కృత్రిమ సాధనాల ద్వారా తప్ప సహజసిద్ధంగా నేలమీది అంత సౌకర్యవంతంగా నీళ్లలో మనుషులు గాలిని పీల్చుకోలేరు. కానీ, ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, కొన్ని లక్షల కోట్ల మిలియన్ సంవత్సరాల కిందట అత్యంత ప్రాచీన మానవులతోపాటు నేలమీద నివసించిన ఆనాటి అన్ని జంతువులూ 'జలాంతర శ్వాసక్రియ' (Underwater breathing) ను జరిపే సామర్థ్యాన్ని కలిగి ఉండేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

జలచరాలన్నీ నీళ్ల లోపలే నివసిస్తాయి కాబట్టి, ఉఛ్వాస నిశ్వాసల వ్యవస్థలు వాటి శరీర తత్వానికి అనుగుణంగానే ఉంటాయి. చేపలన్నీ మొప్పల ద్వారా తమకు కావలసిన ఆమ్లజని (ఆక్సీజన్)ని స్వీకరిస్తాయి. స్టార్ ఫిష్, సీ కకంబర్ జలచరాలతోపాటు భూమిమీది తొలితరపు సూక్ష్మజీవులు సైనోబ్యాక్టీరియా (cyanobacteria), ఎకినోడెర్మ్స్ (echinoderms - సముద్ర జంతువులు), కొన్ని ఉభయచరజీవుల శ్వాసక్రియ వ్యవస్థల నిర్మాణాలు వాటివాటి దేహధర్మాలకు తగినట్లుగానే అయినా అనూహ్య నైపుణ్యాన్ని కలిగి ఉంటాయని శాస్త్రవేత్తలు అంటున్నారు.

జెల్లీ ఫిష్ వంటి జలజంతువులు తమ చర్మం ద్వారానే నీటిలోని ఆక్సీజన్‌ను గ్రహిస్తాయి. దీని శరీరం లోపలి జీర్ణాశయ నాళమయ కోశం అటు ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు ఇటు ప్రాణవాయువునూ పీలుస్తుంది. ఈ జెల్లీ చేపల వంటి శ్వాసవ్యవస్థనే భూమిమీది తొలితరం నాటి సూక్ష్మజీవులూ (సైనోబ్యాక్టీరియా) కలిగి ఉండినట్లు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఇదొక 'వ్యాపక రూప' (through diffusion) శ్వాసక్రియ. సుమారు 2.8 బిలియన్ సంవత్సరాల క్రితం నాటి జీవులలో ఇది ఉండినట్లు అఖాత శాస్త్రవేత్త జూలీ బెర్వాల్డ్ ('స్పైన్‌లెస్: ది సైన్స్ ఆఫ్ జెల్లీఫిష్ అండ్ ది ఆర్ట్ ఆఫ్ గ్రోయింగ్ ఎ బ్యాక్‌బోన్' పుస్తక రచయిత్రి ఈమె) అభిప్రాయం. కొంతకాలం తర్వాత ఈ సూక్ష్మజీవులే ఆక్సీజన్‌ను వాతావరణంలోకి వదలడం మొదలుపెట్టాయని ఆమె అంటారు. వీటి శరీరం లోపల, బయటా చిక్కని ద్రవ పదార్థం (ముంజ వంటిది) తప్ప జీవకణాలు మాత్రం ఉండవని, కణజాలంతో కూడిన జంతువులకు కావలసినంత ఎక్కువ ఆక్సీజన్ వీటికి అక్కర్లేదని ఆమె చెప్పారు. ఇదే రకమైన 'ఆమ్లజని వ్యాపకం' ఎకినోడెర్మ్స్‌గా పిలిచే సాగర జంతువుల్లోనూ ఉంటుంది. వీటిలో స్టార్ ఫిష్, సీ స్టార్స్, సీ అర్చిన్స్, సీ కకంబర్స్ వంటివి ఉంటాయి.

శరీరం మీది పొప్పులా (బుడిపె)ల మీదుగా నీళ్లు ప్రవహిస్తున్న సమయంలోనే పొడవాటి నాళం వంటి నిర్మాణాల గుండా సీ స్టార్స్ ఆక్సీజన్‌ను పీలుస్తాయని అకశేరుక (వెన్నెముక లేని) జంతుశాస్త్రవేత్త క్రిస్టోఫర్ మాహ్ తెలిపారు. వాషింగ్టన్‌లోని 'స్మిత్సోనియన్ నేషనల్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీ'లో ఆయన పరిశోధకునిగా ఉన్నారు. ఇక, సీ కకంబర్స్‌లో అయితే చాలా చిత్రంగా వాటి గుదద్వారం వద్దే ఆక్సీజన్‌ను పీల్చుకొనే కుహరం ఒకటి ఉంటుంది. అయితే, చేపల్లోని మొప్పల ద్వారా జరిగే శ్వాసక్రియ చక్కని విజయవంతమైన వ్యవస్థగా నిరూపితమైందని, అనేక చేపలలో ఇదే మౌలిక నమూనాగా ఉంటున్నట్టు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. చేపలు నోళ్లు తెరిచినపుడు తమ మొప్పల గుండా విద్యుత్తును ప్రసరింపజేస్తాయి. రక్తనాళమయ కణజాలం ఇదే సమయంలో నీళ్లలోని ఆక్సీజన్‌ను పీల్చేసుకొని, బొగ్గుపులుసు వాయువును వదిలేస్తాయి. విచిత్రమైన విషయమేమిటంటే, చేపల్లోని ఈ మొప్పల వ్యవస్థ వాటి పరిణామం, వయసుకు అనుగుణంగానే ఉండడమే కాకుండా, జలాల్లోని కాలుష్యకారకాలను సైతం అడ్డుకొనేలా వాటి స్వరూప నైపుణ్యం ఉండడమేనని వారు అంటున్నారు.

కొన్ని జల సంబంధ ఉభయచర జీవుల్లోనూ ఈ మొప్పల వ్యవస్థ ఉంటుందని, వాటి తల నుండి బయటకు పొడుచుకు వచ్చినట్లుగా ఉంటాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. సైరెన్స్ (సముద్ర జంతువు) వంటి జల సంబంధ సాలమాండర్స్ (బల్లుల్ల వంటి నల్లకండ్ల పాము)లో వయసుకు వచ్చిన తర్వాత మొప్పలు మొలుస్తాయి. లంగ్ ఫిష్ వంటి చేపలో బాహ్యమొప్పలతోపాటు మెరుగైన స్విమ్ బ్లాడర్ (తిత్తి) శ్వాసక్రియకు ఉపయోగపడుతుందని, యుక్తవయసు దాటి పెద్దతనం వచ్చిన తర్వాత అవి మొప్పల్ని కోల్పోతాయని వారు చెప్పారు.

దోర్బల బాలశేఖరశర్మ

చర్మంతోనే ప్రాణశక్తి!




మనుషుల శ్వాసక్రియ విధానం నీళ్లలోపలి ఆక్సీజన్‌ను గ్రహించే రీతిలో ఉండదు. కాకపోతే, ప్రత్యేకమైన సాంకేతిక పరికరాల సాయంతో జలాంతర యానం చేస్తూ ఉఛ్వాస నిశ్వాసలు జరుపవచ్చు. 2018 నవంబర్ 18న అమెరికాలో విడుదలైన వార్నర్ బ్రదర్స్ (ప్రొడక్షన్) వారి ఆంగ్ల చిత్రం 'ఆక్వామ్యాన్' (Aquaman) లోని మానవ పాత్రలు మత్స్యమనుషుల మాదిరిగానే ఉన్నాయి. వారు అఖాతాల అడుగున శ్వాసక్రియ జరిపే రకంగా కాళ్లకు, చేతులకు కృత్రిమ మొప్పల వంటి వాటిని ధరించినట్లుగా చూపించారు. కాకపోతే, అవి మన కంటికి కనిపించవు. ఊహించాల్సింది, అంతే. ఈ రకమైన కృత్రిమ చర్మం అభివృద్ధి సాధ్యమా? ఏమైనా, చర్మం ద్వారా జరిగే శ్వాసక్రియ చాలా శక్తివంతమేగాక, వేగవంతమైంది కూడా.

విశ్వదర్శనం

కొత్త సూపర్ స్టార్ 'ఆర్‌ఎస్ పప్పీస్'

సూర్యునికంటే 200 రెట్లు పెద్దది, 15,000 రెట్లు అత్యధిక ప్రకాశాన్ని వెదజల్లుతున్న సూపర్ స్టార్‌ను హబుల్ స్పేస్ టెలిస్కోప్ గుర్తించింది. ఈ మహా నక్షత్ర వ్యవస్థ భూమికి సుమారు 6,500 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నట్టు 'నాసా' వెల్లడించింది.



దక్షిణాది ఆకాశంలోని సరికొత్త అద్భుత నీహారిక (నెబ్యులా)లో ఒక భారీస్థాయి నక్షత్ర వ్యవస్థను ఖగోళ శాస్త్రవేత్తలు తాజాగా కనుగొన్నారు. 'ఆర్‌ఎస్ పప్పీస్' (RS Puppis) గా పిలుస్తున్న ఈ మహానక్షత్రాన్ని 'సెఫీడ్ (Cepheid) అస్థిర నక్షత్ర' రకానికి చెందిన అతిపెద్ద కాంతి తారల్లో ఒకటిగా చెబుతున్నారు. గుండ్రని కాంతి పుష్పగుచ్ఛం వంటి నక్షత్ర సముచ్ఛయం నడుమ ఇది మిరుమిట్లు గొలుపుతూ ఉన్నదని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) ప్రకటించింది. 'హబుల్ స్పేస్ టెలిస్కోప్' అందించిన ఈ చిత్రంపై జరిపిన అధ్యయనంలో దీని మొత్తం ద్రవ్యరాశి మన సూర్యునికన్నా పదిరెట్లు ఎక్కువుందని 'నాసా' శాస్త్రవేత్తలు అంచనా వేశారు. భూమికి సుమారు 6,500 కాంతి సంవత్సరాల దూరంలో నెలకొని వున్న ఈ నక్షత్రం సూర్యునికంటే 200 రెట్లు పెద్దదే కాక 15,000 రెట్లను మించిన అత్యధిక ప్రకాశాన్ని విడుదల చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఆరు వారాల నిర్ణీత కాల వ్యవధితో ఇది కాంతి హెచ్చుతగ్గుల్ని సృష్టిస్తున్నట్టు వారు గుర్తించారు.


రచనలకు ఆహ్వానం!

వివిధ విజ్ఞాన శాస్త్రీయ విశ్లేషణలతో కూడిన వ్యాసాలను మీరూ ఈ పేజీకి రాయవచ్చు. సృజన, కొత్తదనాలకు ప్రాధాన్యం. మా చిరునామా: ఎడిటర్, శాస్త్ర, నమస్తే తెలంగాణ, తెలుగు దినపత్రిక, బంజారాహిల్స్, రోడ్ నంబర్: 10, హైదరాబాద్-34.

పురావృక్ష శాస్త్రం

అతి ప్రాచీన వృక్ష విషక్రిమి

సుమారు 1,000 సంవత్సరాల కిందటి అతి ప్రాచీనమైన మొక్కజొన్న కంకి అవశేషాలలో అంతే పురాతనమైన 'వృక్ష విషక్రిమి' (ప్లాంట్ వైరస్) నొకదానిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. 'కార్బన్-14 డేటింగ్' విధానంలో దానిని గుర్తించినట్టు వారు తెలిపారు.



అమెరికాలోని అరిజోనా రాష్ట్రానికి చెందిన అంటెలోప్ హౌజ్ వద్ద లభించిన అతిప్రాచీన (1,000 సం||ల కిందటి) మొక్కజొన్న కంకి అవశేషాలలో ఇటీవల కనుగొన్న విషక్రిమిని 'జీ' (Zea) గా పిలుస్తున్నారు. క్రిసోవిరిడా (Chrysoviridae) కుటుంబానికి చెందిన క్రిసోవైరస్-1 (chrysovirus 1) గానూ దీనిని వ్యవహరిస్తున్నారు. అక్కడి 'కాన్యోన్ డీ చెల్లీ నేషనల్ మానుమెంట్' పార్కు పరిధిలోని ఒక ప్రాచీన స్థానికుల నివాస ప్రాంతం (ఆనెస్ట్రల్ ప్యూబ్లోన్)లో 1970లలో జరిపిన తవ్వకాలలో లభ్యమైన పంటమొక్కలు, వృక్ష అవశేషాలలోంచి సేకరించిన పై మొక్కజొన్న కంకి తునకలపై ఆధునాతన పరిశోధనలు జరగ్గా, పై ఆవిష్కరణ వెలుగుచూసినట్టు చెబుతున్నారు. ఆ ప్రదేశంలోని స్థానిక ప్రజలు పండించిన పంటలలో మొక్కజొన్న, చిక్కుడు, స్క్వాష్ (ఒక రకమైన కూరగాయ) వంటివి ఉండగా, లభ్యమైన అవశేషాలలో కంకులు, ఆకులు, పొట్టు, కాండం ముక్కలు, ఎండు కుచ్చులు వంటివి ఉన్నాయి. చాలా అరుదుగా బయటపడే ఈ వైరస్ ఎక్కువగా పంటకు వ్యాధికాకరం కాదనీ వారు అంటున్నారు.

నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

బిట్‌శాట్ 2019 ప్రవేశాలు

రాజస్థాన్ (పిలానీ)లోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అనుబంధ క్యాంపస్‌లలో 2019 విద్యాసంవత్సరానికిగాను ప్రవేశాల కోసం బిట్‌శాట్-2019 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

- **క్యాంపస్‌లు:** పిలానీ, గోవా, హైదరాబాద్, దుబాయ్ క్యాంపస్‌లలో బీఈ/, బీఫార్మసీ, ఎమ్మెస్సీ కోర్సుల్లో అడ్మిషన్ కల్పిస్తారు.
- బీఈ (కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్&ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్&కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్&ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యానుఫ్యాక్చరింగ్, బయోటెక్నాలజీ)
- బీ ఫార్మసీ
- ఎమ్మెస్సీ (బయాలజికల్ సైన్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్), ఎమ్మెస్సీ జనరల్ స్టడీస్.

అర్హతలు:

- **బీఈ, ఎమ్మెస్సీ కోర్సులు:** ఇంటర్ (మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ)లో 75 శాతం మార్కులతోఉత్తీర్ణత లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత. ఇంగ్లిష్ భాషలో ప్రావీణ్యం ఉండాలి.
- **బీ ఫార్మసీ కోర్సు:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్ (బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్)లో 60 శాతం మార్కులతోఉత్తీర్ణత లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత. ఇంగ్లిష్ భాషలో ప్రావీణ్యం ఉండాలి.

గమనిక: 2018లో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా 2019లో ఇంటర్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

- కేంద్ర/రాష్ట్రాల బోర్డు పరీక్షలో మొదటి ర్యాంకులు పొందిన విద్యార్థులకు బిట్‌శాట్‌కు సంబంధం లేకుండా నేరుగా అడ్మిషన్ కల్పిస్తారు.
- **ఎంపిక విధానం:** బిట్‌శాట్-2019 స్కోర్ ద్వారా
- బిట్‌శాట్ ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు, మూడుగంటల్లో పూర్తిచేయాలి.
- పార్ట్ 1 ఫిజిక్స్-40 ప్రశ్నలు
- పార్ట్ 2 కెమిస్ట్రీ-40 ప్రశ్నలు
- పార్ట్ 3 ఇంగ్లిష్ ప్రొఫిషియెన్సీ-15 ప్రశ్నలు, లాజికల్ రీజనింగ్-10 ప్రశ్నలు
- పార్ట్ 4 మ్యాథమెటిక్స్ లేదా బయాలజీ (బీ ఫార్మసీ అభ్యర్థులు)-45 ప్రశ్నలు
- **అప్లికేషన్ ఫీజు:** రూ.3150/-(పురుషులు), రూ.2650/-(మహిళలు)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** మార్చి 20
- **వెబ్ సైట్:** www.bitsadmission.com

ఈఎస్‌ఐలో ఉద్యోగాలు

సనత్‌నగర్‌లోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్‌ఐసీ) పరిధిలో పని చేస్తున్న మెడికల్ కాలేజ్/సూపర్ స్పెషాలిటీ హస్పిటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **మొత్తం పోస్టులు:** 86
- **మెడికల్ కాలేజ్ (ఫ్యాకల్టీ)-25 ఖాళీలు** (ప్రొఫెసర్-7, అసోసియేట్ ప్రొఫెసర్-14, అసిస్టెంట్ ప్రొఫెసర్-4)
- **విభాగాలు :** ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, పాథాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, టీబీ/చెస్ట్, సైకియాట్రీ, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, అనెస్థీషియా, రేడియాలజీ, హెమటాలజీ
- **సీనియర్ రెసిడెంట్స్-40 ఖాళీలు**
- **విభాగాలు:** అనెస్థీషియా, ఐసీయూ, నియోనాటాలజీ, ఓబీజీవై, రేడియాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, టీబీ/చెస్ట్, డెర్మటాలజీ, ఆప్తాల్మాలజీ, కార్డియాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, ఎండోక్రిమినాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ
- జూనియర్ రెసిడెంట్స్-4 (ఓబీజీవై, ఆర్థోపెడిక్స్)
- సూపర్ స్పెషాలిటీ (నాన్ టీచింగ్)-9 ఖాళీలు
- పార్ట్/ఫుల్ టైమ్ స్పెషలిస్ట్-8 ఖాళీలు
- **అర్హతలు:** పీజీ (ఎండీ/ఎంఎస్)తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ.సంబంధిత టీచింగ్/బోధన రంగంలో అనుభవం ఉండాలి. పోస్టులను బట్టి వేర్వేరుగా అర్హతలు ఉన్నాయి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జనవరి 18
- **ఇంటర్వ్యూ తేదీలు:** జనవరి/ఫిబ్రవరిలో
- **వెబ్‌సైట్:** www.esicmchyd.ac.in

ఐఐఎస్ఈఆర్‌లో

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)లో 2019 విద్యాసంవత్సరానికి బీఎస్ డిగ్రీ/ బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.

IISER Indian Institutes of Science Education and Research

- **ఐఐఎస్ఈఆర్ ప్రవేశాలు కల్పించే క్యాంపస్‌లు:** బెర్హంపూర్, భోపాల్, కోల్‌కతా, మొహాలీ, పుణె, తిరువనంతపురం, తిరుపతి
- **కోర్సులు:** బీఎస్ డిగ్రీ/ బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ.
- **అర్హతలు:** ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ (బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ) కోర్సులకు ఇంటర్‌లో ఉత్తీర్ణత. బీఎస్ ప్రోగ్రామ్ కోర్సుకు మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో ఇంటర్ ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్ట్
- **రాతపరీక్ష:** జూన్‌లో
- **వెబ్‌సైట్:** www.iiseradmissions.in

ఫ్యాక్ట్‌లో ఖాళీలు

కొచ్చిలోని ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్‌ల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

FACT PIONEERS IN PROGRESS
THE FERTILISERS CHEMICALS TRACANCORE LIMITED

- **మొత్తం ఖాళీలు:** 155
- డిప్లొమా టెక్నీషియన్ అప్రెంటిస్ -57 ఖాళీలు
- **అర్హత:** కెమికల్, సివిల్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ, కమర్షియల్ ప్రాక్టీస్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత.
- **స్టయిఫండ్:** రూ. 8000/-
- ట్రేడ్ అప్రెంటిస్ -98 ఖాళీలు
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఫిట్టర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, మెకానిక్ మోటార్ వెహికిల్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, పెయింటర్, వెల్డర్, కోపా, కార్పెంటర్ ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణత.
- **స్టయిఫండ్:** రూ.6018 లేదా 6770/-
- **వయస్సు:** 2019 జనవరి 1 నాటికి 23 ఏండ్లకు మించరాదు.
- **ఎంపిక:** రాతపరీక్ష+ అకడమిక్ మార్కులు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో. టెక్నీషియన్ డిప్లొమా అభ్యర్థులు www.mhrdnats.gov.in, ఐటీఐ ట్రేడ్ అభ్యర్థులు www. apprenticeship. gov.in ద్వారా మొదట రిజిస్టర్ చేసుకోవాలి..
- **చివరితేదీ:** జనవరి 23
- **వెబ్‌సైట్:** www.fact.co.in

"సంక్రాంతి శుభాకాంక్షలు"

MASS HIT... నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం -ఎ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

దేవి 70 ఎంఎం - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
ENJOY 4K DIGITAL PROJECTION & DOLBY ATMOS SOUND SYSTEM

VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15, 2.15, 6.00, 9.00
Fully Renovated Latest Equipment తో ప్రారంభ చిత్రం

ఈశ్వర్ ఏ/సి- అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత ఏ/సి - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఏ/సి - కొత్తపేట్ 11.00, 6.00, 9.30

ప్రసాద్స్-ఎన్.టి.ఆర్.గార్డెన్స్
10.35, 11.15, 12.00, 1.30, 4.20, 5.05, 7.55, 8.05, 10.50 బిగ్ స్క్రీన్: 12.00PM

ఐనాక్స్-బంజారాహిల్స్
10.00, 10.35, 1.00, 1.30, 4.10, 4.35, 7.10, 10.10

MP MALL కాచిగూడ
10.15, 1.00, 1.40, 4.05, 7.35, 10.40

ఆర్‌కె కాంప్లెక్స్-బంజారాహిల్స్
10.00, 1.05, 4.10, 7.35, 11.00PM

పివిఆర్-ఎర్రమంజిల్
12.30, 2.00, 4.00, 5.30, 7.30, 9.00, 11.00

సెంట్రల్ - పంజాగుట్ట
10.00, 11.00, 1.05, 4.10, 4.30, 7.15, 7.45, 10.20

ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 10.40, 1.15, 1.45, 4.50, 7.30, 7.55, 10.35, 11.00

ఫోరంమాల్-కూకట్‌పల్లి
10.00, 10.20, 10.40, 1.05, 1.45, 4.10, 4.50, 7.15, 7.55, 10.20, 11.00

L&T-పంజాగుట్ట
10.00, 10.40, 1.05, 1.45, 4.10, 4.50, 7.15, 7.55, 10.20, 11.00

ICON-హైటెక్ సిటీ
10.00, 11.00, 2.30, 6.00, 9.30PM

10.10, 1.30, 4.30, 7.30, 10.40

మీరజ్ సినిమాస్-దిల్‌సుఖ్‌నగర్
10.00, 11.00, 1.00, 2.00, 4.00, 5.00, 7.00, 8.00, 10.00, 11.00

BVK విజయలక్ష్మి-ఎల్.బి.నగర్
10.15, 1.15, 4.15, 7.15, 1.15

ఏషియన్ సినీస్క్వేర్-ఉప్పల్
10.30, 1.30, 1.35, 1.45, 4.40, 7.25, 7.35, 10.20

జిపిఆర్ - కూకట్‌పల్లి
10.40, 1.20, 4.30, 7.40, 10.30PM

రాధిక - కాప్రా
10.30, 1.35, 4.35, 7.15, 10.40PM

ఏఎంబి-గచ్చిబౌలి
10.00, 10.10, 12.55, 1.00, 1.35, 4.00, 4.35, 7.00, 7.55, 9.30, 11.00 PM

M CUBE-అత్తాపూర్
10.40, 1.20, 4.30, 7.40, 10.40PM

శివగంగ-దిల్‌సుఖ్‌నగర్ 11.15AM, 6.00PM

షా&షహెన్‌షా-చింతల్ 11.15AM, 6.00PM

సినీటౌన్-మియాపూర్
11.15, 6.00, 9.30PM

TIVOLI 10.50, 4.40, 7.50, 10.45

గోల్డ్ స్పాట్- అమీర్‌పేట్
10.30, 1.30, 4.30, 7.30, 10.30

లియోనియో-శామీర్‌పేట్
10.30, 1.30, 1.55, 4.30, 7.30, 10.30

ఎస్2 సినిమాస్ - మల్లాపూర్
10.00, 10.15, 1.05, 4.35, 7.30, 7.45, 11.00

మంజీరామాల్-కూకట్‌పల్లి
9.30, 10.30, 1.40, 4.45, 7.00, 7.15, 11.00

CCPL-మల్కాజ్‌గిరి
10.10, 12.40, 1.15, 4.20, 7.25, 10.30

మంత్రామాల్-అత్తాపూర్
10.10, 1.15, 1.55, 4.20, 7.25, 7.40, 10.30

సుధా-శాలిబండ
10.25, 1.00, 4.25, 7.00, 10.30

ప్లాటినమ్-గచ్చిబౌలి 8.00, 9.30, 10.45, 12.15, 3.00, 5.15, 5.45, 6.20, 8.00, 8.30, 11.15

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45, 2.45, 6.45, 9.45
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.15, 9.15
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00, 2.00, 6.00, 9.00
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.30, 2.30, 6.30, 9.30
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
కుమార్ - కాచిగూడ 11.30, 2.30, 6.00, 9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00, 2.00, 6.00, 9.00
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.00, 2.15, 6.00, 9.15PM
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ - మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ సాయి రాజ - ముషీరాబాద్ 11.30, 2.30, 6.00, 9.00
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.15

సప్న ఏ/సి - అబిడ్స్ 11.30, 2.30, 6.15, 9.15
శ్రీరామ - బహదూర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00, 3.00, 7.00, 10.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్ 11.00, 2.00, 6.00, 9.00
ప్రియా - మల్లేపల్లి 11.30, 2.30, 6.30, 9.30
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
విజేత-బోరబండ 11.00, 2.00, 6.00, 9.00
Fully Renovated Latest Equipment 4Kతో ప్రారంభ చిత్రం
స్వప్న - కాటేదాన్ 11.15, 6.00PM
మహేశ్వరి సినిమా - మహేశ్వరం 11.00, 2.00, 6.00, 9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజనీ డీలక్స్ - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
SSVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

ప్రతిమా - కరీంనగర్ **కృష్ణ** కళామందిర్ - జనగాం **దేవి** - జనగాం **సూర్య కళామందిర్** - మహబూబాబాద్ **శ్రీతిరుమల** - ఖమ్మం **విజయ** - నిజామాబాద్ (ఒక్క రోజు) **రామకృష్ణ** - షాద్‌నగర్ **నటరాజ్** - నల్గొండ

వరంగల్ జిల్లా
రామ్- వరంగల్
వెంకట్రామ - వరంగల్
సినిమా - వరంగల్
అమృత - హన్మకొండ
శ్రీదేవిమాల్ - హన్మకొండ
భవాని - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ - పరకాల
శాంతి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
వెంకటేశ్వర - తొర్రూర్
విబికే మూవీమ్యాక్స్ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
శ్రీలక్ష్మి - డోర్నకల్
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చేల్పూర్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
సన్ సినిమా - కమలాపూర్

ఖమ్మం జిల్లా
నర్తకి - ఖమ్మం
సుందర్‌మ్యాక్స్ - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర - మణుగూరు
లలిత - ఇల్లందు
శాంతి - మధిర
వెంకటదుర్గ - అశ్వరావుపేట్
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
శివం - సారపాక
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ - బోనకల్
సాయిబాలాజీ - నేలకొండపల్లి
జగదాంబ - వెంకటాపురం
భద్రాద్రి - గార్ల
రుణిచ - కారేపల్లి

కరీంనగర్ జిల్లా
సాయికృష్ణ - కరీంనగర్
తీరంధాజ్ - కరీంనగర్
రాజడీలక్స్ - కరీంనగర్
ముక్త శ్రీనివాస - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
రాజేష్ - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
VLS శ్రీరామ - జగిత్యాల
నటరాజ్- సిరిసిల్ల
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
హరిహర - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర ఏ/సి - హుస్నాబాద్
రాజశ్రీ - రాయికల్
శ్రీనివాస - చొప్పదండి
సారథి పిక్చర్‌ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూరు
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్ జిల్లా
లలితమహల్ - నిజామాబాద్
దేవి - నిజామాబాద్
ఉషాప్రసాద్ - నిజామాబాద్
వి శాంతి - కామారెడ్డి
న్యూటన్ పిక్చర్‌టైం - బాసర
ప్రియా 70 - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - యెల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ - నందిపేట్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
సాయిబాబా - షాద్‌నగర్
శ్రీరామ - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
నవరంగ్ - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
వెంకట్రమణ - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
భువనేశ్వర - ఐజ
శ్రీనివాస - ఆమన్‌గల్
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తల్
లక్ష్మి - కొస్గి
హైటెక్ - ఆత్మకూరు
సత్యనారాయణ - మద్దూర్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - నల్గొండ
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
ఈశ్వర్ మూవీమహల్ - సూర్యాపేట్
అలంకార్ - సూర్యాపేట్
రంగ - కోదాడ
కృష్ణ ప్రియ - కోదాడ
కెజెఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి - హాలియా
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటరమణ - నేరేడుచర్ల
సత్యనారాయణ - చండూరు
తారాసినిమా - మోత్కూరు
ఆనంద్‌రాయల్ - దిండి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
రామకృష్ణ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
కమల - భైంసా
తిరుమల - సిసి రాంనగర్
శ్రీవెంకటేశ్వర - ఐబి తాండూర్
రాఘవేంద్ర - జెన్నారం

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట్
బాలాజీ - సిద్దిపేట్
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
తిరుమల - గజ్వేల్
పిక్చర్‌టైం - చేగుంట
వెంకటేశ్వర - జోగిపేట్
సాయిడీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస - దుబ్బాక
లక్ష్మి - శంకరంపేట్
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
శాంతామహల్ - తాండూరు
సాయికృష్ణ - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పూర్ణిమ - రాయచూరు
చంద్రహాస్ - గంగావతి
శరణుబసవేశ్వర - సింధనూరు
మల్లిఖార్జున - మాన్వి
శివే - కొప్పల్
లక్ష్మి - కర్టగి
సవిత - దేశాయిక్యాంప్
భారత్ - దేవ్‌దుర్గ్
శివమాత - సిరివార్
విజయ - మాస్కి
మారుతి - కుష్టగి
మంజునాథ - హన్సనలిక్యాంప్
ఎంపైర్ - లింగసూర్
సైర - ఉల్లి
సంఘం - తావరగిరి
ఎస్ఐటాకీస్ - పోట్నాల్
శక్తి - ఎల్గూర్
నంది - కనకగిరి
జయశ్రీ - మంగళూరు

769 మొదటి విడుతలో ఏకగ్రీవం

అధికారికంగా ప్రకటించిన ఎన్నికల సంఘం ■ అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 57 గ్రామపంచాయతీలు
తర్వాతి స్థానాల్లో నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాలు ■ 3,701 పంచాయతీల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడుతపై స్పష్టతవచ్చింది. 4,479 గ్రామపంచాయతీలకు 769 ఏకగ్రీవమైనట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 57 పంచాయతీలు ఏకగ్రీవం కాగా.. ఆ తర్వాతిస్థానంలో నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాలు నిలిచాయి. మొదటి విడుతలో 4,479 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఇందులో మంచిర్యాల జిల్లాలో రెండు, భద్రాద్రి కొత్తగూడెంలో రెండు, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఐదు గ్రామపంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థికి నామినేషన్లు దాఖలుకాలేదు. మిగిలినవాటిలో నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత సాధించిన నామినేషన్లను పరిశీలించగా 769 పంచాయతీల్లో ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమైనట్టు అధికారికంగా ప్రకటించింది. మిగిలిన 3,701 పంచాయతీలకు ఈ నెల 21న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిల్లో 12,202 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. మొదటి విడుతలోని 4,479 పంచాయతీల్లో 39,822 వార్డులున్నట్టుగా ఎన్నికల సంఘం నోటిఫై చేసింది. వీటిల్లో 192 వార్డులకు ఒక్క నామినేషన్ కూడా దాఖలుకాలేదు. మిగిలినవాటిలో 10,654 వార్డులు ఏకగ్రీవమైనట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. మిగిలిన 28,976 వార్డులకు 70,094 మంది పోటీపడనున్నారు.

మొదటి విడుతలో సర్పంచ్ స్థానాల వివరాలు

జిల్లా	మొత్తం పంచాయతీలు	ఏకగ్రీవం	ఎన్నికలు జరిగేవి	పోటీపడుతున్న అభ్యర్థులు
ఆదిలాబాద్	153	50	103	318
కుమ్రంభీం ఆసిఫాబాద్	113	18	95	294
మంచిర్యాల	111	8	101	363
నిర్మల్	134	57	77	284
జగిత్యాల	131	10	121	483
కరీంనగర్	97	4	93	464
పెద్దపల్లి	106	4	102	475
రాజన్న సిరిసిల్ల	80	13	67	279
భద్రాద్రి కొత్తగూడెం	174	22	150	450
ఖమ్మం	188	21	167	446
జోగుళాంబ గద్వాల	106	30	76	203
మహబూబ్‌నగర్	249	44	205	593
నాగర్‌కర్నూల్	160	37	118	296
వనపర్తి	80	18	62	205
మెదక్	154	32	122	319
సంగారెడ్డి	258	23	235	764
సిద్దిపేట	186	21	165	697
నల్లగొండ	304	52	252	666
సూర్యాపేట	161	16	145	426
యాదాద్రి భువనగిరి	124	22	102	298
కామారెడ్డి	164	31	133	688
నిజామాబాద్	177	36	141	545
మేడ్చల్ మల్కాజిగిరి	33	4	29	111
రంగారెడ్డి	179	20	159	471
వికారాబాద్	249	34	215	581
జనగామ	100	18	82	285
జయశంకర్ భూపాలపల్లి	158	33	125	407
మహబూబాబాద్	156	36	120	387
వరంగల్ రూరల్	145	45	100	274
వరంగల్ అర్బన్	49	10	39	130
మొత్తం	4,479	769	3,701	12,202

మొదటి విడుతలో వార్డుసభ్యుల వివరాలు

జిల్లా	మొత్తం వార్డులు	ఏకగ్రీవం	ఎన్నికలు జరిగేవి	పోటీపడుతున్న అభ్యర్థులు
ఆదిలాబాద్	1,240	592	638	1,465
కుమ్రంభీం ఆసిఫాబాద్	992	335	634	1,401
మంచిర్యాల	972	192	753	1,843
నిర్మల్	1,058	574	480	1,091
జగిత్యాల	1,146	318	821	2,002
కరీంనగర్	928	200	728	2,092
పెద్దపల్లి	962	166	795	2,153
రాజన్న సిరిసిల్ల	722	188	533	1,357
భద్రాద్రి కొత్తగూడెం	1,534	321	1181	2,815
ఖమ్మం	1,736	275	1,460	3,215
జోగుళాంబ గద్వాల	974	354	620	1331
మహబూబ్‌నగర్	2274	681	1592	3632
నాగర్‌కర్నూల్	1376	372	972	2089
వనపర్తి	728	224	502	1200
మెదక్	1364	415	948	2066
సంగారెడ్డి	2398	318	2080	5874
సిద్దిపేట	1712	317	1395	3776
నల్లగొండ	2572	655	1914	4281
సూర్యాపేట	1456	288	1166	2574
యాదాద్రి భువనగిరి	1050	241	809	1944
కామారెడ్డి	1508	484	1020	3006
నిజామాబాద్	1746	736	1004	2517
మేడ్చల్ మల్కాజిగిరి	322	40	282	916
రంగారెడ్డి	1580	234	1342	3290
వికారాబాద్	2106	460	1632	3634
జనగామ	906	264	640	1574
జయశంకర్ భూపాలపల్లి	1358	377	977	2120
మహబూబాబాద్	1366	433	930	2251
వరంగల్ రూరల్	1264	462	794	1727
వరంగల్ అర్బన్	472	138	334	858
మొత్తం	39,822	10,654	28,976	70,094



గ్రామ స్వరాజ్యం



అక్కడ సర్పంచ్‌లు ఉండరు!

రిజర్వేషన్లు తెచ్చిన చిక్కు

- సంబంధిత వర్గం ఓటర్లు లేక పెండింగ్
- పలుచోట్ల ఉపసర్పంచ్‌లూ ఉండరు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విచిత్రం

యాతాలం చిన్నారెడ్డి,
నిర్మల్ నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి:



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామ పంచాయతీ కార్యాలయం

ఏజెన్సీ చట్టంతో పూర్వ ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో విచిత్ర పరిస్థితి నెలకొన్నది. రిజర్వు సామాజికవర్గంవారు లేకపోవటంతో.. సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు ఖాళీగా ఉంటున్నాయి. రాష్ట్రపతి ఆమోదంతోనే వీటిని మార్చేందుకు వీలుంటుంది. తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 866 పంచాయతీలుండగా.. అనుబంధ గ్రామాలను పంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేయటంతో వాటి సంఖ్య 1508కి చేరింది. రిజర్వేషన్ కోటా ప్రకారం 613 గ్రామాలను ఎస్టీలకు రిజర్వ్ చేశారు.

సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఉండరు

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి పంచాయతీలను ఎస్టీలకు రిజర్వు చేయగా.. ఇక్కడ ఎస్టీ ఓటర్లు ఒక్కరు కూడా లేకపోవటంతో దశాబ్దాలుగా సర్పంచ్ పదవి ఖాళీగా ఉంటున్నది. ఈ రెండు చోట్ల సగం వార్డులు ఎస్టీలకు కేటాయించి ఎన్నికలు జరుగుతున్నా ఉపసర్పంచ్ ఎన్నికకు కోరం లేక ఎన్నిక నిలిచిపోతున్నది. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం రాజారాం పంచాయతీలో ఎస్సీలు ఒక్కరు కూడా లేకపోగా.. ప్రస్తుతం ఎస్సీ మహిళకు రిజర్వు చేశారు. సర్పంచ్‌తోపాటు పలు వార్డులను ఎస్సీలకు రిజర్వు చేయటంతో.. వాటికి ఎన్నికలు లేనట్లే. ఆసిఫాబాద్ జిల్లా నందూపలో ఒకే ఎస్టీ కుటుంబం ఉంది. ఈ పంచాయతీ నుంచి రహపెల్లి కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటుచేశారు. ఆ ఎస్టీ కుటుంబం నందూప జీపీ పరిధిలోకి వెళ్లిపోవటంతో రహపెల్లిలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేరు. ప్రస్తుతం రాహపెల్లిని ఎస్టీ మహిళకు కేటాయించటంతో ఇక్కడ సర్పంచి ఉండరు. ఎస్టీలకు 4వార్డులు రిజర్వు చేయగా.. ఇక్కడ ఉప సర్పంచి ఎన్నికకు సరిపడా వార్డు సభ్యులు లేకపోవటంతో ఆ పదవి ఖాళీగా ఉండనున్నది.

ఇక్కడ ఉప సర్పంచే.. సర్పంచ్

వాంకిడి మండలం ఖిరిడి పంచాయతీ నుంచి తేజాపూర్ విడిపోయి కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పడగా.. ఇక్కడ ఎస్టీలు ఒక్కరు కూడా లేరు. సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వు చేయగా.. దీంతో సర్పంచి ఎన్నిక ఉండదు. పది వార్డుల్లో ఆరు వార్డలను ఎస్టీయేతరులకు కేటాయించగా.. వార్డు సభ్యుల్లో నుంచి ఎన్నుకున్న ఉపసర్పంచి.. సర్పంచిగా కొనసాగనున్నారు.

రెండో విడుతలో 1,16,877 నామినేషన్లు

- సర్పంచ్ స్థానాలకు 25,419.. వార్డు స్థానాలకు 91,458

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పంచాయతీ ఎన్నికల రెండో విడుతలోని 4,135 గ్రామాల్లో 1,16,877 నామినేషన్లు దాఖలైనట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండో విడుత నామినేషన్ల స్వీకరణ ఆదివారం ముగియగా, సోమవారం పరిశీలన చేపట్టారు. సర్పంచ్ స్థానాలకు 25,419 నామినేషన్లు, వార్డు స్థానాలకు 91,458 నామినేషన్లు వచ్చాయి. మంగళవారం అభ్యంతరాలను స్వీకరించి, బుధవారం పరిష్కరిస్తారు. 17న ఉపసంహరణలకు అవకాశం కల్పించి, అదే రోజు తుదిజాబితా విడుదల చేస్తారు. రెండో విడుతలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 276 సర్పంచ్ స్థానాలకు 2,298 నామినేషన్లు, మహబూబ్‌నగర్ జిల్లాలోని 243 పంచాయతీలకు 1,294, రంగారెడ్డి జిల్లాలో 181 పంచాయతీలకు 1,232 నామినేషన్లు దాఖలయ్యాయి. అతి తక్కువగా వరంగల్ అర్బన్ జిల్లాలో 22 పంచాయతీలకు 153, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 28 పంచాయతీలకు 214, జోగుళాంబ గద్వాల జిల్లాలో 74 పంచాయతీలకు 410 దాఖలయ్యాయి.



తాటిపెల్లి రత్నాబాయి మాజీ సర్పంచ్   తాటిపెల్లి లావణ్య ప్రస్తుత సర్పంచ్



గంగుల వెంకన్న ప్రస్తుత సర్పంచ్   గంగుల అనిత మాజీ సర్పంచ్

ఒకే ఇంట్లో చేతులు మారిన పగ్గాలు!

భీంపూర్: స్థానిక ఎన్నికల్లో విచిత్రాలు చోటుచేసుకొంటున్నాయి. పలు పంచాయతీల్లో సర్పంచ్ పవర్ నిన్నటి వరకు ఒకరి చేతిలో ఉండగా.. నేడు మరొకరి చేతికి చిక్కింది. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గోనా పంచాయతీ నుంచి వేరుపడి కామాట్‌వాడ కొత్త పంచాయతీగా అవతరించింది. ఉమ్మడి గ్రామసర్పంచ్‌గా తాటిపెల్లి రత్నాబాయి ఉండగా.. ప్రస్తుతం కామాట్‌వాడ సర్పంచ్‌గా రత్నాబాయి కోడలు తాటిపెల్లి లావణ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్‌గా ముకుందరావు, వార్డు మెంబర్లు కూడా ఏకగ్రీవమయ్యారు.

భార్య నుంచి భర్తకు అధికారం

తాంసి మండలం బండల నాగాపూర్ జనరల్ రిజర్వుడుకు కేటాయించారు. సర్పంచ్‌గా తాజా మాజీ సర్పంచ్ గంగుల అనిత భర్త గంగుల వెంకన్న ఏకగ్రీవమయ్యారు. 30 ఏండ్లలో ఈ గ్రామ సర్పంచ్ పదవి తొలిసారి ఏకగ్రీవమైంది.

రూటు మార్చిన డిఫాల్టర్లు

భార్యలను రంగంలోకి దింపి ఊరట
12,756 డిఫాల్టర్లలో 110 మందిపై స్టే

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గత పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే ఈసారి కూడా పోటీచేయాలనుకొనే నేతలను డిఫాల్టర్ జాబితా కంగుతినిపించింది. గత ఎన్నికల బరిలో నిలిచి ఖర్చును సమర్పించని అభ్యర్థులను డిఫాల్టర్లుగా ప్రకటిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం జాబితా విడుదల చేసింది. దాదాపు 12,756 మందిని డిఫాల్టర్లుగా పేర్కొంటూ తాజా ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హులుగా ప్రకటించింది. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఈసీ ఈ జాబితాను విడుదల చేసింది. గ్రామంలో తమకు అనుకూలంగా రిజర్వేషన్ వచ్చిందని సంతోషం వ్యక్తంచేస్తున్న సమయంలో డిఫాల్టర్ల లిస్టు బయటపడటంతో మళ్లీ పోటీచేయానుకొనే వారిపై నీళ్లు చల్లినట్టయింది. దీనినుంచి తేరుకునే సమయం లేకపోవడంతో వారు తమ భార్యను లేదా సమీప బంధువులను రంగంలోకి దింపుతున్నారు. రాష్ట్రంలోని మొత్తం 12,732 గ్రామాలకు మూడు విడుతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మొదటి, రెండో విడుతల నామినేషన్లు పూర్తయ్యాయి. మూడోవిడుత నామినేషన్ల పర్వం సంక్రాంతి పండుగ తర్వాత ప్రారంభం కానున్నది.

నిర్లక్ష్యమే కారణం..

గత ఎన్నికల్లో పోటీచేసిన సందర్భంగా పెట్టిన ఖర్చుల వివరాలను ఎన్నికల అధికారులకు అప్పగించకపోవడం కొంప ముంచింది. గత పంచాయతీ ఎన్నికల్లో ఓడినవారు లెక్కలు అప్పగించకుండా ఉంటే.. గెలిచినవారు కూడా నిర్లక్ష్యంగా ఉండి లెక్కలు సమర్పించలేదు. తమ నిర్లక్ష్యం వల్లే మళ్లీ పోటీచేసే అవకాశం కోల్పోయామని బాధపడుతున్నారు. గత ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీలకు సర్పంచ్‌గా పోటీచేసే అభ్యర్థి రూ.80 వేలు, వార్డు సభ్యుడు రూ.10వేలు, మైనర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి రూ.40వేలు, వార్డు సభ్యుడు రూ.6 వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉండేది. ఈ చిన్న లెక్కలు కూడా ఎన్నికల కమిషన్‌కు అప్పగించడంలో నిర్లక్ష్యం వహించడంతో డిఫాల్టర్లుగా మారి రాజకీయ భవిష్యత్‌ను కోల్పోయారు.

110 మందికి తాత్కాలిక స్టే

ఎన్నికల వ్యయాన్ని సమర్పించని 12,756 మందిని ఎస్ఈసీ డిఫాల్టర్లుగా ప్రకటించింది. వీరిలో 110 మంది కోర్టుకు వెళ్లారు. హైకోర్టు స్టే విధించడంతో ఈసారి ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఒకవేళ వీరు గెలిచినా కోర్టు నుంచి అనుకూలంగా తీర్పు వస్తేనే పదవిలో కొనసాగుతారు. లేకపోతే రెండోస్థానంలో నిలిచిన అభ్యర్థిని గెలిచినట్టు ప్రకటిస్తారు.

పూర్తిస్థాయిలో విచారించాకే ఏకగ్రీవం

- సింగిల్ నామినేషన్ వస్తే ఏకగ్రీవ పంచాయతీగా ప్రకటించరాదు
- సాధారణ పరిశీలకులు విచారణ చేసి క్లియరెన్స్ ఇవ్వాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పంచాయతీ ఎన్నికల సందర్భంగా సింగిల్ నామినేషన్లు దాఖలైతే ఏకగ్రీవమైనట్టు వెంటనే ప్రకటన చేయరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్‌కుమార్ ఆదివారం రాత్రి అత్యవసర ఆదేశాలిచ్చారు. నామినేషన్ల జాబితాలో సింగిల్ నామినేషన్లు దాఖలైన వివరాలను సైతం ప్రకటించాలని, తర్వాత ఆ జాబితాను సాధారణ పరిశీలకులకు ఇవ్వాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులు ఏకగ్రీవమైనట్టు ప్రకటించరాదన్నారు. సింగిల్ నామినేషన్లు దాఖలైన గ్రామాల్లో సాధారణ పరిశీలకులు విచారణ చేయాలని, ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిశీలించి, విచారణ చేపట్టాలని, గ్రామస్థాయిలో ప్రజలనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సాధారణ పరిశీలకులకు సూచించారు. నామినేషన్ల తుది జాబితా వెల్లడించే రోజు విచారణ చేయాలన్నారు. జనరల్ అబ్జర్వర్లు విచారణ చేసి, క్లియరెన్సను స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులకు ఇవ్వాలని, వాటిని స్టేజ్-1 ఆర్వోలు ఏకగ్రీవమైనట్టు డిక్లరేషన్ చేయాలని సూచించారు. ఒకవేళ సాధారణ పరిశీలకులు అదే రోజు క్లియరెన్స్ ఇవ్వకుంటే డిక్లరేషన్ కూడా వాయిదా వేయాలని పేర్కొన్నారు. వార్డు స్థానాలన్నీ ఏకగ్రీవమైతే సర్పంచ్ స్థానాన్ని ప్రకటించకుండా ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించవచ్చని, ఈ బాధ్యత స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులదేనని ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్‌కుమార్ వివరించారు.

సోపానం

చందూలాల్.. ఒకనాటి సర్పంచే

- ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం



జయశంకర్ జిల్లాప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత అజ్మీరా చందూలాల్ సర్పంచ్‌గానే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన చదువు పూర్తి చేసుకొని స్వగ్రామం ములుగు మండలం జగ్గన్నపేటకు వచ్చారు. ఏదైనా వృత్తిలో స్థిరపడాలని నిర్ణయించుకున్నారు. ఓ దశలో కాంట్రాక్టర్‌గా పనిచేయడానికి సిద్ధమయ్యారు. అదే సమయంలో పంచాయతీ ఎన్నికలొచ్చాయి. గ్రామస్థుల ప్రోత్సాహంతో చందూలాల్ బరిలో నిలిచి సర్పంచ్‌గా గెలిచారు. సర్పంచ్‌గా ఉన్న చందూలాల్ అనంతరం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో చేరారు. 1983లో ములుగు నుంచి టీడీపీ అభ్యర్థిగా అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. 1985లో విజయం సాధించి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 1989 ఎన్నికల్లో ఓడిపోగా, 1994లో విజయ కేతనం ఎగురవేశారు. 1996, 1998లో జనరల్ స్థానమైన వరంగల్ నుంచి ఎంపీగా విజయంసాధించారు. 1994 నుంచి 1996 వరకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. 1996-97లో లేబర్, సంక్షేమ కమిటీ చైర్మన్‌గా, 1998-99లో హ్యూమన్ రిసోర్సు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడిగా, పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీం కమిటీ సభ్యుడిగా, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, ఎంపవర్‌మెంట్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1999 నుంచి 2001 వరకు టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగానూ వ్యవహరించారు. 2001 నుంచి 2003 వరకు ట్రైఫెడ్ డైరెక్టర్, 2003 నుంచి 2005 వరకు ట్రైకార్ చైర్మన్‌గా పనిచేసిన చందూలాల్ 2005లో టీఆర్‌ఎస్‌లో చేరి, 2006లో టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా నియమితులయ్యారు. 2014 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థిగా ములుగునుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేశారు. 'సర్పంచ్‌గా పనిచేస్తే రాజకీయంగా ఎంతో అనుభవం వస్తుంది. స్థానిక, ప్రజల సమస్యలు తెలుస్తాయి. వాటిని ఎలా పరిష్కరించవచ్చు అనేది కూడా తెలుస్తుంది. రాజకీయ నాయకులకు సర్పంచ్‌స్థాయి పునాది' అని మాజీ మంత్రి చందూలాల్ పేర్కొన్నారు.

పల్లెల్లో కొత్త చరిత్ర

మొదటిపేజీ తరువాయి...

మారిపోయింది. తొలి విడుతలో 4,479 గ్రామాలకు 769 పంచాయతీలకుపైగా ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవ పంచాయతీల్లో సాధారణ పరిశీలకులు విచారణ చేసి, క్లియరెన్స్ ఇవ్వాల్సి రావడంతో ఇంకా కొంత జాప్యమవుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ 769 ఏకగ్రీవ పంచాయతీల్లో 700పైగా టీఆర్‌ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టంతో గ్రామ రాజకీయాల్లో మార్పు వచ్చినట్టు ఏకగ్రీవ పంచాయతీలతో స్పష్టమవుతున్నది.

తొలి ఏడాది భారీగా నిధులు

వచ్చేనెల మొదటివారంలోనే పంచాయతీల్లో పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో కొంతకాలంగా నిధులు పెండింగ్‌లో పడ్డాయి. ఇప్పుడు పంచాయతీలకు తొలి ఏడాదే భారీగా నిధులు రానున్నాయి. కేంద్రం నుంచి వచ్చే 14వ ఆర్థిక సంఘం నిధులను ఈసారి పంచాయతీలకు అందించనున్నారు. వివిధ పన్నుల రూపంలో పంచాయతీలకు వచ్చిన రూ.రెండు వేల కోట్లను ఈసారి విడుదల చేయనున్నారు. మరోవైపు గ్రామస్వరాజ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు కేటాయించింది. ఇవి నేరుగా పంచాయతీలకు వెళ్లనున్నాయి. లోకల్ గవర్నెన్స్‌లో ఇదో సువర్ణాధ్యాయం. పంచాయతీలకు నేరుగా నిధులు వెళ్లడం, వాటిని గ్రామస్థుల తీర్మానం మేరకు వెచ్చించాల్సి రావడంతో అత్యవసర పనులన్నీ పూర్తికానున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ఈ ఏడాదే రానున్నాయి. ప్రతి పంచాయతీకి ఈసారి దాదాపు రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల నిధులు అందనున్నాయి. ఏకగ్రీవమైతే రూ.10 లక్షలు ప్రభుత్వం నజరానాగా ఇవ్వనున్నది. ఎమ్మెల్యేలు రూ.15 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వనున్నారు. అంటే వెయ్యి నుంచి పదిహేను వందల జనాభా ఉండే ఏకగ్రీవ పంచాయతీలకు సరాసరి రూ.80 లక్షలకుపైగా నిధులు దక్కనున్నాయి.

ఐర్లాండ్ నుంచి వచ్చి.. సర్పంచ్ బరిలో నిలిచి

- నిజామాబాద్ జిల్లా ఎడపల్లి అభ్యర్థిగా సుస్మితనాయుడు పోటీ



బోధన్, నమస్తే తెలంగాణ: సర్పంచ్ పదవి కోసం ఓ యువతి ఐర్లాండ్ దేశంలో ఉద్యోగాన్ని వదిలి స్వగ్రామానికి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లికి చెందిన సుస్మితనాయుడు ఐర్లాండ్‌లోని డబ్లిన్ బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ పూర్తిచేసి అక్కడే హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సర్వీసెస్‌లో టెక్నికల్ సపోర్ట్ ఇంజినీర్‌గా ఉద్యోగాన్ని సాధించారు. ఏడాదిగా ఉద్యోగం చేస్తున్న సుస్మిత, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు ఉద్యోగానికి గుడ్‌బై చెప్పారు. ఎడపల్లి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలుచేశారు. సుస్మిత 1994 సెప్టెంబర్ 12న జన్మించారు. బోధన్‌లోని ఇందూర్ మోడల్‌స్కూల్‌లో ఎస్సెస్సీ, విద్యావికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ హైదరాబాద్ అరోరా డిగ్రీ కాలేజీలో బీబీఏ అభ్యసించారు. ఉన్నత చదువుల కోసం ఐర్లాండ్ వెళ్లారు. సుస్మిత తండ్రి శంకర్‌నాయుడుకు కూడా రాజకీయ నేపథ్యం ఉన్నది. ఆయన గతంలో బోధన్ చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్‌గా, 1995, 2013లో జరిగిన ఎడపల్లి పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2001లో ఎడపల్లి ఎంపీటీసీగా గెలుపొందారు.



జూలూరి ఉత్తరమ్మ   జూలూరి ధనలక్ష్మి   చిట్ల జయశ్రీ   చిట్ల స్వరూపారాణి

బరిలో అత్తాకోడళ్లు.. తోటికోడళ్లు!

- ఆసక్తి రేపుతున్న స్థానిక ఎన్నికలు

దేవరకొండ, నమస్తే తెలంగాణ / లింగాలఘనపురం: సర్పంచ్ పదవిని చేజిక్కించుకోవడానికి ఒక్కొక్కరు ఒక్కోరకంగా ప్రయత్నిస్తున్నారు. అత్తాకోడళ్లు, తోటికోడళ్లు పోటీకి సై అంటున్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ బీసీ మహిళకు రిజర్వ్ అయింది. సర్పంచ్ అభ్యర్థిగా జూలూరి ఉత్తరమ్మ టీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థిగా బరిలో నిలువగా, ఆమె కోడలు జూలూరి ధనలక్ష్మి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్లలో తోడికోడళ్లు చిట్ల స్వరూపారాణి, చిట్ల జయశ్రీ పోటీపడుతున్నారు. ఒకే కుటుంబానికి చెందినవాళ్లు పోటీపడుతుండటంతో ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి.

బాబుకు రిటర్న్ గిఫ్ట్ ఖాయం

- తెలంగాణలో యాదవులకు అధిక ప్రాధాన్యం
- ఏపీ ప్రభుత్వానిది కేవలం ప్రచారమే
- విజయవాడలో ఎమ్మెల్యే తలసాని
- ఇబ్రహీంపట్నంలో యాదవ మహాసభకు హాజరు



సోమవారం విజయవాడలో కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్/అమరావతి, నమస్తే తెలంగాణ: ఏపీ సీఎం చంద్రబాబుకు తప్పకుండా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చి తీరుతామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ యాదవులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ యాదవ నేత లు రాజకీయంగా ఎదుగాలని ఆకాంక్షించారు. సోమవారం ఏపీలోని ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన యాదవ మహాసభలో ఆయన పాల్గొన్నారు. భారీ ర్యాలీగా వెళ్లి విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రజలు చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. టీఆర్‌ఎస్ కాదు, ఏపీ ప్రజలే చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏపీలో కుల రాజకీయాలకు కారణం చంద్రబాబేనని ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లతో యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, ఏపీలో కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. 'ఏపీలోని యాదవులకే కాదు.. బీసీలకూ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నా' అని తలసాని స్పష్టంచేశారు. అంతకుముందుకు తలసానికి విజయవాడ మేయర్ సత్యనారాయణయాదవ్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట క్రాస్ రోడ్, నందిగామ, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో పూలమాలలు వేసి, హారతులిచ్చి స్వాగతం పలికారు. విజయవాడలోని ఆర్కే ఇంజినీరింగ్ కాలేజీలో యాదవులు శ్రీనివాస్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం భీమవరం వెళ్తుండగా ఏలూరు, కైకలూరు తదితర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పెద్దఎత్తున స్వాగతం పలికారు.

విద్యుత్ సంస్థల సీఎండీకి పురస్కారం



సోమవారం రవీంద్రభారతిలో భావరాజు సత్యనారాయణ స్మారక పురస్కారాన్ని అందుకుంటున్న ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు,చిత్రంలో జస్టిస్ నర్సింహారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి తదితరులున్నారు.

రవీంద్రభారతి: తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో విద్యుత్ సంస్థల సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావును ఘనంగా సత్కరించి, ప్రముఖ ఇంజినీర్ భావరాజు సత్యనారాయణ స్మారకపురస్కారాన్ని ప్రదానం చేశారు. రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో కిన్నెర సాస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అధ్యక్షోపన్యాసం చే స్తూ.. తెలంగాణ రాష్ట్రం రాకముందు విద్యుత్ గురించి ఎన్నో బాధలు పడ్డామని, తర్వాత విద్యుత్ ఉత్పత్తిలో మొదటిస్థానంలో నిలిచిందంటే దానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆలోచన, ప్రభాకరరావు కృషి కారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ ఇంజినీర్‌ఇన్‌చీఫ్ ఆర్ కొండలరావు, ప్రముఖ మెజీషియన్ ప్రొఫెసర్ బీవీ పట్టాభిరాం, కిన్నెర అధ్యక్షులు ఆర్ ప్రభాకర్ రావు, ఏఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా 'దోస్త్' సాఫ్ట్‌వేర్

- డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల్లో సంస్కరణలు
- ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు చాన్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్‌లో సంస్కరణలు తీసుకురావాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. గతంలో కంటే మెరుగ్గా ఈ ఏడాది ప్రవేశాలు జరిపేందుకు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న సాఫ్ట్‌వేర్‌ను మరింత సరళంగా ఉండేలా ఎన్ఐసీతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి అవగాహన ఒప్పందం చేసుకొన్నది. డ్రోస్త్ కన్వీనర్ ద్వారా మూడు విడుతల తర్వాత మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ విధానాన్ని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. రెండో విడుత కౌన్సెలింగ్‌కు స్లైడ్ కావడానికి ఈసారి నుంచి విద్యార్థులకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. కొన్ని ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో బీఏ, బీకామ్, బీఎస్సీ వంటి కోర్సులకు డిమాండ్ ఉన్నప్పటికీ.. ప్రవేశాలు కల్పించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు హోటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ అండ్ టూరిజం, మల్టీమీడియా అండ్ యానిమేషన్, గేమింగ్, బీఎస్సీ ఫారెస్ట్రీ, బీఏ స్సీ నర్సింగ్ వంటి కోర్సులకు అనుమతివ్వాలని యోచిస్తున్నట్టు దోస్త్-2019 కన్వీనర్ ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు.



- పట్నంలో పల్లె పండుగ



భాగ్యనగరంలో పల్లెసందడి ఆవిష్కృతమైంది. శిల్పారామం ప్రాంగణం సంక్రాంతి సంబురాలకు వేదికైంది. భోగిపండ్లకు చిన్నారుల కేరింతలు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలు ఇలా పండుగపూట పల్లెవాతావరణాన్ని తలపించింది. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లలేని వారు ఇక్కడికి తరలివచ్చి మకర సంక్రాంతి మధురానుభూతిని పొందారు. హరిదాసుల కీర్తనలు సాంస్కృతిక ప్రదర్శనలు, గంగిరెద్దుల విన్యాసాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. భారీ సంఖ్యలో వచ్చిన మహిళలు, చిన్నారులుతో సందడిగా మారింది.

నమస్తే తెలంగాణ
జిందగీ
మంగళవారం 15 జనవరి 2019 WWW. NTNEWS.COM /nt.zindagi



అందరికీ ఆదర్శం గోదాదేవి

ముగిసిన 30 రోజుల 'ధనుర్మాసోత్సవం'



'గోదాదేవి నియమాలను, మంచి పనులను తాను ఆచరించడమే కాకుండా ఈ లోకం కూడా ఆచరించగలిగేలా ప్రబంధాల రూపంలో మనకు అందించింది. గోపికలు గోదాతోపాటు శ్రీకృష్ణ పరమాత్మ అనుభవాన్ని పొంది ఊరుకున్నారే గానీ, మరేమీ చేయలేదు. అలాగే, సీతమ్మ రామచంద్రుని వివాహమాడి ఊరుకున్నది. పద్మావతి శ్రీనివాసుని పెండ్లి చేసుకుని ఊరుకున్నది. కానీ, గోదాదేవి ఒక్కో పాట (పాశురం)లో అద్భుత జీవన సారాన్ని ప్రబోధించింది. మనమేం తెలుసుకోవాలి? ఎలా తెలుసుకోవాలి? ఎలా ఆచరించాలి? అనే మౌలిక సూత్రాలను ఆమె మనకు అందించింది. సీతమ్మ, పద్మావతి అమ్మవార్లు తమ అవతారాల్లో ఉన్నప్పుడు తమ నాథులను నిజరూపంలోనే పెండ్లి చేసుకున్నారు. కానీ, ఆండాళ్ మాత్రం మానవకన్యగా ఉంటూనే విగ్రహరూపుడైన శ్రీ రంగనాథుణ్ణి పెండ్లి చేసుకున్నది. తన ఈ గొప్ప ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలించింది. తద్వారా యావత్ లోకానికే ఆదర్శంగా నిలిచింది గోదాదేవి' అని చిన జీయర్ స్వామి పేర్కొన్నారు.

'కలియుగం ఆరంభంలో ఆండాల్ తల్లి తన భక్తి పారవశ్యంతో శ్రీ కృష్ణుని అవతారమే అయిన శ్రీరంగనాథ స్వామిని వివాహం చేసుకోవడం ద్వారా దేవుడు మానవుని భక్తికి స్పందిస్తాడని ఆ తల్లి నిరూపించింది. నేటి తరానికి సైతం ఆదే విశ్వాసాన్ని గోదాదేవి తన 30 పాశురాల ద్వారా సవివరంగా తెలియజేసింది. 'ఉలగనిల్ తోత్ర మాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్' అని ఆండాళ్ అన్నది. అంటే 'లోకంలో కంటికి కనిపించేట్లుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహరూపంలో నీ ప్రభావం అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను' అని చెప్పి గోదా, భగవంతుణ్ణి కదిలేలా చేసింది' అని స్వామివారు తెలిపారు.

'ఆండాళ్ మూడు పనులు చేసి విగ్రహ రూపంలో ఉన్న రంగనాథ స్వామిని కదిలించగలిగింది. వాటిలో ఒకటి 'కృష్ణమ్ ఉద్బోధ్య', రెండు 'కృష్ణమ్ అధ్యాపయంతి', మూడు కృష్ణమ్ బలాత్కృత్య భూంక్తే'. ఇలా భగవంతుణ్ణి మూడు రకాలుగా సేవించింది. ఆయన ఏమీ ఉలకకుండా పడుకుంటే అద్భుత పాశురాలతో మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగు చేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలను మనకు ఎలా తెలియజేయాలో చెబుతూనే, ఆయనకూ పాఠాలు నేర్పింది. స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి గోదా ఆయన అనుగ్రహాన్ని పొందగలిగింది' అని చిన జీయర్ స్వామి వివరించారు. 'ఎక్కడో శ్రీ విల్లిపుత్తూరులో గోదా ఉంటే, శ్రీ రంగంలో ఉన్న స్వామి స్పందించారంటే సామాన్య విషయం కాదు. అక్కడి అర్చకులను, రాజును పురమాయించి, వెంటనే వెళ్లి అమ్మను తీసుకురమ్మని ప్రేరేపించి మరీ గోదాను రప్పించుకున్నాడు. 'విగ్రహరూపంలో ఉన్న స్వామితో వివాహం' అని తెలియగానే జనాలు తండోప తండాలుగా తరలి వచ్చారు. వారంతా అలా ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి 'చిత్రవీధి' అని పేరు వచ్చింది. తరువాతి వీధి 'ఉత్తర వీధి' అయ్యింది. అక్కడ ఉన్న స్వామి అమ్మను వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు' అని స్వామివారు పేర్కొన్నారు.

దివ్య సాకేత క్షేత్రంలో వివాహ వైభోగం!





ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవ సంబురం అంబరాన్నంటింది. శంషాబాద్‌లోని దివ్య సాకేత క్షేత్రంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా ఈ వివాహ వైభోగం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి వాతావరణం గోవింద నామ స్మరణతో మార్మోగి పోయింది. హాజరైన అశేష భక్తులలో భక్తిభావం నిండిపోయింది. వేద మంత్రోచ్ఛారణలు, మేళతాళాల నడుమ వివాహ వేడుక అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మైహోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావుతోపాటు ఆయన కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి మాట్లాడుతూ, ఆండాళ్ తల్లి ఏ విధంగా చేసిందో అదే విధంగా అందరూ పాటించడం వల్ల సమాజం అంతా బాగుపడుతుందని చెప్పారు. అలా బాగు పడడానికే గోదాదేవి తన పాశురాలను మనకు అందించింది. వాటిని రామానుజాచార్య స్వామి కూడా ఆచరించి చూపించి, నిరూపించారని చిన జీయర్ స్వామి వారు తెలిపారు. ధనుర్మాస వ్రతాన్ని 30 రోజులు పాటించక పోయినా, శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని తిలకించినా వ్రత ఫలితం దక్కుతుందని ఆయన వివరించారు.

మానవ కన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవమూర్తిగా మలచి తానూ ఉత్సవమూర్తిగా మారి శ్రీ విల్లిపుత్తూరులో, అమ్మ ఆదేశాన్నిబట్టి అమ్మ రామచంద్రుని ఇలవేల్పు అయిన శ్రీరంగనాథుని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యిందని, తద్వారా సీతారాములకు తరువాతి కాలంలో అవతరించిన వారికి ఇలవేల్పు అవ్వడం అమ్మ గొప్పతనమని చిన జీయర్ స్వామి తెలిపారు.

... పసుపులేటి వెంకటేశ్వరరావు

సిరిముగ్గు






అంగలకుడితి గోవిందమ్మ
సిరిసిల్లా





భవ్య
ఖమ్మం





దేవులపల్లి నవత
రెడ్డి కాలనీ, వరంగల్

మార్కెట్‌కు గణాంకాల దెబ్బ

156 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్

57 పాయింట్ల క్షీణతతో నిఫ్టీ ముగింపు

సెంటిమెంట్‌ను పెంచని ఆర్థిక ఫలితాలు



దేశీయ పారిశ్రామికోత్పత్తి గణాంకాలు ప్రోత్సాహకరంగా లేకపోవడం, ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడ్ అవుతుండటంతో స్టాక్‌మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. దీనికి తోడు ఆర్థిక ఫలితాలు కూడా మార్కెట్ ఉత్సాహపరిచేంత గొప్పగా లేకపోవడంతో సెన్సెక్స్, నిఫ్టీలతోపాటు దాదాపు అన్ని సెక్టోరియల్ ఇండెక్స్‌లు నష్టాల్లోనే ముగిశాయి. ఫార్మా షేర్లు మాత్రమే లాభాలను గడించగలిగాయి. మధ్యాహ్నం తర్వాత రికవరీ వచ్చినప్పటికీ సెన్సెక్స్ చివరికి 156.28 పాయింట్ల నష్టంతో 35,853.56 వద్ద ముగిసింది. నిఫ్టీ 57.35 పాయింట్ల నష్టంతో 10,737.60 వద్ద నిలిచింది. అమ్మకాల ఒత్తిడి కారణంగా మార్కెట్‌లో డిస్ట్రిబ్యూషన్ జరుగుతున్నది. ఎల్ అండ్‌టీ, ఇండస్‌ఇండ్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, హీరో మోటోకార్ప్ వంటి ఇండెక్స్ హెవీ వెయిట్ షేర్లన్నీ నష్టాల్లోనే ట్రేడ్ అవడంతో ప్రధాన సూచీలు రోజంతా నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. ఇప్పటివరకు వెలువడిన ఫలితాలు మిశ్రమంగా ఉండడంతోపాటు, ఐఐపీ నిరాశజనకంగా ఉండడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటుపై వెలువడుతున్న అంచనాలు, అమెరికా షట్‌డౌన్, బ్రెగ్జిట్ లాంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. వీటికీతోడు ఎఫ్‌ఐఐల అమ్మకాలు కూడా మార్కెట్‌ను నిర్దేశిస్తున్నాయి. ఫార్మా ఇండెక్స్ మాత్రమే 0.53 శాతం లాభంతో ముగిసింది, మెటల్ ఇండెక్స్ 1.07 శాతం, బ్యాంక్ నిఫ్టీ 0.75 శాతం, ఐటీ ఇండెక్స్ 0.58 శాతం, రియల్టీ ఇండెక్స్ 0.97 శాతం చొప్పున నష్టపోయాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.33 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.24 శాతం చొప్పున నష్టపోయాయి. మార్కెట్ బ్రెడ్త్ కూడా నెగటివ్‌గా ఉంది. ఎన్‌ఎస్‌ఈలో మొత్తం 1,136 షేర్లు నష్టపోతే కేవలం 652 షేర్లు లాభాలతో ముగిశాయి.నిఫ్టీలో కూడా 38 షేర్లు నష్టాల్లోనూ 12 షేర్లు లాభాలతో ముగిశాయి. పది షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయిని నమోదు చేయగా, 72 షేర్లు 52 వారాల కనీస స్థాయిని నమోదు చేశాయి. రాణా కపూర్ స్థానంలో కొత్త ఎండీగా రజత్ మోంగా నియమితులవుతున్నట్టు వచ్చిన వార్తలతో యెస్ బ్యాంక్ 5.83 శాతం లాభంతో ముగిసింది. స్పెషల్ డివిడెండ్, బైబ్యాక్ ఆఫర్లతో ఇన్ఫోసిస్ షేరు 2.60 శాతం మేర లాభపడింది. సన్ ఫార్మా 1.60 శాతం, బజాజ్ ఫైనాన్స్ 1.46 శాతం, మారుతి 1.43 శాతం చొప్పున లాభపడ్డాయి. కాగా, విప్రో 4.93 శాతం నష్టపోగా, గెయిల్ 3.96 శాతం, ఇండియాబుల్స్ హౌజింగ్ 3.27 శాతం, టెక్ మహీంద్రా 2.77 శాతం , ఎల్ అండ్ టీ 2.56 శాతం చొప్పున నష్టపోయాయి. కాగా, ఎఫ్‌ఐఐలు రూ. 732.46 కోట్ల అమ్మకాలను జరుపగా, డీఐఐలు రూ. 527.49 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

దిగొచ్చిన ద్రవ్యోల్బణం

డిసెంబర్‌లో 8 నెలల కనిష్ఠానికి టోకు ధరల సూచీ ▪ 18 నెలల కనిష్ఠాన్ని తాకిన రిటైల్ ఇండెక్స్




న్యూఢిల్లీ, జనవరి 14: ద్రవ్యోల్బణం భారీగా తగ్గుముఖం పట్టింది. అటు టోకు ధరల ఆధారిత సూచీ (హోల్‌సేల్ లేదా డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం), ఇటు వినియోగదారుల ఆధారిత చిల్లర ధరల సూచీ (రిటైల్ లేదా సీపీఐ ద్రవ్యోల్బణం) గణాంకాలు రెండూ గత నెలలో శాంతించాయి. డిసెంబర్‌లో డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.80 శాతంగా నమోదైంది. అలాగే సీపీఐ ద్రవ్యోల్బణం 18 నెలల కనిష్ఠానికి చేరి 2.19 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు సోమవారం కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పండ్లు, కూరగాయలు, ఇంధన ధరలు అదుపులో ఉండటంతోనే ద్రవ్యోల్బణం గణాంకాలు గొప్ప ఊరటనిచ్చినట్లు పేర్కొన్నది. కాగా, 2017 డిసెంబర్‌లో 3.58 శాతంగా ఉన్న హోల్‌సేల్ ఇండెక్స్.. గతేడాది నవంబర్‌లో 4.64 శాతం, అంతకుముందు నెల అక్టోబర్‌లో 5.54 శాతంగా నమోదైంది. రిటైల్ ఇండెక్స్ కూడా 2017 డిసెంబర్‌లో 5.21 శాతంగా ఉండగా, నిరుడు నవంబర్‌లో 2.33 శాతంగా ఉన్నది. 2017 జూన్‌లో 1.46 శాతంగానే ఉండగా, మళ్లీ ఆ తర్వాత గత నెల డిసెంబర్‌లోనే అత్యంత తక్కువ స్థాయిలో రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు నమోదయ్యాయి.

ఆదుకున్న ఆహార, ఇంధన ధరలు

ఆహారోత్పత్తుల ధరలు అదుపులోనే ఉండటం మొత్తం ద్రవ్యోల్బణ గణాంకాలకు కలిసొచ్చింది. గతేడాది నవంబర్‌తో పోల్చితే డిసెంబర్‌లో కూరగాయల ధరలు 26.98 శాతం నుంచి 17.55 శాతానికి తగ్గాయి. ఈ క్రమంలో టోకు ఆహార ధరల సూచీ కూడా 3.31 శాతం నుంచి 0.07 శాతానికి దిగివచ్చింది. ఇక చిల్లర ధరల సూచీనైతే మైనస్ 2.51 శాతంగా ఉన్నది. మాంసం, చేపలు, పప్పుధాన్యాల ధరలు అధికంగా ఉన్నప్పటికీ కూరగాయలు, పండ్లు, గుడ్ల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీనికితోడు ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం కూడా తక్కువగా నమోదైంది. నవంబర్‌లో 16.28 శాతంగా ఉంటే.. డిసెంబర్‌లో 8.38 శాతానికే పరిమితమైంది. డిసెంబర్‌లో పెట్రో ధరలు వరుసగా తగ్గుముఖం పట్టిన విషయం తెలిసిందే. పెట్రోల్, డీజిల్ ద్రవ్యోల్బణాలు 1.57 శాతం, 8.61 శాతం శాంతించాయి. వంట గ్యాస్ ధరల సూచీ సైతం 6.87 శాతంగానే ఉన్నది.

ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించాలి



అటు హోల్‌సేల్, ఇటు రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు గణనీయంగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో రాబోయే ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తగ్గించాలని వ్యాపార, పారిశ్రామిక సంఘాలు కోరుతున్నాయి. రెపో రేటు తగ్గింపునకు ఇదో చక్కని అవకాశంగా అసోచామ్ అభిప్రాయపడింది. పడిపోయిన పారిశ్రామికోత్పత్తిని తిరిగి బలోపేతం చేయడానికి వడ్డీరేట్ల తగ్గింపు దోహదపడగలదని పేర్కొన్నది. నీరసించిన పెట్టుబడులకూ ఊతమివ్వగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. సీఐఐ సైతం వడ్డీరేట్ల కోత వృద్ధి రేటు పురోగతికి ఉత్సాహాన్నిస్తుందన్నది. ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. గత నెలలో జరిగిన ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేట్ల జోలికి వెళ్లని సంగతీ విదితమే. అయితే ద్రవ్యోల్బణం తగ్గితే వచ్చే సమీక్షల్లో వడ్డీరేట్లు కూడా తగ్గుతాయన్న సంకేతాలను ఇచ్చింది. దీంతో ఫిబ్రవరి ద్రవ్యసమీక్షలో రెపో, రివర్స్ రెపో రేట్లు కనీసం పావు శాతమైన తగ్గొచ్చన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి.

పరుగో.. పరుగు



- ఐదు రోజులుగా పెరుగుతున్న పెట్రో ధరలు
- ఢిల్లీలో రూ.70 దాటిన లీటర్ పెట్రోల్, డీజిల్ రూ.64పైనే
- హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.74.40, డీజిల్ రూ.69.77

న్యూఢిల్లీ, జనవరి 14: పెట్రో ధరలు మళ్లీ వరుసగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎగిసిపడుతున్న ముడి చమురు ధరల సెగ.. దేశీయ ఇంధన ధరల్ని తాకుతున్నది. ఈ క్రమంలోనే ఐదో రోజూ ధరలు పైపైకి వెళ్లగా, సోమవారం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర మరోసారి రూ.70ని దాటింది. 38 పైసలు ఎగబాకి రూ.70.13ను చేరగా, డీజిల్ ధర కూడా 49 పైసలు ఎగిసి రూ.64.18 వద్ద నిలిచింది. ఈ నెల 7 నుంచి ఇంధన ధరలు ఎగువముఖం పట్టగా, 8, 9 తేదీల్లో స్థిరంగా ఉన్నట్టే ఉండి మళ్లీ వరుసగా పెరుగడం ఆరంభించాయి. నిజానికి అంతకుముందు రోజుల్లో పెట్రో ధరలు వరుసగా రెండున్నర నెలలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలో పెట్రోల్ ధర ఏడాది కనిష్ఠాన్ని తాకుతూ రూ.68.29, డీజిల్ రూ.62.16 వద్దకు వెళ్లాయి. పెట్రోల్ ధర రూ.14.54, డీజిల్ ధర రూ.13.53 చొప్పున శాంతించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర పెరుగుతుండటంతో దానికి అనుగుణంగా దేశీయ మార్కెట్‌లోనూ పెరుగడం మొదలు పెట్టాయి. దీంతో ఈ నెల 7 నుంచి పెట్రోల్ రేటు రూ.1.84, డీజిల్ రేటు రూ.2.02 చొప్పున పెరిగాయి. ఇక హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర సోమవారం మరో 40 పైసలు అందుకుని రూ.74.40 వద్దకు, డీజిల్ ధర 53 పైసలు అందిపుచ్చుకుని రూ.69.77 వద్దకు చేరాయి. ఇక్కడ కూడా ఈ నెల 7 నుంచి పెట్రోల్ రేటు రూ.1.96 పైసలు, డీజిల్ రేటు రూ.2.20 పైసలు మేరకు ఎగబాకాయి. గ్లోబల్ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర మళ్లీ 60 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నది. పీపా ధర 50 డాలర్లకు పడిపోవడంతో కలవరపాటుకు గురైన చమురు ఉత్పాదక దేశాలు.. ఉత్పత్తిని తగ్గించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. మార్కెట్‌లో డిమాండ్‌కు మించి సరఫరా ఉండటంతో ధరలు క్షీణించగా, చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌సహా అన్ని దేశాల్లోనూ ధరలు భారీగా దిగొచ్చిన సంగతీ విదితమే. అయితే క్రూడాయిల్ ఉత్పత్తికి కళ్లెం వేయడంతో మార్కెట్‌లోకి సరఫరా తగ్గి, డిమాండ్ పెరిగి ధరలూ పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశీయ ఇంధన అవసరాల్లో 80 శాతానికిపైగా దిగుమతుల ద్వారానే తీరుతుండటం గమనార్హం. ఫలితంగానే భారతీయ మార్కెట్‌పై అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అక్కడ ధరలు పెరిగితే.. ఇక్కడా ధరలు పెరుగుతున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ క్షీణిస్తుండటం కూడా చమురు ధరలను ప్రభావితం చేస్తున్నది. ఈ నేపథ్యంలో మళ్లీ పెట్రో ధరలు రికార్డుల వైపు వెళ్తాయా? అన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఆయా రాష్ర్టాల్లోని విలువ ఆధారిత పన్ను (వ్యాట్) కారణంగా ఢిల్లీతో పోల్చితే దేశంలోని ఇతర చోట్ల పెట్రో ధరలు ఇప్పటికే ఎక్కువగా ఉంటున్న విషయం తెలిసిందే.

రీట్స్‌తో 14 శాతం రాబడి



న్యూఢిల్లీ, జనవరి 14: రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌ఈఐటీఎస్- రీట్స్)లో పెట్టుబడి ద్వారా ఏటా 14 శాతం రాబడిని ఇన్వెస్టర్లు పొందవచ్చునని అనరాక్ సంస్థ తెలిపింది. రియల్ ఎస్టేట్ మార్కెట్ దేశవ్యాప్తంగా స్తబ్ధుగా ఉన్నప్పటికీ మంచి కమర్షియల్ ప్రాపర్టీస్, ఆఫీస్ స్పేస్‌లకు డిమాండ్ పెరుగుతున్నందున రాబడులు కూడా పెరుగుతున్నాయని అనరాక్ చెప్పింది. అయితే 2014లోనే రీట్స్‌కు సెబీ నియమ, నిబంధనలను ప్రవేశపెట్టినప్పటికీ రీట్స్ ఇప్పటికీవరకు ప్రారంభం కాలేదని పేర్కొంది. రీట్స్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అవుతాయి. ఆదాయాన్నిచ్చే ప్రాపర్టీస్‌లో మదుపు చేసి ఇన్వెస్టర్లకు రీట్స్ పంచిపెడుతాయి. బ్లాక్‌స్టోన్‌కు చెందిన ఎంబసీ గ్రూపు 2019 ప్రథమార్థంలో లిస్ట్ అయ్యే అవకాశాలున్నాయని అనరాక్ క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో అనుజ్‌పూరీ తెలిపారు. ఎంబసీ సంస్థ బ్లాక్‌స్టోన్‌తో కలిసి జాయింట్ వెంచర్ ఎంబసీ ఆఫీస్ పార్క్‌ను గత ఏడాది ప్రారంభించింది. దాదాపు రూ. 5,000 కోట్ల నిధులను సమీకరించేందుకు సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను కూడా దాఖలు చేసింది. ఇండియాలో పెట్టుబడులు పెట్టేందుకుగాను ప్రముఖ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు జపాన్‌కు చెందిన నిక్కో ఏఎం-స్ట్రెయిట్స్ ట్రేడింగ్ ఏషియా, అమెరికాకు చెందిన నార్త్ కరోలినా ఫండ్‌లు సెబీ అనుమతుల కోసం దరఖాస్తు చేశాయి. ఇప్పటికే దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో భారీగా మదుపు చేసి ఉన్న ఎఫ్‌ఐఐలు ఇప్పుడు రీట్స్ మార్కెట్‌లో కూడా మదుపు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని అనుజ్ పేర్కొన్నారు. ఎఫ్‌ఐఐలలో చాలావరకూ దీర్ఘకాలంలో స్థిరమైన లాభాల కోసమే చూస్తారని ఆయన తెలిపారు. సింగపూర్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలలో బహుళ ప్రజాదరణ పొందిన రీట్స్ మన దేశంలో ప్రారంభ దశలోనే ఉన్నాయన్నారు. కెనడాలో రీట్స్ ఇన్వెస్టర్లు సగటున 10 శాతం, బ్రిటన్‌లో 8 -10 శాతం రాబడిని అందుకుంటున్నారని తెలిపారు. భారత్‌లో కమర్షియల్ ప్రాపర్టీస్‌పై 14 శాతం వరకు రాబడి వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు.

బ్యాంకుల్లో తగ్గనున్న ప్రభుత్వ వాటా

52 శాతానికి దించాలంటున్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ, జనవరి 14: ప్రభుత్వ వాటాను క్రమేణా తగ్గించాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కోరుతున్నది. 52 శాతానికి తగ్గించుకోవాల్సిందిగా సూచిస్తున్నది. ఈ మేరకు ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్ కుమార్ పీటీఐకి తెలిపారు. దీనివల్ల స్టాక్ మార్కెట్లలోని సంస్థల్లో 25 శాతం పబ్లిక్ వాటా ఉండాలన్న మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నిబంధనలనూ అమల్లోకి తెచ్చినట్లవుతుందని కేంద్రం భావిస్తున్నది. కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకులు కాబట్టి ప్రభుత్వానిదే మెజారిటీ వాటా ఉండాలి. దీంతో 52 శాతం లక్ష్యంగా చేసుకుని వాటాల ఉపసంహరణకు శ్రీకారం చుట్టాలనుకుంటున్న మోదీ సర్కారు.. ఆ తర్వాత దాన్ని 51 శాతానికి తగ్గించాలనీ చూస్తున్నది. ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సర్కారు వాటా 75 శాతాన్ని మించి ఉన్నది. ఇదిలావుంటే ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ఇప్పటికే క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా రూ.20,000 కోట్ల విలువైన వాటా విక్రయానికి నడుం బిగించింది. ప్రస్తుతం ఎస్‌బీఐలో ప్రభుత్వానికి 58.53 శాతం వాటా ఉన్నది. గత నెల వాటాదారుల నుంచి ఆమోదాన్నీ ఎస్‌బీఐ పొందింది. అలాగే సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తదితర బ్యాంకులు కూడా ఈఎస్‌పీఎస్ కోసం ప్రయత్నిస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మరికొన్ని బ్యాంకులూ నిధుల సమీకరణ దిశగా అడుగులు వేస్తున్నాయి.

గ్రామీణ బ్యాంకుల విలీనం

జాతీయ బ్యాంకులను విలీనం దిశగా నడిపిస్తున్న కేంద్రం.. ఇక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులనూ ఆ వైపు పరుగులు పెట్టించాలనుకుంటున్నది. పంజాబ్ గ్రామీణ్ బ్యాంక్, మాల్వా గ్రామీణ్ బ్యాంక్, సట్లేజ్ గ్రామీణ్ బ్యాంక్‌లను ఇప్పటికే ఏకం చేసిన మోదీ సర్కారు.. గ్రామీణ భారతంలో మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించడానికి విలీనాలు చక్కని మార్గాలుగా అభివర్ణిస్తున్నది.

మార్కెట్లోకి 8 సీట్ల మహీంద్రా మరజ్జో



న్యూఢిల్లీ, జనవరి 14: ఎనిమిది సీట్ల మరజ్జో కొత్త వేరియంట్‌ను మహీంద్రా అండ్ మ హీంద్రా మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ కొత్త వెర్షన్ ధర.. బహు ళ ప్రయోజన వాహనం పాత మరజ్జో కన్నా రూ. 8,000 అదనంగా ఉంటుందని సంస్థ తెలిపింది. ఎక్స్ షోరూమ్ ధర రూ. 13.9 లక్షలుగా నిర్ణయించింది. ఏడు అంగుళాల స్క్రీన్ ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్, రివర్స్ పార్కింగ్ కెమెరా, 17 అంగుళాల అల్లాయ్ వీల్స్ వంటి కొత్త ఫీచర్లతో ఈ వాహనాన్ని ప్రవేశ పెడుతున్నట్టు తెలిపింది. ఇటలీకి చెందిన పానిన్‌ఫారినా, మహీంద్రా డిజైన్ స్టూడియోలు ఈ వాహనాన్ని డిజైన్ చేశాయి.

ఐసీఐసీఐ బ్యాంక్ ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా శ్రీరామ్, రమా బీజాపుర్కార్



న్యూఢిల్లీ, జనవరి 14: ఎస్‌బీఐ మాజీ డైరెక్టర్ బీ శ్రీరామ్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ రమా బీజాపుర్కార్‌లను ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా ఐసీఐసీఐ బ్యాంక్ నియమించింది. వీరిద్దరు ఐదేండ్ల పాటు పదవిలో కొనసాగుతారు. శ్రీరామ్ ఐడీబీఐ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా రిటైర్ అయ్యారు. దాని కన్నా ముందు ఆయన ఎస్‌బీఐ డెరెక్టర్‌గా కూడా పని చేశారు.

టాటా మెటాలిక్స్ నికర లాభం రూ. 39.63 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 14: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018-19) అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో టాటా మెటాలిక్స్ నికర లాభం 1.78 శాతం తగ్గి రూ. 39.63 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో రూ. 40.35 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కాగా, మొత్తం ఆదాయం రూ. 490 కోట్ల నుంచి రూ. 547.63 కోట్లకు పెరిగింది. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ ఉత్పత్తి కేంద్రాన్ని కలిగి ఉన్న టాటా మెటాలిక్స్.. డక్టైల్ పైపులను తయారు చేస్తున్నది.

మింత్రాకు అనంత్ నారాయణన్ గుడ్‌బై

- సీఈవో పదవికి రాజీనామా
- కొత్త అధిపతిగా అమర్



న్యూఢిల్లీ, జనవరి 14: ఫ్యాషన్ దుస్తుల ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థ మింత్రా-జబాంగ్ సీఈవోగా అనంత్ నారాయణన్ తప్పుకున్నారు. ఈ మేరకు సోమవారం సదరు సంస్థ ఓ ప్రకటనలో తెలియజేసింది. మింత్రా-జబాంగ్ మాతృ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌ను అమెరికా రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ నిరుడు హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల జరిగిన స్థాన చలనాలు, ఇతరత్రా మార్పుల మధ్య అనంత్ వెళ్లిపోతున్నారన్న ఊహాగానాలు వెలువడగా, దాన్ని ధ్రువీకరిస్తూ ఆయన రాజీనామా చేసినట్లు మింత్రా వర్గాలు స్పష్టం చేశాయి. అనంత్ ఆధ్వర్యంలో మింత్రా-జబాంగ్ అభివృద్ధిపథంలో నడిచిందని ఈ సందర్భంగా సంస్థ ఆయన సేవలను కొనియాడింది. బయటి అవకాశాల కారణంగానే ఆయన రాజీనామా చేశారనీ పేర్కొన్నది. అయితే ఫ్లిప్‌కార్ట్ నుంచి బిన్నీ బన్సల్ తప్పుకున్న దగ్గర్నుంచి అనంత్ రాజీనామాపై ఊహాగానాలు తీవ్రం కావడం గమనార్హం. కాగా, మింత్రా-జబాంగ్ కొత్త అధిపతిగా అమర్ నగరం ఎన్నికయ్యారు. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈవో కల్యాణ్ కృష్ణమూర్తికి ఈయన రిపోర్టు చేయనున్నారు. ఇటీవలే ఫ్లిప్‌కార్ట్ నుంచి మింత్రాకు వచ్చిన అమర్‌కు.. గ్రూప్‌తో ఏడేండ్ల అనుబంధం ఉన్నది. ఇక అనంత్ వెళ్లిపోవడంతో మింత్రా-జబాంగ్‌లో సీఈవో పదవిని తొలగించిన యాజమాన్యం.. ఆ స్థానంలో హెడ్ హోదాను తీసుకురావడం విశేషం. అనంత్.. స్టార్ గ్రూప్‌లోని హాట్‌స్టార్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.

ఓలాలో సచిన్ బన్సాల్ రూ.150 కోట్ల పెట్టుబడి



న్యూఢిల్లీ, జనవరి 14: ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరైన సచిన్ బన్సాల్ ఓలాలో రూ. 150 కోట్ల పెట్టుబడిని పెట్టారు. కార్పొరేట్ వ్యవహారాల శాఖకు అందించిన వివరాల ప్రకారం 70,588 సీరిస్ జే ప్రిఫరెన్షియల్ షేర్లను కొనుగోలు చేశారు. రూ. 10 ముఖ విలువ కలిగిన ఈ షేర్లు తప్పనిసరి కన్వర్టబుల్ షేర్లు. ప్రతి షేరుకు రూ. 21,250 చొప్పున వెచ్చించి కొనుగోలు చేశారు. ఫ్లిప్‌కార్ట్‌లో 77 శాతం వాటాను 16 బిలియన్ డాలర్లతో వాల్‌మార్ట్ కొన్న తర్వాత ఆయన ఆ కంపెనీని నుంచి వైదొలిగారు. కాగా, ఓలాను నిర్వహిస్తున్న ఎఎన్‌ఐ టెక్నాలజీస్ బోర్డు ఈ నెల 12న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. సచిన్ బన్సాల్ మొత్తం రూ. 650 కోట్ల పెట్టుబడిని పెట్టడానికి నిర్ణయించారని, అందులో భాగంగానే రూ. 150 కోట్లతో తొలి విడుతగా వాటాలను కొనుగోలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఓలా సమీకరించాలనుకున్న 100 కోట్ల డాలర్ల నిధుల్లో భాగంగానే సచిన్ బన్సాల్‌కు ఓలా షేర్లను కేటాయించినట్టు ఆ వర్గాలు తెలిపాయి. గత అక్టోబర్‌లోనే చైనాకు చెందిన టెన్సెంట్ హోల్డింగ్స్, సాఫ్ట్ బ్యాంకుల నుంచి 110 కోట్ల డాలర్ల నిధులను ఓలా సమీకరించింది. మరో వంద కోట్ల డాలర్లను సమీకరించేందుకు ప్రయత్నాలు జరుపుతున్నట్టు, చర్చలు తుది దశలో ఉన్నట్టు ఇటీవలే ఓలా ప్రకటించింది. కార్ షేరింగ్‌తోపాటు ఇటీవలే ఫుడ్ పాండా యాప్ ద్వారా ఫుడ్ డెలివరీ బిజినెస్‌లోకి కూడా ఓలా ప్రవేశించింది. కార్ షేరింగ్ మార్కెట్‌లో దేశీయ మార్కెట్‌లోనే ఉబర్‌తో పోటీ పడుతున్నది.

ఏపీజీవీబీ నికరలాభం రూ.450.35 కోట్లు



హైదరాబాద్, జనవరి 14: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018-19) అక్టోబర్-డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికి రూ. 450. 35 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ప్రమోట్ చేసిన ఈ బ్యాంక్ వరంగల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2017-18) ఇదే కాలంతో పోల్చితే నికర లాభం 12.09 శాతం పెరిగింది. క్యాపిటల్ అడిక్వసీ రేషియో 15.75 శాతం నుంచి 16.37 శాతానికి పెరిగింది. కాసా 42.15 శాతం నుంచి 43.09 శాతానికి ఎగబాకింది. అలాగే నిధుల వ్యయం కూడా గణనీయంగా తగ్గి 5.05 శాతానికి చేరుకుంది. మరోవైపు నికర వడ్డీ మార్జిన్లు 4.15 శాతం నుంచి 4.34 శాతానికి పెరిగాయి. అయితే రుణాలపై రాబడి మాత్రం 5.24 శాతం నుంచి 5.05 శాతానికి తగ్గింది. ఇకపోతే బ్యాంకు డిపాజిట్లు 7.47 శాతం పెరిగి రూ. 13,796.56 కోట్ల నుంచి రూ. 14,827.66 కోట్లకు చేరుకున్నాయి. జారీ చేసిన రుణాలు 19.06 శాతం పెరిగి రూ. 13,352.43 కోట్ల నుంచి రూ. 15,897.68 కోట్లకు చేరుకున్నాయి. కాగా, రుణాలను వివిధ రంగాలకు ఇవ్వడం ద్వారా పోర్టుఫోలియోను విస్తరించినట్టు బ్యాంక్ ఈ సందర్భంగా తెలిపింది. గృహ రుణాలు రూ. 281.74 కోట్ల నుంచి రూ. 412.85 కోట్లకు పెరిగాయి. ఈ ఏడాది మొత్తం 19 అసెట్ మేనేజ్‌మెంట్ హబ్స్‌ను ప్రారంభించినట్టు వెల్లడించింది.

తప్పైపోయింది.. క్షమించండి

బీసీసీఐ షోకాజ్ నోటీస్‌కు పాండ్యా, రాహుల్ బేషరతు క్షమాపణ

న్యూఢిల్లీ: టెలివిజన్ టాక్‌షోలో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలతో భారత జట్టు నుంచి స్పస్పెన్షన్ వేటు పడిన యువ క్రికెటర్లు రాహుల్, పాండ్యా బీసీసీఐకి క్షమాపణలు చెప్పారు. తొలివన్డేకు ముందు ఆసీస్ పర్యటన నుంచి స్వదేశం తిరిగి వచ్చిన ఇద్దరు క్రికెటర్లు బేషరతు క్షమాపణ చెబుతూ వివరణ లేఖ రాశారు. కాగా, ఈ విషయంలో ఇద్దరు యువ క్రికెటర్లను సరిదిద్దితే చాలు. వారి కెరీర్‌ను దెబ్బతీసేలా ఎలాంటి చర్య తీసుకోవద్దంటూ బోర్డుకు సీవోఏ కమిటీ చైర్మన్ వినోద్ రాయ్ సూచించగా ..బీసీసీఐ కూడా వీరిపై ఎలాంటి చర్య తీసుకోకుండా కేవలం షోకాజ్ నోటీస్ మాత్రమే జారీ చేసింది. కాగా, వీరిద్దరి వ్యాఖ్యలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా తప్పుబట్టిన సంగతి తెలిసిందే. కాగా, మరోవైపు 10 బీసీసీఐ సంఘాలు ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అంబుడ్స్‌మన్‌ను నియమించి రాహుల్, పాండ్యాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. 'తాజాగా బీసీసీఐ జారీ చేసిన షోకాజ్ నోటీస్‌కు రాహుల్, పాండ్యా జవాబుగా బేషరతుగా క్షమాపణలు కోరారు. దీంతో బీసీసీఐ కొత్త రాజ్యాంగంలోని 41(సీ) నిబంధన ప్రకారం ఈ విషయంలో విచారణ జరుపాలని బీసీసీఐ సీఈవో రాహుల్ జోహ్రీకి సూచించారు' అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.

ఆసియాకప్ నుంచి భారత్ ఔట్

0-1తో బహ్రెయిన్ చేతిలో ఓడిన ఛెత్రిసేన



షార్జా: భారత ఫుట్‌బాల్ జట్టుకు అనుకోని షాక్.. అద్భుతమైన ఆటతీరుతో వరుస విజయాలు సాధిస్తూ ఏఎఫ్‌సీ ఆసియాకప్ ఆడేందుకు అర్హత సాధించిన ఛెత్రిసేన టోర్నీ నుంచి నిష్క్రమించింది. గ్రూప్‌ఏలో భాగంగా బహ్రెయిన్‌తో జరిగిన చివరిలీగ్ మ్యాచ్‌లో 0–1 గోల్స్ తేడాతో భారత్ ఓడిపోయింది. తొలి లీగ్ మ్యాచ్‌లో థాయిలాండ్‌పై 4–1 స్కోరుతో విజయం సాధించిన భారత్.. యూఏఈతో జరిగిన రెండో లీగ్‌లో 0–2తో ఓడింది. అయినా ఏఎఫ్‌సీ ఆసియాకప్‌లో ఆఖరి లీగ్ మ్యాచ్‌ను గెలిచినా లేదంటే కనీసం డ్రా చేసుకున్నా నాకౌట్ చేరే అవకాశం ఉంది. దీంతో భారత్ ఆత్మవిశ్వాసంతో బహ్రెయిన్ జట్టును ఢీకొట్టింది. ఆది నుంచి పకడ్బందీ వ్యూహంతో భారత స్ట్రైకర్లు ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై పలుమార్లు దాడులు చేసినా ఫినిషింగ్ లోపాలతో గోల్ కొట్టలేకపోయారు. మరోవైపు భారత గోల్‌కీపర్‌గా అడ్డుగోడలా నిలబడి బహ్రెయిన్ ఆటగాళ్ల గోల్ ప్రయత్నాలను వమ్ము చేశాడు. తొలి అర్ధభాగం ముగిసినా రెండుజట్లూ గోల్ సాధించలేకపోయాయి. రెండో అర్ధభాగంలోనూ ఇరుజట్లూ హోరాహోరీగా పోరాడినా..గోల్ సాధించలేకపోయాయి. మరో నిమిషంలో ద్వితీయార్ధం ముగియనుండగా.. బహ్రెయిన్ జట్టుకు లభించిన పెనాల్టీని జమాల్ రషీద్ గోల్ కొట్టడంతో భారత్‌కు శరాఘాతంలా మారింది. ఎక్స్‌ట్రా సమయంలోనూ గోల్ కోసం భారత్ ప్రయత్నించినా బహ్రెయిన్ జట్టు జాగ్రత్తగా ఆడి విజయంతో నాకౌట్ చేరింది. మరోవైపు యూఏఈ, థాయిలాండ్ మధ్య జరిగిన లీగ్ మ్యాచ్ 1–1స్కోరుతో డ్రాగా ముగిసింది. దీంతో భారత్ మినహా గ్రూప్‌లో మిగిలిన మూడు జట్లూ నాకౌట్ చేరాయి.






కెర్బర్

షరపోవా

ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు దాదాపు సీడెడ్ ఆటగాళ్లంతా సునాయాస విజయాలతో రెండో రౌండ్ చేరగా.. మహిళల విభాగంలో సోమవారం షరపోవా, కెర్బర్, వోజ్నియాకి అదగొట్టారు. ఆఖరి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడుతున్న బ్రిటన్‌స్టార్ ఆండీముర్రే తొలిరౌండ్‌లోనే వెనుదిరిగాడు. దీంతో ట్రోఫీ సాధించాలన్న చిరకాల కోరిక తీరకుండానే ముర్రే మెల్‌బోర్న్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. ఏడో టైటిల్ విజయంపై ఫెదరర్, జొకోవిచ్ దృష్టి పెట్టగా.. ఈసారి గ్రాండ్‌స్లామ్ విజేతగా సెరెనా విలియమ్స్ నిలిస్తే అత్యధిక గ్రాండ్‌స్లామ్స్ సాధించిన ఆల్‌టైమ్ టెన్నిస్ గ్రేట్ మార్గరెట్ కోర్ట్ రికార్డును సమం చేయనుంది.. దీంతో అందరి దృష్టి ఆస్ట్రేలియన్ ఓపెన్‌పై పడింది..

టాప్ సునాయాసంగా..

రెండో రౌండ్‌లో నాదల్, ఫెదరర్ ■ షరపోవా, కెర్బర్ ముందంజ ■ ఆస్ట్రేలియన్ ఓపెన్



ఫెదరర్



నాదల్

మెల్‌బోర్న్: సంచలనాలు ఏవీ నమోదు కాకుండా ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరోజు ప్రశాంతంగా సాగింది. పురుషుల సింగిల్స్‌తోపాటు మహిళల సింగిల్స్‌లోనూ సీడెడ్ ఆటగాళ్లు తొలిరౌండ్ అడ్డంకిని సునాయాసంగా అధిగమించారు. పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్, స్విస్‌స్టార్ రోజర్ ఫెదరర్‌తోపాటు మాజీ చాంపియన్ , స్పెయిన్ టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ వరుససెట్లలో విజయంతో రెండోరౌండ్‌కు దూసుకెళ్లారు. కాస్త ప్రతిఘటన ఎదుర్కొన్నా కెవిన్ అండర్సన్ నాలుగుసెట్ల పోరాటంలో గట్టెక్కి తొలిరౌండ్ దాటాడు. అటు మహిళల సింగిల్స్‌లో వెటరన్ రష్యా చిన్నది మరియా షరపోవా, జర్మనీ టెన్నిస్ ప్లేయర్ ఏంజిలికా కెర్బర్, డెన్మార్క్ స్టార్ కరోలినా వోజ్నియాకి, అమెరికా టెన్నిస్ నయాతార స్లొయేన్ స్టీఫెన్స్ సాఫీగా రెండోరౌండ్ చేరుకున్నారు.

ఎదురులేని ఫెదరర్, నాదల్

వయసు పెరిగినా వన్నె తరగని ఆటతీరుతో ఫెదరర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరౌండ్‌లో అదరగొట్టాడు. డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగుపెట్టిన స్విస్ యోధుడు తొలిరౌండ్‌లో 6–3,6–4,6–4స్కోరుతో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన డెన్నిస్ ఇస్టోమిన్‌ను వరుససెట్లలో చిత్తుగా ఓడించాడు. ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ ఎంచుకున్న కొన్ని టోర్నీల్లోనే పాల్గొంటున్న ఫెదరర్ ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీలో తిరుగులేని ఆటతీరుతో ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపాడు. అన్నీ సవ్యంగా సాగితే ఫెదరర్..సెమీస్‌లో నాదల్‌తో తలపడాల్సి రావొచ్చు.. మరోవైపు గాయంతో టెన్నిస్‌కు దూరమైన రఫెల్ నాదల్ (2వసీడ్)ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరౌండ్‌లో తనదైన మార్క్ చూపించాడు. వైల్డ్‌కార్డ్ ద్వారా మెయిన్‌డ్రాలో ప్రవేశించిన జేమ్స్ డక్‌వోర్త్‌పై 6–4,6–3,7–5 స్కోరుతో విజయం సాధించి తదుపరి రౌండ్ చేరుకున్నాడు.'గాయంతో కోలుకుని బరిలోకి దిగి ప్రత్యర్థి దూకుడును అడ్డుకోవడం అంత సులువుకాదు. నాకు మాత్రం మైదానంలో అంతా బాగుందనిపించింది' అని విజయానంతరం నాదల్ అన్నాడు. గతేడాది వింబుల్డన్ రన్నరప్ 5వసీడ్ యువ కెవిన్ అండర్సన్ 6–3,5–7,6–2,6–1 స్కోరుతో గట్టి పోటీ ఎదురైనా అడ్రియన్ మన్నారినోను ఓడించి తదుపరి రౌండ్ చేరుకున్నాడు. ఇతర తొలిరౌండ్ మ్యాచ్‌ల్లో మారిన్ సిలిచ్ 6–2,6–4,7–6(7–3) స్కోరుతో టామిక్‌పై, థామస్ బెర్డిచ్ 6–3,6–0,7–5 స్కోరుతో ఎడ్వర్డ్‌పై , రష్యా ఆటగాడు దిమిత్రోవ్ 4–6,6–3,6–1,6–4 స్కోరుతో తిప్సెర్విక్‌పై, ఫ్రాన్స్ ప్లేయర్ గేల్ మోన్‌ఫిల్స్ 6–0,6–4,6–0 స్కోరుతో జుమర్‌పై, స్పెయిన్ వెటరన్ ఆటగాడు ఫెర్నాండో వెర్దాస్కో 7–6(7–5), 6–3,6–3 స్కోరుతో కెక్ మానోవిచ్‌పై విజయం సాధించి రెండో రౌండ్ చేరుకున్నాడు.

షరపోవా, కెర్బర్ శుభారంభం

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రష్యా అందం మరియా షరపోవా, జర్మనీ స్టార్ ఏంజిలికా కెర్బర్ తొలిరౌండ్‌లో విజయాలతో ముందంజ వేశారు. నిషేధిత మెల్డోనియం డ్రగ్ వాడి నిషేధం వేటుతో మునుపటిలో టెన్నిస్‌లో మెరువలేకపోతున్న రష్యాస్టార్ సోమవారం జరిగిన తొలిరౌండ్‌లో మాత్రం అలనాటి షరపోవాను తలపించింది. 6–0,6–0 తేడాతో బ్రిటన్ అమ్మాయి హారియట్ డార్ట్‌ను చిత్తుగా ఓడించి రెండోరౌండ్ చేరింది. 'ఇప్పటికీ కాలిగాయం నొప్పిని భరిస్తూనే ఆడుతున్నా. తొలిరౌండ్ మ్యాచ్‌లోనూ కాలు, నా భుజం నన్ను పరీక్షకు గురిచేశాయి' అని మ్యాచ్ ముగిసిన అనంతరం షరపోవా వ్యాఖ్యానించింది. స్లొవేనియా పోలోనాతో జరిగిన తొలిరౌండ్ మ్యాచ్‌లో 6–2,6–2 స్కోరుతో కెర్బర్ విజయంతో ముందంజ వేసింది. 2017 యూఎస్ ఓపెన్ చాంపియన్ స్లొయేన్ స్టీఫెన్స్ 6–4,6–2 స్కోరుతో టౌన్‌సెండ్‌పై, చెక్ భామ కరోలినా వోజ్నియాకి 6–3,6–4 స్కోరుతో వాన్‌వుయ్ త్వాంక్‌ను ఓడించి రెండో రౌండ్ చేరుకున్నారు.

ముర్రే ఔట్



వచ్చే వింబుల్డన్ ఆడి టెన్నిస్‌కు గుడ్‌బై చెబుతానని ప్రకటించిన బ్రిటన్ స్టార్ ఆండీముర్రే ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరౌండ్‌లోనే పరాజయం పాలయ్యాడు. తుంటిగాయం నొప్పితో కెరీర్ కొనసాగించలేనని చెప్పిన ముర్రే ఇదే ఆఖరు ఆస్ట్రేలియన్ ఓపెన్ అని చెప్పిన విషయం తెలిసిందే. స్పెయిన్‌కు చెందిన రాబెర్టో బటిస్టాతో 5 సెట్లపాటు హోరాహోరీగా సాగిన తొలి రౌండ్ పోరులో 6–4, 6–4, 6–7 (5/7), 6–7 (4/7), 6–2 స్కోరుతో ముర్రే పరాజయం పాలయ్యాడు. తొలి రెండుసెట్లు ఓడినా..వరుసగా సెట్లను ట్రైబ్రేకర్‌లో చేజిక్కించుకుని మ్యాచ్‌ను ఐదో సెట్‌కు మళ్లించాడు. ఒకవైపు తుంటిగాయంతో బాధపడుతూనే చివరి సెట్ ఆడాడు. అప్పటికే పూర్తిగా అలిసిన ముర్రే చివరిసెట్‌లో బటిస్టా ధాటికి నిలవలేకపోయాడు.'ఏండ్లుగా ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడుతూ ఎంతో ఆనందించాను. మ్యాచ్‌లో గెలిచేందుకు ఎంతో శ్రమించినా అది సరిపోలేదు' అని ముర్రే భావోద్వేగంతో అన్నాడు. వింబుల్డన్ ఆడేందుకు నేను ప్రయత్నిస్తున్నా. అందుకు ఒకటే మార్గం. తుంటి గాయానికి ఆపరేషన్ చేయించడం. ఇది చాలా పెద్ద ఆపరేషన్. విజయవంతం అవుతుందో లేదో నాకు తెలియదు. కానీ ఇప్పుడు మాత్రం గాయంతో సరిగా నడువడం కూడా కష్టంగా ఉంది. వచ్చే వారంలో ఆపరేషన్‌పై నిర్ణయం తీసుకుంటా' అని ముర్రే అన్నాడు.

అడిలైడ్ అందేనా..

అంచనాలు తారుమారయ్యాయి. తిరుగులేదనుకున్న భారత్‌కు ఆశించిన ఫలితం దక్కలేదు. చిరస్మరణీయ టెస్ట్ సిరీస్ విజయంతో వన్డేల్లోకి ప్రవేశించిన కోహ్లీసేనకు కంగారూలు దీటైన పోటీతో షాకిచ్చారు. హార్దిక్ పాండ్యా, రాహుల్ సస్పెన్షన్‌తో కుదుపునకు లోనైన టీమ్ఇండియా సిడ్నీలో స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. లక్ష్యఛేదనలో హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ శతకపోరాటం వృథా అయ్యింది. జట్టును గెలిపిస్తాడని గంపెడాశలు పెట్టుకున్న ధోనీ నిరాశపరుచడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తున్నది. సిరీస్ విజేతను నిర్ణయించే అడిలైడ్‌లో విజయం కోసం కోహ్లీసేన పట్టుదలతో పోరాడేందుకు సిద్ధం కాగా, సిడ్నీ విజయమిచ్చిన దూకుడుతో అడిలైడ్‌లో సిరీస్ దక్కించుకునేందుకు ఆసీస్ తహతహలాడుతున్నది. ఈ నేపథ్యంలో నేడు ఇరు జట్ల మధ్య రెండో వన్డే రసవత్తరంగా సాగే అవకాశముంది.

■ భారత్‌కు చావోరేవో ■ సిరీస్‌పై గురిపెట్టిన ఆస్ట్రేలియా
■ నేడు ఇరు జట్ల మధ్య రెండో వన్డే



కోహ్లీ



ఉ: 8.50 నుంచి సోనీ సిక్స్, సోనీ టెన్-3లో

అడిలైడ్: ప్రపంచకప్ టోర్నీకి సమయం సమీపిస్తున్న వేళ ఒక్కో జట్టు పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నాయి. ఇందుకు భారత్ అతీతమేమి కాదు. ఇప్పటికే మెగా టోర్నీకి ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై అంచనాకు వచ్చిన మేనేజ్‌మెంట్ మిగిలిన వన్డేల ద్వారా మార్పులు, చేర్పులు చేసే అవకాశం కనిపిస్తున్నది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై సుదీర్ఘ కాలంగా ఊరిస్తూ వస్తున్న టెస్ట్ సిరీస్ కలను సొంతం చేసుకుని మంచి దూకుడు మీద కనిపించిన భారత్‌కు వన్డేల్లో శుభారంభం దక్కలేదు. ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను కట్టడిచేయడంలో బౌలర్లు సఫలమైనా..లక్ష్యఛేదనలో బ్యాట్స్‌మెన్ కాడి ఎత్తేయడంతో ఓటమి వైపు నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సెంచరీ హీరో రోహిత్ కడదాకా పోరాడినా లాభం లేకపోయింది. మరోవైపు ఫార్మాట్‌తో సంబంధం లేకుండా వరుస ఓటములతో సతమతమవుతున్న ఆసీస్‌కు సిడ్నీ విజయం నూతన జవసత్వాలు నింపింది. బాధ్యతాయుత బ్యాటింగ్‌తో భారత్‌కు గౌరవప్రదమైన లక్ష్యాన్ని నిర్దేశించిన ఆసీస్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తోమూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 1–0తో ముందంజ వేసింది. ఇదే జోరును అడిలైడ్‌లోనూ కొనసాగిస్తూ సొంతగడ్డపై సిరీస్‌ను దక్కించుకోవాలన్న కసితో ఉన్నది. దీంతో ఇరు జట్ల మధ్య అడిలైడ్‌లో హోరాహోరీ మ్యాచ్ సాగే అవకాశముంది.

ధోనీపైనే దృష్టంతా:

సిరీస్‌లో నిలువాలంటే తప్పక గెలువాల్సిన మ్యాచ్‌లో భారత్‌ను బ్యాటింగ్ సమస్యలు వేధిస్తున్నాయి. 2016 నుంచి హిట్ త్రయం రోహిత్‌శర్మ, ధవన్, కోహ్లీ పరుగుల వేట కొనసాగించడంతో పరిస్థితి ఏంటో తెలియలేదు కానీ సిడ్నీ మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ మినహా మిగతా ఇద్దరు విఫలం కావడం మ్యాచ్ ఫలితాన్నే మార్చేసింది. నాలుగో స్థానానికి సరైనోడనుకున్న రాయుడు పరుగుల ఖాతా తెరువకుండానే నిష్క్రమించడం నిరాశ కల్గించింది. మరోవైపు అందరి చూపు ధోనీపైనే ఉంది. సిడ్నీ వన్డేలో నాలుగో ఓవర్లోనే ధోనీ బ్యాటింగ్‌కు రావడం అరుదైన సందర్భంగా నిలిచిపోయింది. గత కొన్ని నెలలుగా బ్యాటింగ్ పరంగా విఫలమవుతూ వస్తున్న మహీ సిడ్నీ మ్యాచ్‌లో స్ట్రైక్ రొటేట్ చేయడంలో ఘోరంగా తడబడ్డాడు. ఆసీస్ పేస్ దాడిని ఎదుర్కొవడంలో బంతులను వృథా చేయడంతో అవతలి ఎండ్‌లో ఉన్న రోహిత్‌శర్మపై ఒత్తిడి పెరిగింది.

నాలుగులో ధోనీ!

నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ప్రతిసారి ధోనీ తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. ఓవరాల్ కెరీర్‌లో ఉన్న సగటు(50.11) కంటే నాలుగులో యావరేజ్(52.95) మెరుగ్గా ఉండటం విశేషం. ఇక ఐదు, ఆరు స్థానాల్లో వరుసగా 50.70, 46.33 సగటును ధోనీ కనబరిచాడు. నాలుగో నంబర్‌లో తన కెరీర్ స్ట్రైక్‌రేట్ (87.60) కంటే అత్యుత్తమంగా 94.21తో నిలిచాడు. అయితే జనవరి 2016 నుంచి ఇప్పటి వరకు ఓసారి పరిశీలిస్తే...ఎనిమిది వన్డేల్లో నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ 24.75 సగటుతో స్ట్రైక్‌రేట్ 77.34 నమోదుచేశాడు. న్యూజిలాండ్‌పై అక్టోబర్‌లో 80 పరుగులే అత్యధికం కావడం విశేషం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాలుగులో లెక్కలేనంత మంది బ్యాట్స్‌మెన్‌ను పరిశీలించి విసిగివేసారిన మేనేజ్‌మెంట్‌కు రాయుడు వరంలా దొరికాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాయుడుని తప్పిస్తూ నాలుగులో ధోనీకి అవకాశమిచ్చే చాన్స్ కనిపించడం లేదు.

మార్పుల్లేకుండానే ఆసీస్:

సిడ్నీలో గెలిచిన జట్టునే అడిలైడ్‌లో ఆస్ట్రేలియా కొనసాగించే అవకాశముంది. సిడ్నీ మ్యాచ్‌లో ఖవాజ, మార్ష్, హ్యాండ్స్‌కోంబ్ అర్ధసెంచరీలతో ఆసీస్ పోరాడే స్కోరును ప్రత్యర్థి ముందు ఉంచింది. అయితే కెప్టెన్ ఫించ్ ఫామ్‌లేమి జట్టును ఆందోళనకు గురిచేస్తున్నది. పరుగులు సాధించడంలో తడబడుతున్న ఫించ్ ప్రత్యర్థి బౌలర్లకు అప్పనంగా వికెట్ సమర్పించుకుంటున్నాడు. విధ్వంసక ఆటగాడు మ్యాక్స్‌వెల్ ఏడో నంబర్‌లో బ్యాటింగ్‌కు రావడం జట్టుకు కలిసొచ్చే అంశంగా మారింది. యువ పేసర్లు రిచర్డ్‌సన్, బెహ్రెన్‌డార్ఫ్..అదరగొడుతున్నారు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ వికెట్ల వేట కొనసాగిస్తున్నారు. సిడ్నీ మ్యాచ్‌లో రిచర్డ్‌సన్ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకమయ్యాడు. ఇదే ప్రదర్శనను ఈ ఇద్దరు పేసర్లు కొనసాగిస్తే టీమ్‌ఇండియా బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చు.

పిచ్, వాతావరణం

అడిలైడ్ పిచ్‌పై తక్కువ స్కోర్లు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి వన్డేలో ఆస్ట్రేలియా 231 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకుంది. మంగళవారం అడిలైడ్‌లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయి.

జట్ల అంచనా

భారత్: కోహ్లీ(కెప్టెన్), రోహిత్‌శర్మ, ధవన్, రాయుడు, ధోనీ, కేదార్ జాదవ్/కార్తీక్, జడేజా, భువనేశ్వర్, కుల్దీప్, ఖలీల్ అహ్మద్, షమీ.
ఆస్ట్రేలియా: ఫించ్(కెప్టెన్), అలెక్స్ క్యారీ, ఖవాజ, మార్ష్, హ్యాండ్స్‌కోంబ్, స్టోయినిస్, మ్యాక్స్‌వెల్, సిడిల్, రిచర్డ్‌సన్, లియాన్, బెహ్రెన్‌డార్ఫ్.

సిరాజ్ అరంగేట్రం!



సిడ్నీ వన్డేలో మహ్మద్ షమీ మినహాయిస్తే భువనేశ్వర్, ఖలీల్ అహ్మద్ అంతగా ఆకట్టుకోలేకపోయారు. ముఖ్యంగా పిచ్‌ను సరిగ్గా అంచనా వేయని యువ పేసర్ ఖలీల్.. ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఖలీల్‌కు మరో అవకాశమిచ్చే పరిస్థితులు కనిపిస్తున్నా..సోమవారం నెట్స్‌లో హైదరాబాద్ స్పీడ్‌స్టర్ మహ్మద్ సిరాజ్..చీఫ్ కోచ్ రవిశాస్త్రి ఆధ్వర్యంలో సుదీర్ఘంగా బౌలింగ్ చేశాడు. ఒకవేళ ఖలీల్‌ను తప్పిస్తే.. సిరాజ్‌కు తుది జట్టులో కచ్చితంగా చోటు దక్కుతుంది. ఇదే జరిగితే వన్డేల్లో సిరాజ్ అరంగేట్రం చేయం ఖాయం. మరోవైపు తనకు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయిన దినేశ్ కార్తీక్ స్థానంలో కేదార్ జాదవ్ జట్టులోకి వచ్చే అవకాశముంది. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సస్పెన్షన్ వేటు ఒక రకంగా జట్టు కూర్పును దెబ్బతీసిందనే చెప్పొచ్చు.

బోర్డు ప్రెసిడెంట్స్ XI కెప్టెన్‌గా ఇషాన్

న్యూఢిల్లీ: బోర్డు ప్రెసిడెంట్స్ ఎలెవన్ జట్టు కెప్టెన్‌గా జార్ఖండ్ వికెట్‌కీపర్, బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ ఎంపికయ్యాడు. ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే మ్యాచ్‌లో బోర్డు జట్టుకు ఇషాన్ నాయకత్వం వహిస్తాడని బీసీసీఐ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ జరుగుతున్నందున కొంత మంది ఆటగాళ్లను ఎంపిక చేయలేకపోయారు. వేర్వేరు జట్ల తరపున మెరుగ్గా రాణించిన పప్పు రాయ్, ముంబై స్పీడ్‌స్టర్ తుషార్ దేశ్‌పాండే, ఆంధ్ర బ్యాట్స్‌మన్ రికీ భుయ్ బోర్డు జట్టులో చోటు దక్కించుకున్నారు.



దక్షిణాఫ్రికా క్లీన్‌స్వీప్

పాకిస్థాన్‌పై 3-0తో టెస్ట్ సిరీస్ కైవసం

జొహాన్నెస్‌బర్గ్: పాకిస్థాన్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను దక్షిణాఫ్రికా క్లీన్‌స్వీప్ చేసింది. సోమవారం ముగిసిన మూడో టెస్ట్‌లో సఫారీలు 107 పరుగుల తేడాతో పాక్‌పై ఘనవిజయం సాధించారు. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 381 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 153/3తో నాలుగో రోజు ఆట కొనసాగించిన పాక్..ఒలీవర్(3/74), రబాడ(3/75) ధాటికి 273 పరుగులకు ఆలౌటైంది. సఫారీల కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి పాక్ 120 పరుగుల తేడాతో మిగిలిన ఏడు వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజమ్(21)ను ఒలీవర్ వెనుకకు పంపించగా, కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్(0) డకౌట్‌గా వెనుదిరిగాడు. అసద్ షఫీక్(65) అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, షాదాబ్‌ఖాన్(47 నాటౌట్) రాణించాడు. డీకాక్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కగా, 24 వికెట్లు తీసిన ఒలీవర్ 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు.



సిద్దిపేటలో జరుగుతున్న 64వ జాతీయ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర బాలురు, బాలికలజట్లు క్వార్టర్‌ఫైనల్ చేరుకున్నాయి. బాలుర విభాగంలో జరిగిన ప్రిక్వార్టర్స్‌లో 39-17 స్కోరుతో తమిళ నాడు జట్టుపై రాష్ట్ర జట్టు ఘన విజయం సాధించి క్వార్టర్స్ చేరగా.. 14-6 తేడాతో పంజాబ్ జట్టును ఓడించిన రాష్ట్ర బాలికల జట్టు క్వార్టర్స్‌లో చోటు ఖాయం చేసుకుంది.


DIL RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
సంక్రాంతి శుభాకాంక్షలు
'DIL' RAJU PRODUCTION
BOMMA BLOCKBUSTER
అంతేగా అంతేగా
F2 FUN & FRUSTRATION
సంక్రాంతి అల్లుళ్ళు
SHIRISH - LAXMAN ANIL RAVIPUDI DEVI SRI PRASAD
HARSHITH REDDY SAMEER REDDY
AS PRAKASH TAMMIRAJU VENKAT BANDI RATNA KUMAR
S KRISHNA
VENKATESH VARUN TEJ
U/A


NBK FILMS LLP
వారాహి చలన చిత్రం
VIBRI
అఖండ విజయం
అందరి విజయం
సంక్రాంతి శుభాకాంక్షలు
NTR
కథానాయకుడు
క్రిష్ జాగర్లమూడి నందమూరి బాలకృష్ణ
సాయి కొర్రపాటి విష్ణు వర్ధన్ ఇందూరి యం.ఆర్.వి.ప్రసాద్ ఎం.ఎం.కీరవాణి
U


SMT. D.PARVATHI PRESENTS
DVV ENTERTAINMENT
MEGA POWERSTAR
MASS HIT
వినయ విధేయ రామ
DANAYYA DVV BOYAPATI SREENU
DEVI SRI PRASAD
M. RATHNAM RISHI PUNJABI - ARTHUR A. WILSON KOTAGIRI VENKATESWARA RAO
A.S. PRAKASH KANAL KANNAN V.Y. PRAVEEN KUMAR
సంక్రాంతి శుభాకాంక్షలు
U/A